అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 07-6-2023

సంపుటి : 9 | సంచిక : 157 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50



హర్యానాలో రైతన్న ఆగ్రహం

- మద్దతుధర సహా పలు డిమాండ్లు పరిష్కరించాలంటూ ఆందోళన
- జమ్మూ-ఢిల్లీ జాతీయ రహదారిపై బైటాయింపు

వివరాలు 5లో..

ఆగం కావొద్దు..

కాంగ్రెస్ వస్తే.. దళారీలదే రాజ్యం

- పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేస్తాం
- తెలంగాణ ప్రజలే నా బలగం.. బంధువులు..: నాగర్‌కర్నూల్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/కందనూలు

తొమ్మిదేండ్ల తెలంగాణ అద్భుత ప్రగతిని సాధించిందని, ఇదే స్ఫూర్తితో చిరునవ్వులు చిందించే తెలంగాణ కోసం ముందుకు వెళదామని, రైతులు ఆగమాగం కావొద్దని, మోసపోతే గోసపడతామని, కాంగ్రెస్ వస్తే దళారీలదే రాజ్యం ఉంటుందని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.62 కోట్ల వ్యయంతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అలాగే, రూ.38.5 కోట్లతో నిర్మించిన జిల్లా ఎస్పీ కార్యాలయాన్నీ ప్రారంభించారు. ఉయ్యాలవాడ సమీపంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.166 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగసభలో కేసీఆర్ మాట్లాడారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఒక ప్రబుద్ధుడు అంటున్నారని,

...2లో

రూ.లక్ష ఆర్థిక సాయం

- బీసీ చేతివృత్తిదారుల దరఖాస్తులకు ఆహ్వానం.. వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి గంగుల

వివరాలు 5లో



"అంతర్జాతీయ సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధాని నరేంద్రమోడీ. వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే లక్ష్యంగా సామ్రాజ్య వాదులు ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు అందుకనుగుణంగానే మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చింది. రైతులు పోరాడి ఆ చట్టాలను వెనక్కి తిప్పికొట్టారు. అయినా దేశానికి సాగు చట్టాల ప్రమాదం పొంచే ఉంది. రైతులపై వలసవాదులు క్రూర పద్ధతులు ప్రయోగించి దోపిడీ చేశారు. నేటి పాలకులు పరోక్ష పద్ధతులతో దోపిడీ చేస్తున్నారు. సామ్రాజ్యవాదులకు లొంగిపోతే ఆఫ్రికా దేశాలకు పట్టిన గతే మనకీ పడుతుంది.ఆయా దేశాల్లో ఆహారభద్రత కరువైంది. రైతు రక్షణ కోసం అప్రమత్తతతో ఉండడం మరింత అవసరం"

- ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్

నయా ఫాసిస్టు మోడీ

సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న ప్రధాని

- వాణిజ్య పంటలతో ఆహారభద్రతకు పెనుముప్పు
- వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే సామ్రాజ్యవాదుల లక్ష్యం
- వారికి లొంగిపోతే ఆఫ్రికా దేశాలకు పట్టిన గతే
- సాగు చట్టాల ప్రమాదం ఇంకా పొంచే ఉంది
- రైతు రక్షణ కోసం అప్రమత్తత అవసరం : అరిబండి లక్ష్మీనారాయణ 5వ స్మారకోపన్యాసంలో ప్రభాత్ పట్నాయక్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సామ్రాజ్యవాదులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకొస్తున్నారని ప్రఖ్యాత ఆర్థికవేత్త, ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంగ్లాండ్‌లో పత్తి పంట సాగు కాదనీ, అయినా ఆ దేశంలో పెద్ద సంఖ్యలో పత్తి పరిశ్రమలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 'మారుతున్న ప్రపంచ సంబంధాలు, వాతావరణం... వ్యవసాయ జాతీయ విధానం' అనే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్తంగా రాష్ట్ర సదస్సు నిర్వహించాయి. ఈ సదస్సుకు అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అరిబండి ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాత్ పట్నాయక్..అరిబండి లక్ష్మీనారాయణ 5వ స్మారకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస దేశాల్లో పండిన పత్తి మీద ఆధారపడి పరిశ్రమలు ఏర్పటయ్యాయని తెలిపారు. రైతు పండి స్తున్న పంటల్లో వాణిజ్యం లేదన్నారు. మొఘల్ సామ్రాజ్యంలోనూ ఆ పరిస్థితులు లేవన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ సరుకుగా మార్చేందుకు పెట్టుబడిదారి వర్గం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసిందన్నారు. అందుకు రైతుల భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనేది

వలసపాలకులది అణచివేత ధోరణి నేటి పాలకులది నమ్మకద్రోహం

...5లో

రైతుల ఆదాయం రెట్టింపేమైంది?

- ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జూకృష్ణన్



రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామనీ, వ్యవసాయ ఉత్పత్తులకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జూకృష్ణన్ చెప్పారు. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు కూడా ఇస్తామని చెప్పినప్పటికీ అమలు కాలేదన్నారు. రైతు ఆదాయం రెట్టింపు కాకపోగా ఉన్న ఆదాయం కకూడా తగ్గిపోయిందన్నారు. రైతులకు ఆదాయం రూ .10200 వస్తుందని దీంతో రైతుబతికెదెట్టా అని ప్రశ్నించారు. వ్యవసాయ

...5లో

పబ్లిసిటీ వద్దు.. భద్రతకు ప్రాధాన్యతనివ్వండి

అలా చేస్తే అనేక అంశాల్లో మెరుగుదల

- సమస్యలపై అధ్యయనం జరగాలి
- లేకపోతే సమగ్ర దర్యాప్తు జరగదు
- రైలు ప్రమాదాలన్నీ నివారించదగినవే : సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : రైల్వేల విషయంలో మోడీ సర్కారు పబ్లిసిటీని పక్కన పెట్టి భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. అలా చేస్తే అనేక అంశాల్లో మెరుగుదల ఉంటుందని తెలిపారు. రైలు ప్రమాదాలన్నీ నివావరించదగినవేనని అన్నారు. కేంద్రం ప్రచారార్భాటాలతో సంపన్నుల కోసం కాకుండా ప్రయాణికులకు మౌలిక వసతులు అందించాలని సూచించారు. ఒడిశా ప్రమాద

...5లో

3 నెలల ముందే హెచ్చరించినా...

సిగ్నల్ వ్యవస్థలో లోపంపై రైల్వేకు ఒక అధికారి లేఖ.. అయినా పట్టించుకోని బోర్డు



న్యూఢిల్లీ : ఒడిశాలో చోటు చేసుకున్న ఘోర రైలు ప్రమాదం భారత్‌నే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాధినేతలనూ దిగ్భ్రాంతికి గురి చేసింది. దాదాపు 300 మంది వరకు మరణించగా, వెయ్యి మందికి పైగా గాయపడినట్టు తెలుస్తున్నది. విచారణ నివేదిక వచ్చిన తర్వాతే ఈ ప్రమాదం వెనుక కారణం తెలిసే అవకాశం కనిపిస్తున్నది. అయితే, ప్రస్తుతం ఒక రైల్వే అధికారి లేఖ తెరపైకి వచ్చింది. ఈ లేఖ సారాంశం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే.. ఒడిశా రైలు ప్రమాదం జరగడానికి సుమారు మూడు నెలల ముందే సదరు రైల్వే అధికారి పెను విపత్తు గురించి అంచనా వేశారు. సిగ్నల్ వ్యవస్థలో లోపంపై రైల్వే బోర్డుకు లేఖ రాశారు. దీనిని సవరించుకోవటంలో నిర్లక్ష్యం చేస్తే పెను ప్రమాదానికి దారి తీస్తుందని హెచ్చరించాడు. రైల్వే బోర్డుకు లేఖ రాసిన సదరు అధికారి హరిశంకర్ వర్మ యూపీలోని లక్నోలో విధులు నిర్వర్తిస్తున్నారు. మూడేండ్లుగా సౌత్ వెస్టర్న్ రైల్వేలో విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఆయన ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్‌గా ఉన్నారు. అతని పోస్టింగ్ సమయంలో సౌత్ వెస్టర్న్ రైల్వేలో రైలు రాంగ్ లైన్‌లో వెళ్లిన సందర్భాలున్నాయి. ఇలాంటి పరిస్థితులలో సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాన్ని ఎత్తిచూపిన సదరు అధికారి దానిని వెంటనే నిషేధించాలని బోర్డుకు తెలియజేశాడు. అలాగే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఎవరి పైనా చర్యలు తీసుకోకపోవటం గమనార్హం. రైలు స్టార్ట్ అయిన తర్వాత రూట్ మారుస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. సిగ్నల్ సంబంధిత పనులను జూనియర్ సిబ్బంది నిర్వహిస్తుండటం వల్ల పెద్ద ప్రమాదాలు పొంచి ఉన్నాయని లేఖలో హరిశంకర్ వర్మ హెచ్చరించారు. అయితే, హరిశంకర్ హెచ్చరికలను రైల్వే బోర్డు ఉన్నతాధికారులు పట్టించుకోలేదు. బాధ్యులపై చర్యలూ తీసుకోలేదు. దీంతో శుక్రవారం నాడు ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. హరిశంకర్ లేఖను రైల్వే బోర్డు సీరియస్‌గా తీసుకొని ఉంటే ఇంతటి ఘోర ప్రమాదం జరగకపోయేదని సామాజికవేత్తలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

అది సీబీఐ పని కాదు

నేరాల దర్యాప్తు మాత్రమే సంస్థ విధి

వివరాలు 2లో..

బ్రిజ్ భూషణ్ ఇంటికి పోలీసులు

- 12 మంది వాంగ్మూలాలు రికార్డ్



వివరాలు 2లో..

తెలంగాణది ప్రథమస్థానం

తాగు,సాగు జలాలకు పెద్దపీట : ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రం పర్యావరణం, పరిశ్రమల్లో దేశంలోనే ఆగ్రభాగాన ఉందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ 65 నెంబర్ జాతీయ రహదారి పక్కన రూ.95లక్షలతో ఏర్పాటు చేసిన కొయ్యలగూడెం చేనేత సహకార వస్త్ర విక్రయశాల భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దండుమల్కాపురం గ్రామంలోని గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులోని కామన్ ఫెసిలిటీ భవనంతోపాటు పారిశ్రామిక పార్క్‌లో ఉత్పత్తులు ప్రారంభించిన వివిధ రకాల పరిశ్రమల ఎగ్జిబిషన్‌ను ఆయన సందర్శించి ఉత్పత్తులను తిలకించారు. అదేవిధంగా 51 పరిశ్రమల్లో ఉత్పత్తులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్క్‌లో నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అద్భుతంగా పురోగతిని సాధించిందన్నారు. తెలంగాణలో సమగ్ర సమతుల్యత, సమ్మిళిత అభివృద్ధి జరిగిందన్నారు. సాగు, తాగుజలాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. పరిశ్రమలకు టీఎస్ఐపాస్ విధానంలో 15 రోజుల్లో అనుమతులు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. అమెరికాలో కూడా ఇలాంటి విధానం లేదన్నారు. చరిత్రలో మూడవ అతిపెద్ద కార్యక్రమం హరితహారం అని అన్నారు. భవిష్యత్ తరాలకు సైతం పచ్చటి వాతావరణం అందుతుందన్నారు. జాతీయ స్థాయిలో అవార్డులు సాధించామన్నారు. పట్టణాలు కూడా జాతీయ అవార్డులు అందుకుంటున్నాయన్నారు. తెలంగాణ దేశానికే పాఠాలు నేర్పుతుందన్నారు. సూపర్‌స్టార్ రజినీకాంత్ హైదరాబాద్‌కు వచ్చి మరో న్యూయార్క్‌లాగా హైదరాబాద్ ఉందనడం తెలంగాణకు గర్వకారణం కాదా

...3లో

సమస్యలు పరిష్కరించాలి

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘాలు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీని కోరాయి. భర్తుహరి మతాబ్ సారథ్యంలో 31 మంది ఎంపీల బృందం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల అధ్యయనం కోసం లేబర్ అండ్ టెక్స్‌టైల్ స్కిల్ డెవలప్‌మెంట్ పార్లమెంటరీ కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తున్నది. మంగళవారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో కార్మిక సంఘాలతో సమావేశమైంది. సింగరేణిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులంతా కలిసి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్‌కు వినతి పత్రం అందజేశారు. సింగరేణిలో హైపవర్ కమిటీ వేతనాల అమలు, సమాన పనికి సమాన వేతనం, 2022 సెప్టెంబర్‌లో జరిగిన ఒప్పందం అమలు, కుటుంబ సభ్యులకు వైద్యం, ఈఎస్ఐ సదుపాయం, లాభాల బోనస్, మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియో, వలస కార్మికులకు సమస్యలు, సెలవులు, కార్మిక హక్కులు, బోనస్, కాంట్రాక్ట్ లేబర్ చట్టం, వలస కార్మికుల చట్టం, గ్రాట్యుటీ చట్టం అమలు, 12 గంటల పని, అన్ని

...2లో

నవతెలంగాణ

తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం

పార్టీచేసిన అభివృద్ధి ముద్ర అలానే ఉంది

- కాసాని బాగా పనిచేస్తున్నారు : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటుందనీ, తెలంగాణలో మళ్లీ ఏదో ఒక రోజు కచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వాన తెలంగాణలో పార్టీ అద్భుతంగా పనిచేస్తున్నదని ప్రశంసించారు. నారా చంద్రబాబు నాయుడు 14వ సారి పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాయం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. చంద్రబాబుకు పూలబొకేలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పుట్టిన ఈ పార్టీకి క్షేత్రస్థాయిలో బలమైన ఓటు బ్యాంకు ఉండడం చాల గొప్ప విషయం అన్నారు. తెలంగాణలో టీడీపీ చేసిన అభివద్ధి ముద్ర ఎప్పటికీ చేదిరిపోదన్నారు. హైటెక్ సిటీ సైబరాబాద్, ఐటీ మైక్రోసాఫ్ట్ ఇలాంటి అనే కంపెనీలు ఇప్పటికీ దూసుకుపోతున్నాయని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా శ్రమిస్తే తెలంగాణ రాష్ట్రంలోనూ పూర్వవైభవం సాధించడం ఎంతో దూరం లేదని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో శతజయంతి ఉత్సవాలు జరుపుకున్న రాజకీయ పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం తెలుగుదేశం అని చెప్పారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. 1995 నుండి నేటి వరకు 14 సార్లు తాను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని చంద్రబాబు నాయుడు అన్నారు. 28 సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగా, ప్రధాన ప్రతిపక్ష నేతగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్నానని చెప్పారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల, తెలుగు ప్రజల సంక్షేమం కోసమే ఈ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు ప్రజల కోసం పుట్టిన ఈ పార్టీ, తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా గర్వంగా చెప్పుకునేలా పాలన అందించారని కొనియాడారు. తెలుగు బిడ్డ అయిన పీవీ నరసింహారావు తరహా ఆర్థిక సంస్కరణలు..తెచ్చి ప్రజలకు అందించిన ఘనత నాదేనని తెలిపారు.

రాజమండ్రి సభ విజయవంతం: కాసాని

తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన మహానాడు ప్రతినిధుల సభ, బహిరంగ సభ అద్భుతంగా జరిగిందన్నారు. ఊహించిన దానికంటే ఎక్కువగా లక్షల మంది బహిరంగ సభకు రావడం పార్టీకి, నాయకులకు మంచి ఊపిచ్చిందన్నారు. దీన్ని బట్టి చూస్తే తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందన్నారు. ఈ సభలో తెలంగాణ పార్టీ కో ఆర్డినేటర్ కంభంపాటి రామ్మోహన్ రావు , టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆగం కావొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ధరణిని బంగాళాఖాతంలో వేస్తే మళ్లీ లంచాల రాజ్యం వస్తుందని వ్యాఖ్యానించారు. ధరణి ఉండాలా? వద్దా? అనేది మీరే చెప్పాలని కోరగా.. అక్కడున్న వారు ఉండాలని చెతులెత్తారు.. ధరణి వల్ల 99శాతం సమస్యలు పరిష్కారం అయ్యాయని, మిగిలిన ఒక్క శాతాన్ని అధికారులు పరిష్కారం చేస్తారని తెలిపారు. రైతులను పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గతంలో ఉమ్మడి మహబూబ్ నగర్‌లో ఎటు చూసినా ఎండిపోయిన చెరువులు, వాగులు, వంకలు కనపడేవని, ఇప్పుడు హెలికాప్టర్‌లో నాగర్ కర్నూల్ వస్తుంటే చెక్ డ్యాం, చెరువుల్లో నీరు కనపడుతుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో అడవులు కూడా పలుచబడిపోయిన సంఘటనలు ఉన్నాయని, ఇప్పుడు కల్వకుర్తి నియోజకవర్గంలోనే 75 నుంచి లక్ష ఎకరాల వరకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఇంతటి అభివృద్ధి సాధించడానికి ఉమ్మడి జిల్లా ప్రజలే కారణమన్నారు. రాష్ట్రంలో తాగు, సాగు నీరు, విద్యుత్తు సమస్యలు తీరిపోయాయని, తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. ఐటీ రంగంలో దేశంలో 2 ఉద్యోగాలు వస్తే అందులో ఒకటి కచ్చితంగా తెలంగాణలో దొరుకుతున్నదని, 50శాతం ఐటీ ఉద్యోగాలు హైదరాబాద్ సిటీ నుంచి వస్తున్నాయన్నారు. తొమ్మిదేండ్లు పూర్తయి పదో సంవత్సరంలో అడుగిడుతున్న తెలంగాణ.. రెండేండ్లు కరోనాతో అతలాకుతులం కాగా, కేవలం ఆరున్నర, ఏడేండ్లలో ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు. దేశంలో ఏ పల్లెలు.. తెలంగాణ పల్లెలకు సాటి రావన్నారు. ఇటీవల ఊరురా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద పథకమన్నారు. అలాగే మిషన్ కాకతీయ, భగీరథ వంటి అద్భుత పథకాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని తెలిపారు. ఇంతటి అభివృద్ధికి రాష్ట్ర ప్రజలతో పాటు ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల కష్టపడే పనితత్వం వల్లనే సాధ్యమయిందంటూ వారిని అభినందించారు. తెలంగాణ ప్రజలే తన బలగం.. తన బంధువులని.. ఆధైర్యంతోనే అనేక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు.

అంతకు ముందు అధికారులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ.. పరిపాలనను ప్రజలకు చేరువుగా తీసుకువచ్చేందుకు రాష్ట్రంలో రూ.1649 కోట్లతో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించినట్టు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాతో కలిపి మొత్తం 19 జిల్లాల్లో కార్యాలయాలు ప్రారంభమయ్యాయన్నారు. సంపద సృష్టి పంపిణీలో తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిందని, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఉద్యోగుల తరపున ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డీజీపీ అంజనికుమార్, ఎంపీ రాములు, మన్నే శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, ఎమ్మెల్సీలు గోరేటి వెంకన్న, కూచుకుల్లా దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, అబ్రహం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌ను ప్రారంభించిన ఆర్ అండ్ బీ ఈఎన్సీ గణపతిరెడ్డి



రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ.గణపతిరెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని కొత్త సచివాలయంతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ఇతర భవనాల నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న గణపతిరెడ్డికి నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌ను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అవకాశం ఇచ్చారు. సీఎంకు దన్యవాదాలు తెలిపిన గణపతిరెడ్డి, కలెక్టరేట్ భవనం రిబ్బన్ కట్ చేశారు. ఆయన పక్కనే రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితోపాటు సీఎస్ శాంతికుమారి కూడా ఉండటం గమనార్హం. తనకు భవనాన్ని ప్రారంభించే అవకాశం ఇవ్వడం పట్ల గణపతిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

పిల్లల కోసం సేవింగ్ ఖాతా స్కీమ్

- ప్రారంభించిన యూనియన్ బ్యాంక్



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) నిజామాబాద్‌లో 'యూనియన్ ముస్కాన్ కస్టమర్స్ మీట్'ను ఏర్పాటు చేసి నట్లు తెలిపింది. ఈ సందర్భంగా 18 ఏళ్ల లోపు పిల్లల కోసం కొత్తగా సేవింగ్ ఎకౌంట్ స్కీమ్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ సం దర్భంగా చిన్నారులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలందరికీ బహు మతులను అందించారు. ఈ సందర్భంగా యుబిఐ రీజినల్ హెడ్ శంకర్ హెమ్‌బ్రమ్ మాట్లాడుతూ.. చిన్నప్పుడే పిల్లల్లో పొదుపు అలవాట్లను పెం చాలని సూచించారు. ఇందుకు యూనియన్ ముస్కాన్ స్కీమ్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు.

బ్రిజ్ భూషణ్ ఇంటికి పోలీసులు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటోన్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ఇంటికి మంగళవారం ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. విచారణ నిమిత్తం ఉత్తరప్రదేశ్‌లోని గోండాలోని ఆయన ఇంటికి వెళ్లారని సమాచారం. దానిలో భాగంగా రెజ్లర్లు చేసిన ఆరోపణలకు సంబంధించి 12 మంది వాంగ్మూలం రికార్డు చేశారు. అంతేగాకుండా బ్రిజ్ భూషణ్ మద్దతుదారులను కొందరిని ప్రశ్నించారు. ఇందులో భాగంగా ఎంపీని ప్రశ్నించారో లేదో తెలియాల్సి ఉంది. ఇక ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటివరకూ 137 మంది వాంగ్మూలాలను రికార్డు చేసినట్టు సంబంధిత వర్గాల వెల్లడించాయి. వాంగ్మూలం ఇచ్చిన వారి పేర్లను, అడ్రస్, ఐడీ కార్డులను తీసుకున్నారు. సాక్ష్యం కోసమే ఆ డేటాను సేకరించినట్టు పోలీసులు వెల్లడించారు.

డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల కేసులో ఢిల్లీ పోలీసులు నలుగురు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుల వాంగ్మూలాలను నమోదు చేసినట్టు ఆ వర్గాలు తెలిపాయి. శరణ్ సింగ్ ఢిల్లీ నివాసంలోని కొంతమంది సిబ్బందిని కూడా పోలీసులు విచారణ కోసం పిలిచారని వారు తెలిపారు.

మరోవైపు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యల విషయంలో ప్రభుత్వ నిష్క్రియా పరత్వానికి నిరసనగా జూన్ 9న జంతర్ మంతంకు వెళ్లే తమ ప్రణాళికను వాయిదా వేసినట్టు భారతీయ కిసాన్ యూనియన్ తెలిపింది. "ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయి. వారు (మల్లయోధులు) హోంమంత్రిని కలిశారు. వారి అభ్యర్థన మేరకు మేం జూన్ 9 నిరసన ప్రదర్శనను రద్దు చేశాము. భవిష్యత్తులో వారు నిర్ణయించే తేదీలో మేం వారికి మద్దతు ఇస్తాం" అని రాకేశ్ తికాయత్ అన్నారు.

మైనర్ ఫిర్యాదు ఉపసంహరించుకుందనే వార్తాల్లో నిజం లేదు



రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై మైనర్ మహిళా రెజ్లర్ తన ఫిర్యాదును ఉపసంహరించుకున్నారనే వార్తలు సోమవారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, వారు ఫిర్యాదును ఉపసంహరించుకోలేదని ఆమె తండ్రి స్పష్టం చేశారు. "ఆ వార్త పూర్తిగా ఫేక్. నేను ఫిర్యాదును ఉపసంహరించుకోలేదు. నేను పోరాడాలని నిర్ణయం తీసుకున్నాను"అని అన్నారు. ఏది ఏమైనప్పటికీ, న్యాయం కోసం ఈ ప్రయాణం చాలా కఠినమైనదని రుజువు చేస్తోందని, తమకు ప్రశ్నించే రోజులు ఉన్నాయని ఆయన అన్నారు. "అవును, నాకు పోరాడే స్ఫూర్తి ఉంది. నేను దానితో పోరాడుతున్నాను. కానీ నేను ఎప్పటి వరకు కొనసాగించగలను?" అని అన్నారు.

ఆమె బోరున ఏడ్చింది: సాక్షి వాంగ్మూలం

ఢిల్లీ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలను ఒక సాక్షి 2010 కామన్వెల్త్ గేమ్స్ బంగారు పతక విజేత అనిత ధ్రువీకరించింది. తనతో ఫిర్యాదు రెజ్లర్ బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపుల గురించి చెప్పుకొని బోరున ఏడ్చిందని తెలిపింది. తనకు విదేశాలలో ఒక టోర్నమెంట్ నుంచి ఫోన్ చేసి సింగ్ తనను తన గదికి పిలిచి, "బలవంతంగా" కౌగిలించుకున్న సంఘటనను ఫిర్యాదుదారు నాతో "షేర్" చేసుకొందని రెజ్లర్ అనిత (38) తెలిపింది. పోలీసు విచారణలో భాగమైన నాలుగు రాష్ట్రాల్లోని 125 మంది సాక్షులలో అనిత కూడా ఉన్నారు.

జాతీయ స్థాయి శిబిరాల్లో ఫిర్యాదుదారుకి రూమ్‌మేట్‌గా ఉన్న అనిత ఇలా అన్నారు: "ఆమె (రెజ్లర్) స్వర్ణం సాధించిన ఛాంపియన్ షిప్ తర్వాత, ఆమె ఇంటికి వెళ్లలేదు. కానీ నేరుగా పాటియాలాలోని శిబిరానికి వచ్చింది. పోటీ జరిగిన నగరం (విదేశీ) నుండి ఆమె నాకు ఫోన్ చేసి 'దీదీ బహుత్ ఐసీ బాత్ హెూ గయీా, మే ఆకే బతౌంగీ ఆప్కో కుచ్' అని చెప్పింది. బహుత్ బురా కామ్ హై యహాన్ తో (సోదరి, ఒక సంఘటన జరిగింది. నేను తిరిగి వచ్చిన తర్వాత మీకు చెప్తాను. ఇక్కడ చాలా తప్పు జరుగుతోంది)" అని పేర్కొందని తెలిపింది. పాటియాలా చేరుకున్న తరువాత రెజ్లర్ అనితకు తన కష్టాలను వివరించింది. "ఆమె తన పోటీ తర్వాత తన గదికి వెళ్లిందని నాకు చెప్పింది. అప్పుడు చీఫ్ బ్రిజ్ భూషణ్ మిమ్మల్ని కలవాలనుకుంటున్నారని ఫిజియో నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అంతకుముందు కూడా అతను ఆమెను ఫోన్‌లో ఇబ్బంది పెట్టేవాడు. నేను నీకు ప్రొటీన్ (సప్లిమెంట్స్) ఇస్తాను అని చెప్పి వేధించేవాడు. ఆమె భయపడింది. అప్పటికే ఆమె అసౌకర్యంగా ఉంది. ఆమె నాకు చెప్పినది ఏమిటంటే, ఆమె గదికి చేరుకున్నప్పుడు, ఆమె దూరంగా కూర్చుంది. కానీ ఆయన 'అరే అరే ఐసా క్యు కర్ రహీ హెూ, తుమ్ హమారీ బిటియా హెూ, హమారే పాస్ ఆవో' అన్నాడు. (నువ్వు నా కూతురిలా ఉన్నావు. దగ్గరికి రా అని అన్నాడు). కూతురనేసరికి ఆమె వెళ్లి ఆయన పక్కన కూర్చుంది. ఆయన ఆమెను గట్టిగా కౌగిలించుకున్నాడు. ఆ సంఘటన తర్వాత ఆమె చాలా భయపడిపోయింది. అక్కడి నుంచి తిరిగొచ్చాక జరిగిన విషయాన్ని చెప్పి ఏడ్చింది" అని అనిత వివరించింది. "నిరంతర లైంగిక వేధింపుల చర్యలు, అసభ్యకరమైన చేష్టలు"తో బ్రిజ్ భూషణ్ వ్యవహరించారు. "ఇంతకు ముందు, ఆమె స్వర్ణం గెలిచిన ఛాంపియన్‌షిప్‌కు ముందు, ఆయన (సింగ్) ఆమెను ఫోన్‌లో 'హమ్ తుమ్హారే యే మదద్ కరేంగే, హమ్ సే బాత్ కరో (నేను నీకు సహాయం చేస్తాను. నాతో మాట్లాడు) అని అనడం ప్రారంభించాడు. ఆయన నా ఫోన్‌కి కూడా కాల్ చేసేవాడు. ఆమెతో మాట్లాడాలను కుంటున్నానంటూ వాడు. మొదట, బ్రిజ్ భూషణ్ కాల్ చేసేవాడు. ఛాంపియన్ షిప్ లో జరిగిన సంఘటన తర్వాత, ఒక ఫిజియో తరచుగా కాల్ చేయడం ప్రారంభించాడు. ఫిజి యో ఆమెకు, 'ప్రెసిడెంట్ మీ గురించి అడుగుతున్నారు. ప్రెసి డెంట్ మీ కోసం ఏమైనా చేస్తారు' అని చెప్పేవాడు. ఆమె చాలా అ సౌకర్యంగా, కలత చెందింది. అసోసియేషన్ ప్రెసిడెంట్ అమ్మాయిని ఎందుకు తరచుగా పిలు స్తాడు? అనిత ప్రశ్నించింది. "ఆయన ఫోన్ కాల్స్ తీయడం మానేసింది" కాబట్టి ఫిర్యాదుదారు సింగ్‌కు వీలైనంత దూరంగా ఉండటానికి ప్రయత్నించారని అనిత తెలి పారు. తన స్నేహితురాలు తన స్వరాన్ని పెంచి నట్లయితే, అది తన కెరీర్ కు ముగింపు పలికేది" అని అనిత చెప్పారు. రిటైర్డ్ డబ్ల్యుఎ ఫ్ఐకి వ్యతిరేకంగా మాట్లాడినా పరిణామాలు ఉంటాయని అన్నారు. "శిబిరాల్లో ఆహారం నాణ్యత గురించి ఫిర్యాదు చేయడానికి బాలికలు భయపడుతున్నారు. లైంగిక వేధింపుల గురించి మాట్లాడే ధైర్యం వారికి ఎలా వస్తుంది?" అని అన్నారు.

ఆందోళనకు అడ్డంకిగా మారితే ఉద్యోగాలను వదిలేస్తాం..

- అమిత్ షా భేటీ ఎవరికి చెప్పొద్దని, మళ్లీ ప్రభుత్వమే మీడియాకు లీక్ చేసింది
- పోరాటం కొనసాగుతుంది ...రెజ్లర్ భజరంగ్ పునియా

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రెజ్లర్లలో ఒకరైన రెజ్లర్ బజరంగ్ పునియా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రెజ్లర్లకు ఎలాంటి 'హామీ' లేదని, నిరసనలు కొనసాగుతాయని అన్నారు. షాతో తమ సమావేశం గురించి ఎవరికీ వెల్లడించవద్దని ప్రభుత్వం తనకు, తోటి రెజ్లర్లకు చెప్పిందని, అయితే వారే దానిని మీడియాకు లీక్ చేశారని పునియా అన్నారు. విచారణ జరుగుతోందని హోంమంత్రి తమకు చెప్పారని పునియా అన్నారు. నిరసన తగ్గలేదని, కొనసాగుతుందని స్పష్టం చేశారు.

పునియా మాట్లాడుతూ అథ్లెట్లు తమ డిమాండ్లను అంగీకరించడం లేదని, ప్రభుత్వం ప్రతిస్పందనతో సంతప్తి చెందలేదని అన్నారు. బ్రిజ్ భూషణ్ సింగ్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని, రక్షణ కవచం పెట్టారని షాను ఆయన అడిగారు. రెజ్లర్లు వెనక్కి తగ్గరని నొక్కి చెప్పారు. దీనిపై తాము (ప్రభుత్వం) చర్చిస్తున్నామని, తప్పకుండా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హామీ ఇచ్చినట్లు పునియా తెలిపారు. ప్రభుత్వ హామీలపై జనవరిలో రెజ్లర్లు ఎలా వెనక్కి వెళ్లిపోయారని, 'అబద్ధాలుగా ప్రకటించబడ్డారని' పునియా గుర్తు చేసుకున్నారు. ఆందోళనలో అడ్డంకిగా మారితే ప్రభుత్వ ఉద్యోగాలను వదులుకునేందుకు కూడా రెజ్లర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

అది సీబీఐ పని కాదు

నేరాల దర్యాప్తు మాత్రమే సంస్థ విధి

- సీబీఐ ఎంక్వైరీ ప్రజల దృష్టిని మరల్చే చర్య
- దర్యాప్తు పేరుతో చేతులు దులుపుకునే యత్నం
- కేంద్రం తీరుపై తలెత్తుతున్న అనుమానాలు

న్యూఢిల్లీ : ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీబీఐ దర్యాప్తు అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రైలు ప్రమాదాల విషయాల్లో సీబీఐ దర్యాప్తు చేయదని, ప్రజల దృష్టిని మళ్లించే చర్యగా దీనిని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. దర్యాప్తు పేరుతో ఈ అంశాన్ని సాగదీసి చేతులు దులుపుకునే చర్యకు మోడీ సర్కారు దిగిందని ఆరోపిస్తున్నారు. దీంతో రైలు ప్రమాద ఘటనపై సీబీఐని రంగంలోకి దింపటంపై అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కేంద్రం తీరును ఇటు నిపుణులూ తప్పుబడుతున్నారు. సాంకేతిక, సంస్థాగత, రాజకీయ వైఫల్యాలకు సీబీఐ సహా చట్టాన్ని అమలు చేసే సంస్థలు జవాబుదారీగా ఉండవని తెలుపు తున్నారు. నేరాలను దర్యాప్తు చేయడానికే సీబీఐ ఉద్దేశించబడిందనీ, రైల్వే ప్రమాదాల కోసం కాదని చెప్తున్నారు. ముఖ్యంగా, సీబీఐ, చట్టాన్ని అమలు చేసే ఇతర ఏదైనా ఏజెన్సీలకు రైల్వే భద్రత, సిగ్నలింగ్, నిర్వహణ పద్ధతులలో సాంకేతిక నైపుణ్యం ఉండదని తెలిపారు.

2016 ఘటనను గుర్తు చేస్తున్నది మోడీకి కాంగ్రెస్ చీఫ్ ఖర్గే లేఖ

ఇటు ప్రతిపక్షాల నుంచి కూడా సీబీఐ దర్యాప్తుపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రధాని మోడీకి నాలుగు పేజీల లేఖను రాశారు. రైల్వే ప్రమాదాలపై దర్యాప్తు జరపడానికి సీబీఐకి యోగ్యత ఉండదని కాంగ్రెస్ వాదిస్తున్నది. ఒడిశా లో జరిగిన ఘోర రైలు ప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. "ప్రమాదానికి గల మూల కారణాన్ని కనుగొన్నామని చెప్పిన కేంద్ర రైల్వే మంత్రి.. సీబీఐ దర్యాప్తునకు కోరారు. 2016లో కాన్పూర్‌లో రైలు పట్టాలు తప్పిన ఘటనలో 150 మంది మృతి చెంద టంపై విచారణ జరపాలని అప్పటి రైల్వే మంత్రి జాతీయ దర్యాప్తు సంస్థను కోరారు" అని ఖర్గే గుర్తు చేశారు. అయితే, 2018లో ఎన్ఐఏ విచారణను ముగించిందనీ, చార్జీషీట్‌ను దాఖలు చేసేందుకు నిరాకరించిందని పేర్కొ న్నారు. 150 మంది మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని ఖర్గే ప్రశ్నించారు. ప్రస్తుత సీబీఐ దర్యాప్తు అనేది 2016 విష యాన్ని గుర్తు చేస్తున్నదని పేర్కొన్నారు. వ్యవస్థాగత భద్రతా లోపాన్ని పరిష్కరించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదనీ, బదులుగా జవాబుదారీతనాన్ని పరిష్కరించే ప్రయ త్నాలను అడ్డుకునేందుకు వ్యూహాలను కనుగొంటున్నట్టుగా సర్కారు చర్యలు కనిపిస్తున్నాయని వివరించారు. రైల్వేలో దాదాపు 3 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రస్తావిం చారు. ఖర్గే ప్రధాని మోడీకి తన లేఖలో 11 ప్రశ్నలను సంధించారు.

సీబీఐ విచారణ సరికాదు : మమత

ఒడిశాలో ఘోర రైలు ప్రమాద ఘటనపై సీబీఐ విచా రణను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తప్పు బట్టారు. ప్రమాదాన్ని ప్రమాదంగానే చూడాలనీ, అయితే కేంద్రం దీనిని కూడా తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకొని దీనిని రాజకీయం చేయాలని చూస్తున్న దన్నారు. ఈ విషయంలో సీబీఐ ఎంక్వైరీతో ఎలాంటి ఫలితమూ ఉం డదని చెప్పారు. గ్యానేశ్వరీ ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటన కేసును 12 ఏండ్ల క్రితం తాను సీబీఐకి అప్పగించాననీ, ఎలాంటి రిజల్ట్ లేదని తెలిపారు. అలాగే, సైంతియా కేసునూ సీబీఐకి అప్పగించినా.. దానిది కూడా అదే దారి అని చెప్పారు. సీబీఐ క్రిమినల్ కేసులను దర్యాప్తు చేస్తుందనీ, అయితే ఒడిశా ఘటన ఒక ప్రమాద కేసు అని మమత అన్నారు. ప్రమాద ఘటన వెనుక గల కారణం ప్రజలకు తెలియాలనీ, ఇది వాస్తవాన్ని తొక్కిపెట్టే సమయం కాదని తెలిపారు.

ఒడిశా రైలు ప్రమాదంపై సీబీఐ దర్యాప్తు ఆరంభం

ప్రాథమిక సమాచారాన్ని సేకరించిన అధికారులు

బాలాసోర్ : ఒడిశా రైలు ప్రమాద దుర్ఘటనపై



సీబీఐ తన దర్యాప్తును ప్రారంభించింది. రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సీబీఐ టీమ్ కేసును నమోదు చేసింది. సాక్ష్యాధారాలు సేకరించేందుకు ఈ బృందం బాలాసోర్‌కు చేరుకున్నారని సీబీఐ అధికారులు తెలిపారు. అంతకుముందు, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ పాప్పు కుమార్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, నిర్లక్ష్యం ఈ ఘటనకు దారి తీసిందని పేర్కొంటూ బాలాసోర్ ప్రభుత్వ రైల్వే పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. "కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, యశ్వంత్ పూర్ ఎక్స్‌ప్రెస్‌లు ఢీ కొనడంతో రెండు రైళ్ళ బోగీలు బోల్తా పడ్డాయి. ఈ దుర్ఘటనలో 278మంది మరణించగా, వంద లాదిమంది గాయపడ్డారు. మృతదేహాలను, గాయపడిన వారిని బాలాసోర్ జిల్లా ప్రధాన ఆస్పత్రికి, సోరో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, భద్రక్ జిల్లా ఆస్పత్రులకు తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి." అని ఎఫ్ఐఆర్ పేర్కొన్నది. "ప్రస్తుత తరుణంలో రైల్వే ఉద్యోగుల నేరమనేది నిర్ధారించబడలేదు. దర్యాప్తు సమయంలో ఈ విషయం తేలనుంది." అని ఎఫ్ఐఆర్‌లో వివరించబడింది. రైల్వే భద్రతా చీఫ్ కమిషనర్ (సీసీఆర్ఎస్) శైలేష్ కుమార్ పాథక్ సోమవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి, తమ దర్యాప్తులో భాగంగా అక్కడ ప్రజలతో మాట్లాడారు. సీబీఐ, సీసీఆర్ఎస్‌ల దర్యాప్తు పూర్తయిన తర్వాతనే ఈ ప్రమాదా నికి గల కారణమేంటనేది తెలుస్తుందని అధికారులు తెలి పారు. బాలాసోర్‌లోని ప్రభుత్వ రైల్వే పోలీసు స్టేషన్ ఎఫ్ఐ ఆర్ నమోదు చేసిందనీ, దర్యాప్తు చేస్తోందని చెప్పారు. ఈ నెల 2వ తేదీ రాత్రి 7గంట ల సమయంలో ఈ ప్రమా దం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అధికారు లు ఇప్పటి వరకు 177 మృతదేహాలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సమస్యలు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

విభాగాలకు సిఎంపిఎఫ్ అమలు, నర్సరీ కార్మికులు, కన్వేయన్స్ డ్రైవర్లు, గుటకల షెడ్డు కార్మికులకు కనీస వేతనాల అమలు, బెల్ట్ క్లీనింగ్, సేల్ పీకింగ్, వర్క్ షాప్, రైల్వే సైడింగ్, బ్లాస్టింగ్, ట్రాక్టర్ డ్రైవర్లు తదితర కార్మికులకు స్కిల్డ్ వేతనాల చెల్లింపు లాంటి సమస్యలను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కమిటీ సింగరేణి యాజమాన్యం సి అండ్ ఎమ్‌డీ, డైరెక్టర్లు ఇతర అధికారులతో సమావేశమైంది. కార్మిక సంఘాలు, కార్మికులు లేవనెత్తిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లింది. వారి సమస్యలను పరిష్కరించాలనీ, వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని సూచించింది. సమావేశంలో సింగరేణి యాజమాన్యం తరపున సీఎండీ ఎన్.శ్రీధర్, డైరెక్టర్ (పా) ఎన్. బల రామ్, ఇ అండ్ ఎమ్‌డీ సత్యనారాయణరావు, ఆపరేషన్ ఎన్వీకె శ్రీనివాస్, ప్రాజెక్ట్ ప్లానింగ్ జి. వెంకటరెడ్డి, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎం. సురేష్, పర్సనల్ & ఐఆర్‌పి ఎం ఎ. కుమార్ రెడ్డి, పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె. బసవయ్య, ఎంపీఎం. సుబ్బారావు, సిఎంసి ఎల్‌వి. సూర్య నారాయణ, సివిల్ టి. సూర్యనారాయణ, ఏజిఎం పర్సనల్ కవితా నాయుడు, కార్మిక సంఘాల తరపున సిఐటియు నాయకులు బి. మధు, ఏఐటియుసి నాయకులు గుత్తుల సత్యనారాయణ, బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్త య్య, ఐఎన్‌టియుసి నాయకులు నాగభూషణం, హెచ్ ఎంఎస్ నాయకులు జీవన్ పాల్, టిసికెఎస్ నాయకులు మద్దెల శ్రీనివాస్, కార్మికులు సిహెచ్. శ్రీకాంత్, పి. శాంత మూర్తి, రొడ్డా కిరణ్‌కుమార్, ఎండి. గౌస్‌భాషా, అమ్రిష్ కుమార్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటి యు)నాయకులు జి. శ్యామ్, సిహెచ్. అరవింద్,సమ్మయ్య, కుమారి, శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) వై. శ్రీనివాస్, రీజినల్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) సాహు, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) మహంతి, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్(సెంట్రల్) ఎన్. శంకరరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విభజన రాజకీయాలే
మణిపూర్ హింసకు కారణం...

ఆ సమస్యకు శాస్త్రీయ పరిష్కారం కావాలి

- అస్తిత్వం కోసం అక్కడి ఆదివాసీల ఆందోళన :ఎస్వీకే వెబినార్‌లో ప్రొఫెసర్ రామ్‌దాస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్ హింసకు శాస్త్రీయ పరిష్కారాన్ని కనుగొనాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్రం విభాగం ప్రొఫెసర్ రామ్‌దాస్ సూచించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయ కుమార్ సమన్వయంలో 'మణిపూర్ హింసాకాండ - దాని మూలాలు' అనే అంశంపై వెబినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామ్‌దాస్ మాట్లాడుతూ 2017 నుంచి రాష్ట్రంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ వివిధతెగల మధ్య ఘర్షణలు రేపుతున్నాయని తెలిపారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్ నుంచి వలసలెక్కువవుతున్నాయంటూ రెచ్చగొట్టాయని తెలిపారు. దీంతో బీజేపీ ప్రభుత్వం తమను ద్వితీయశ్రేణి పౌరులుగా చూస్తోందని ఆదివాసీలు భావించడంతో, మైదాన ప్రాంతం వర్సెస్ కొండ ప్రాంతాలుగా పరిస్థితి మారిందని చెప్పారు. హిందూ జాతీయవాదంతో అఖండ భారత్ కోసం పని చేస్తున్న బీజేపీ సంస్కృతీకరణ విధానాలతో తమ అస్తిత్వం దెబ్బతింటుందని ఆదివాసీలు ఆందోళన చెందు తున్నారని వివరించారు. దీనికి తోడు విభజన రాజకీ యాలతో క్రైస్తవులు, క్రైస్తవేతరుల మధ్య ఘర్షణలకు నెట్టిందనే ఆజ్యం పోశారని ఆవేదన వ్యక్తం చేశారు. అస్సాంలో మాదిరిగా మెజార్టీలను మైనార్టీలపైకి ఉసిగొల్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బీజేపీ ప్రయత్నించిందని తెలిపారు. మొహతీ తెగ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న నిర్ణయంతో ఇది తారాస్థాయికి చేరిందని తెలిపారు. 1947లోనే తమ అస్తిత్వం, ప్రత్యేక సంస్కృతిని హిందూ జాతీయవాదం గుర్తించడం లేదని అసంతృప్తి చెందిన అక్కడి ఆదివాసీలు ప్రత్యేక దేశం, ప్రత్యేక రాష్ట్రం డిమాండ్లను వినిపించారని గుర్తుచేశారు. వలసపాలకుల కబంధ హస్తాల్లో నలిగిపోతున్నామని భావిస్తున్న వారికి స్వయంపాలన అధికారాలివ్వడమే మంచిదని సూచించారు. అలా కాదని... దాన్ని శాంతి భద్రతల కోణంలో చూస్తే సమస్య ఎప్పటికీ పరిష్కారం కాదని తెలిపారు. క్రైస్తవులైన ఆదివాసీల్లో 95 శాతం మంది విద్యావంతులై ఉద్యోగాలు పొంది చైతన్యవంతులు కావడం కూడా తమ పట్ల జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించగలిగేలా చేసిందని తెలిపారు.

వైదిక మతం....దానితో పాటే అంటరానితనం

ఏడేండ్ల క్రితం మణిపూర్‌ను సందర్శించినప్పుడు అక్కడి వారిలో వైదికమతం తమ ఆదివాసీ సంస్కృతిని వెనక్కి నెట్టిందనే భావన వ్యక్తమైందని ఎస్.వినయ కుమార్ తెలిపారు. వైదిక సంస్కతికి ఉన్న ప్రోత్సాహం గిరిజన సంస్కృతికి ఇవ్వడం లేదని చెప్పారు.

గిరిజన కార్యక్రమాలంటూ నిర్వహించే వాటిలోనూ వైదిక అంశాలను జోడిస్తున్నారని వివరించారు. దేశవ్యాప్త సంస్కృతీకరణ విధానంలో భాగంగా మణిపూర్‌లో ఇప్పుడు హింస కొనసాగుతోందని వివరించారు. అక్కడి గుడిని సందర్శించిన తర్వాత వైష్ణవ సంప్రదాయం ప్రకారం భోజనం ప్రకారం... పెట్టారని తెలిపారు.

వడ్డించే వారు... నుంచి అన్నం జారవిడిచినట్టుగా వేశారనీ, ఒకవేళ కూర్చున్న తాము తాకితే అన్నమంతా వృథైలవ డిపోతుందన్నట్టు వ్యవహరించారన్నారు. శతాబ్దాల ఆదివాసీ సంస్కృతి కనుమరుగు కావడం, వైదిక మతం విస్తరించడం, దానితో పాటు అంటరానితనాన్ని సైతం ఆదివాసీలు వ్యతిరేకిస్తున్నారని వివరించారు.

ప్రగతిపథంలో పదేండ్ల తెలంగాణ

వనరులను వినియోగించుకుంటున్నారు
ప్రజలను కలిస్తే సమస్యలు తెలుస్తాయి
విధానాలను సమీక్షించుకుంటే మెరుగైన ఫలితాలు
టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి



"రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నది... సహజ వనరులను వినియోగించుకుంటున్నారు.. ప్రజలతో మమేకమైతే సమస్యలు తెలుస్తాయి.. కొత్త జిల్లాలతో పరిపాలన క్షేత్రస్థాయికి వెళ్తుంది. ఏ ప్రభుత్వమైనా విధానాలను పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించుకుంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.. టీఎస్‌పీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు కొంత ఆలస్యమైనా న్యాయం జరుగుతుందని" తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి బి.బసవపున్నయ్యతో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఫలితాలపై ఇంటర్వ్యూ .

బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదేండ్ల పరిపాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయంటారా?

అవును. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధివైపు పయనిస్తున్నది. ఆయా రంగాల పునరావిష్కరణ చోటుచేసుకుంటున్నది. సహజ వన రులను వినియోగిస్తూ ముందుకు పోతున్నారు. భారీ సాగు నీటి ప్రాజెక్టులతో సాగునీరు పెరిగింది. మూడు రెట్లు అద నంగా పంటల ఉత్పత్తి జరుగుతున్నది. రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు బాగా ఉపయోగప డుతున్నాయి.

కౌలురైతులకు సాయం అందడం లేదు కదా?

రైతు బంధు విషయంలో కొంత సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆరుగాలం కష్టపడే రైతులతోపాటు కౌలురైతులకూ ఇవ్వొచ్చన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. పెట్టుబడి వారికి అందితే నిజంగానే భూమి బంగార మవుతుంది.

సర్కారు ఏఏ రంగాల్లో విజయం సాధించిందని చెప్పొచ్చు?

సాగునీరు, వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, సంక్షేమం తదితర రంగాల్లో మంచి అభివృద్ధి ఉంది. విద్యావ్యవస్థపైనే మరింత దృష్టి అవసరం. కేజీ నుంచి పీజీ విధానం మరింత పటిష్టంగా అమలు చేయాలి. ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్యను అందించేలా నిధులు పెంచాలి. పాఠశాలలు, కాలేజీలు, డిగ్రీ కాలేజీలపై శ్రద్ధ అవసరం. ఆస్పత్రులు సైతం పెరిగాయి. కానీ నియామకాలు చేయాలి. జిల్లాకో మెడికల్ కాలేజీ, అనుబంధంగా 500 పడకల ఆస్పత్రిని సీఎం మంజూరు చేశారు. అవి ఆచరణలోకి రావాలి. పట్టణీకరణ పెరుగుతున్నది.

పట్టణీకరణతో ఎలాంటి లాభాలు ఉన్నాయంటారు..?

పట్టణీకరణతో ప్రాథమికంగా ప్రజలకు మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. పరిపాలన మెరుగుపడుతుంది. ప్రధానంగా సామాజిక రుగ్మత కులం ప్రాధాన్యత తగ్గిపోతుంది. సమానత్వ భావన వస్తుంది.

కేసీఆర్ సర్కారు తన విధానాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందంటారా ?

కేసీఆర్ సర్కారేకాదు, ఏ ప్రభుత్వమైన పరిస్థితులకు అనుగుణంగా విధానాలు సమీక్షించుకుంటే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయి. ఎప్పటికప్పుడు ఆ పనిచేస్తే కొత్త కొత్త ఆలోచనల ఆవిష్కరణ జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కలుగుతుంది.

జర్నలిస్టులను సచివాలయంతోపాటు ప్రభుత్వ కార్యాలయంలోకి అనుమతించడం లేదు కదా ?



జర్నలిస్టులను సమాచారం కోసం ప్రభుత్వ కార్యాలయాల్లోకి అనుమతించాల్సిందే. అదే సందర్భంలో అందుకోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేయాలి. తద్వారా సంబంధిత అధికారుల అనుమతితో సచివాలయం లోకి వెళ్లొచ్చు. నిర్ణీత సమయంలో ప్రత్యేక వ్యవస్థ ద్వారా జర్నలిస్టులకు సమాచారం అందించాలి. సచివాలయంలోకి వేలాది మంది జర్నలిస్టులు వెళ్లి ఏంచేస్తారు? అధికారులు కూడా తమ పనులు చేసుకోవాలి. టీఎస్‌పీఎస్సీలో నేను కూడా అనుమితి ఇవ్వలేదు. అవసరమైనప్పుడు కలిశాను.

రాష్ట్రంలోని నిరుద్యోగుల ఆశలు నేరవేరాయని అనుకోవచ్చా ?

ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. ఇందుకు ప్రభుత్వ రంగం లోని సంస్థలను పురికొల్పాలి. ఉపాధి అవకాశాల మెరుగుకు చర్యలు తీసుకోవాలి. యువతకు నైపుణ్యాలను నేర్పించాలి. ఇది రాష్ట్రంలో మరింత పెరగాలి. ప్రయివేటు రంగాన్ని వాడుకోవాలి. రిజర్వేషన్లు తీసుకొస్తే మరింత మంచింది.

సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసే అవకాశం ప్రజలకు కలగడం లేదనే విమర్శలు ఉన్నాయి ?

మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలను కలవడం లేదంటే నేను అంగీకరించను. ఇది గతంలో ఉండకపోయేది. ఇప్పుడా అవకాశముంది. వారంతా ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకం అవుతూనే ఉంటారు. సీఎంను సాధారణ ప్రజలు కలవాల్సిన అవసరం ఏముంటుంది? వారికి చేరాల్సిన సంక్షేమ పథకాలు అన్నీ పోతూనే ఉన్నాయి. అయితే ప్రజాదర్బార్‌లాంటివి పెట్టి ప్రజలను కలిస్తే సమస్యలు తెలుస్తాయి.

ప్రభుత్వ రంగ సంస్థల్లోని కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఎంపీ భర్తుహరి మతాబ్ సారథ్యంలో 31 మంది ఎంపీల బృందం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల అధ్యయనం కోసం లేబర్ అండ్ టెక్స్‌టైల్ స్కిల్ డెవలప్‌మెంట్ పార్లమెంటరీ కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తున్నది. మంగళవారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో కార్మిక సంఘాలతో సమావేశమైంది. ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యాలు కార్మిక సంఘాలకు సమాచారం ఇవ్వకుండా తమకు అనుకూలంగా ఉండే కొన్ని కార్మిక సంఘాల నాయకులతో తమకు అనుకూలంగా ఉన్న వారిని హాజరు పర్చడాన్ని సీఐటీయూ తప్పుబట్టింది. కార్మికుల సంక్షేమం విషయంలో అన్ని యాజమాన్యాలు బాగా పని చేస్తున్నాయని చెప్పించేందుకు ప్రయత్నించటం దుర్మార్గమని పేర్కొంది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో స్టాండింగ్ కమిటీ అనివార్యంగా అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతోనూ సమావేశాలు ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఎం. సాయిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శులు కె. వెంకటేష్, బి. మధు, ఎం. వెంకటేష్, రైల్వే కో–ఆర్డినేషన్ కమిటీ జాతీయ కన్వీనర్ ఎస్. రమేష్, ఎన్‌టీపీసీ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ నాయకులు లక్ష్మారెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే, బీపీసీఎల్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు జి. శ్రీనివాస్, గణేష్, పాండు, శ్యామ్, అరవింద్, కుమారిలతో కూడిన సీఐటీయూ బృందం స్టాండింగ్ కమిటీతో సమావేశమైంది. ఎన్‌హెచ్ఏఐ, ఈఎస్ఐ కార్పొరేషన్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఎన్టీపీసీ, పవర గ్రిడ్, సౌత్ సెంట్రల్ రైల్వే, సింగరేణి, బీపీసీఎల్, గెయిల్, ఎన్ఎమ్‌డీసీ, తదితర ప్రభుత్వరంగ సంస్థల్లోని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లింది.అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో ఫెయిర్ వేజెస్ నిర్ణయించే విధంగా ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యాలను ఆదేశించాలని కోరింది. కమిటీకి వినతిపత్రం అందజేసింది.

14న వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- సీఎం చేతుల మీదుగా నిమ్స్‌కు శంకుస్థాపన :మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల14 న వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ శాఖ మంత్రి హరీశ్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశంలో వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయనీ, దేశంలోనే తెలంగాణ అగ్రస్థానాని కి ఎదిగిందని మంత్రి అన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

తెలంగాణది ప్రథమస్థానం

(మొదటిపేజీ తరువాయి)

అని అన్నారు. 66ఏండ్లలో జరిగిన అభివృద్ధి పనులు కేసీఆర్ నాయకత్వంలో 9ఏండ్లలో అంతేస్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. గుజరాత్‌లో ఈ రోజుకూ కరెంట్ కోతలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇతర దేశాలకు పాఠాలు నేర్పుతుందని అమెరికా ఇంజనీర్లు అన్నారని తెలిపారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు రికార్డు స్థాయిలో వస్తున్నాయన్నారు. అన్ని రంగాల్లోనూ తెలంగాణ అఖండ విజయాలను సాధిస్తోందన్నారు.

దండుమల్కాపురం పార్కులో ఏర్పాటుచేసిన బిల్డింగ్ సెంటర్‌లో వేలమంది యువతకు నైపుణ్య శిక్షణా ఇస్తామని తెలిపారు. టిఫ్ చైర్మెన్ సుధీర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్ కుమార్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, గీత కార్మిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జీటీఎస్ఐఐసీ చైర్మెన్ గ్యాదరి బాలమల్లు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డిరాజు, వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, గ్రామ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

బడులకు 229 పనిదినాలు

- 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం
- 9 వరకు బడిబాట నిర్వహణ
- వచ్చే ఏడాది ఏప్రిల్ 23 చివరి పనిదినం
- అసెంబ్లీ అనంతరం రోజూ ఐదు నిమిషాలు యోగా
- అక్టోబర్ ఐదు నుంచి ఎస్ఏ–1, ఏప్రిల్ 4 నుంచి ఎస్ఏ–2 పరీక్షలు
- పాఠశాలల అకడమిక్ క్యాలెండర్ విడుదల

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో 2023–24 విద్యా సంవత్సరంలో పాఠశాలలకు మొత్తం 229 పనిదినాలుంటాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభమవుతాయని వెల్లడించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 23 పాఠశాలలకు చివరి పనిదినమని స్పష్టం చేసింది. బడిబాట కార్యక్రమాన్ని ఈనెల మూడు నుంచి తొమ్మిదో తేదీ వరకు నిర్వహించాలని తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను మంగళవారం విడుదల చేశారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి పదో తేదీ వరకు పదో తరగతి సిలబస్‌ను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని కోరారు. వార్షిక పరీక్షల్లోపు ప్రీ ఫైనల్ పరీక్షలను పూర్తి చేయాలని సూచించారు. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 29 వరకు సిలబస్‌ను పూర్తి చేయాలని తెలిపారు. ఏప్రిల్‌లో జరిగే సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ–2) పరీక్షల కోసం పునశ్చరణ తరగతులు నిర్వహించాలని కోరారు. పాఠశాలల్లో ప్రార్థన సమయంలో ప్రతిరోజూ ఐదు నిమిషాలు యోగా, ధ్యానం చేసేందుకు కేటాయించాలని పేర్కొన్నారు.

జులై 31 నాటికి ఎఫ్ఏ–1 పరీక్షలు

రాష్ట్రంలో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు జులై 31 నాటికి ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (ఎఫ్ఏ–1) పరీక్షలను నిర్వహించాలని వాకాటి కరుణ తెలిపారు. సెప్టెంబర్ 30 నాటికి ఎఫ్ఏ–2 పరీక్షలు జరపాలని పేర్కొన్నారు. అక్టోబర్ ఐదు నుంచి 11 వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ–1) పరీక్షలుంటాయని వివరించారు. డిసెంబర్ 14 నాటికి ఎఫ్ఏ–3 పరీక్షలుంటాయని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 29 నాటికి పదో తరగతి విద్యార్థులకు ఎఫ్ఏ–4 పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి రెండో తేదీ నాటికి ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఎఫ్ఏ–4 పరీక్షలుంటాయని వివరించారు. ఏప్రిల్ ఎనిమిది నుంచి 18 వరకు ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఎస్ఏ–2 పరీక్షలను జరుపుతామని తెలిపారు. ఫిబ్రవరి 29వ తేదీలోపు పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర హిస్తామని పేర్కొన్నారు. మార్చిలో పదో తరగతి విద్యార్థులకువార్షిక పరీక్షలుంటాయని వివరించారు.

పండుగ సెలవులు

- దసరా సెలవులు అక్టోబర్ 13 నుంచి 25 వరకు (13 రోజులు)
- క్రిస్మస్ సెలవులు (మిషినరీ స్కూళ్లకు) డిసెంబర్ 22 నుంచి 26 వరకు (ఐదు రోజులు)
- సంక్రాంతి సెలవులు జనవరి 12 నుంచి 17 వరకు (ఆరు రోజులు)

అకడమిక్ క్యాలెండర్‌లో ముఖ్యాంశాలు

- జూన్ 12 నుంచి బడులు పున:ప్రారంభం
- జులై 31 నాటికి ఎఫ్ఏ–1 పరీక్షలు
- సెప్టెంబర్ 30 నాటికి ఎఫ్ఏ–2 పరీక్షలు
- అక్టోబర్ 5 నుంచి 11 వరకు ఎస్ఏ–1 పరీక్షలు
- డిసెంబర్ 14 నాటికి ఎఫ్ఏ–3 పరీక్షలు
- జనవరి 29 నాటికి పది విద్యార్థులకు ఎఫ్ఏ–4 పరీక్షలు
- ఫిబ్రవరి 2 నాటికి 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఎఫ్ఏ–4 పరీక్షలు
- ఏప్రిల్ 8 నుంచి 18 వరకు ఎస్ఏ–2 పరీక్షలు
- ఫిబ్రవరి 29కి ముందే టెన్త్ ప్రీ ఫైనల్
- మార్చిలో టెన్త్ పరీక్షలు
- స్కూళ్లకు చివరి పనిదినం ఏప్రిల్ 23
- ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు

పారిశ్రామిక ప్రగతి ప్రస్థానం ఆరంభం మాత్రమే

- భారీ ఎత్తున విదేశీపెట్టుబడులు
- తలసరి ఆదాయంలో మనమే నెం.1
- పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో– హైదరాబాద్

'తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ప్రస్థానం ఇప్పుడే ప్రారంభమైంది. తెలంగాణ మోడల్ అంటే సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య మోడల్. ఐటీ రంగం నుంచి మొదలుకుని వ్యవసాయ రంగం వరకు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం తన ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నది. గ్రామీణ పట్టణ ప్రాంతాలు, పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలు అనే తేడా లేకుండా అందరి ప్రగతికి పాటుపడుతున్నది' అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని టీ–హబ్‌లో మంగళవారం పరిశ్రమల శాఖ నిర్వహించిన 'తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం'లో ఆయన మాట్లాడారు. ఒక్కో పెట్టుబడిని రాష్ట్రానికి తేవాలంటే ఎంతగానో కష్టపడాల్సి ఉంటుందని, దేశ విదేశాల నుంచి రాష్ట్రాల వరకు పోటీపడి మరీ పెట్టుబడులను ఇక్కడికి రప్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు విదేశీ పర్యటనలు చేశామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో యువతకి సాధ్యమైనన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తపన తమను ఆ పర్యటనలో కష్టపడేటట్టు చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రతినిధి బందం విదేశాల్లో పెద్ద ఎత్తున చేపట్టే నిరంతర సమావేశాలకు అక్కడి పారిశ్రామిక వర్గాలు, దౌత్య వర్గాల నుంచి అనేకసార్లు ప్రశంసలు లభించాయని గుర్తుచేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేసిన పరిశ్రమల శాఖ బందంలోని ప్రతి ఒక్క అధికారికీ మంత్రి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తమతో పని చేస్తున్న అత్యంత నైపుణ్యం కలిగిన అధికారులు ప్రయివేట్ సెక్టార్‌లో పనిచేస్తే అనేక రెట్ల వేతనం ప్యాకేజీ వస్తుందని, వాటిని కాదనుకుని తెలంగాణ కోసం పనిచేస్తున్న వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.3.17లక్షలు ఉందని, ఇదీ దేశంలోనే అత్యధికమని అన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీ 2014లో రూ.5 లక్షల కోట్లు ఉండగా ప్రస్తుతం అది రూ.13.27 లక్షల కోట్లకు చేరిందని, ఐటీ ఎగుమతులు రూ.57 వేల కోట్ల నుంచి రూ.2.40 లక్షల కోట్లకు చేరాయని గుర్తుచేశారు. ఒకవైపు పారిశ్రామిక ప్రగతితో పాటు ఆర్థిక ప్రగతి, సామాజిక ప్రగతిని సమాంతరంగా ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం తమదని వివరించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో జరిగిన పారిశ్రామిక ప్రగతి వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ వంటి ఇతర రంగాలు బలోపేతమవుతున్నాయని కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, కమిషనర్ నర్సింహారెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలికను రక్షించబోయి.. విద్యుద్ఘాతంతో మహిళ మృతి

నవతెలంగాణ–కేపీహెచ్‌బీ

విద్యుద్ఘాతానికి గురైన బాలికను రక్షించబోయి ఓ మహిళ మృతి చెందిన విషాదకర ఘటన హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన ములికి బాపనమ్మ (32) తన భర్త ములికి శ్రీనుతో కలిసి కొంతకాలంగా హైదరాబాద్ అడ్డగుట్ట సొసైటీలోని వెస్టిన్ హిల్స్ కాలనీలో వీఆర్‌కే గ్రీన్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటోంది. ఆమె భర్త వాచ్‌మెన్‌గా పనిచేస్తు న్నాడు. కాగా మంగళవారం ఉదయం సుమారు 10:30 గంటలకు బాపనమ్మ అపార్ట్‌మెంట్ ప్రధాన ద్వారం వద్ద నిలబడింది. అయితే అక్కడే శ్రీ లక్ష్మి అనే ఐదేండ్ల బాలిక ఆడుకుంటూ ఓ చెట్టును పట్టుకుంది. చెట్టుకు విద్యుత్ తీగలు తగిలి ఉండటంతో బాలిక విద్యుద్ఘాతానికి గురై అరిచింది. గమనించిన బాపనమ్మ ఆ బాలికను కాపాడేందుకు పరుగెత్తగా ఈ క్రమంలో ఆమె కూడా విద్యుద్ఘాతానికి గురైంది. అనంతరం ఆమెను ప్రతిమ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. కాగా విద్యుద్ఘాతానికి గురైన బాలిక గాయాలతో చికిత్స పొందుతోంది.

సంపాదకీయం

'దశాబ్ది' పాలన

"నున్నగున్న రోడ్డుపక్కన మోదుగుపూలు మెరుస్తున్నయి..
ఊరి చెరువు నీళ్లల్ల కలువలు కాంతులీనుతున్నయి..
చెక్‌డ్యామ్‌ల చేపలు ఎగిరెగిరి మురుస్తున్నయి..
పొలంకాడి బోరుబాయి జోరుగ నీళ్లుపోస్తున్నది..
ఎడ్ల బండ్లన్నీ వడ్ల బండ్లవుతున్నయ్"

ఇలా సర్కారు పదేండ్ల తెలంగాణకు అర్థం చెప్పుకుంటున్నది. అభివృద్ధి,

> నేటికీ మూఢవిశ్వాసాలు, ఫ్యూడల్ అవశేషాలు ఇంకా సమాజాన్ని పట్టిపీడిస్తుండటం ఆందోళనకరం. ఇక్కడ సర్కారుతో పాటు అందరూ ప్రశ్నించుకోవాల్సిందే. నిరుద్యోగంతో యువతలో అసంతృప్తి పెరుగుతున్నది. ఉద్యోగాలిచ్చి న్యాయం చేసే నియామక ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి. మతోన్మాదం, కార్పొరేటీకరణ రాష్ట్రాభివృద్ధికి ప్రధాన ఆటంకం. మత పరమైన విభజన రాజకీయాలను ఆదిలోనే నిలువరించకపోతే సాధించింది కూడా మిగలదు.


సంక్షేమంలో అప్పుడెంట్లుండే.. ఇప్పుడేట్లయింది అంటూ మురిపంగ రాష్ట్రమంతా సంబరాలకు పిలునిచ్చింది. మూడు వారాల పండుగలో నిధులిచ్చి మరీ ప్రజలను భాగస్వాములను చేస్తున్నది. నిజమే..ఏ ప్రభుత్వమైనా తాను చేసిన కష్టం, ప్రజలకు చేరుతున్న విధం, జనం అనుభవిస్తున్న ఫలితాలను ప్రజలకు చెప్పుకోవడం సహజమే. పదేండ్లల్లో వందేండ్ల అభివృద్ధికి బాట వేశామని గులాబీ సర్కారు భావన. అవునా... ఇది నిజమేనా!? అంటూ ప్రతిపక్షాల ప్రశ్న. అభివృద్ధి కోసం నిరంతరం ఆరాటపడుతున్నామని సర్కారంటే, కాదు ప్రజాస్వామ్యానికే తూట్లు పొడిచిందని ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ఇటు ప్రభుత్వం, అటు ప్రతిపక్షాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం ఇలా నడుస్తూనే ఉంది. ఒకవైపు ప్రభుత్వం తాము సాధించిన విజయాలను విస్తృతంగా ప్రచారం చేసుకుంటుండగా, మరోవైపు ప్రతిపక్షాలు సర్కారు వైఫల్యాలను ఎండగడుతున్నాయి. ఎవరేది చెప్పినా అంతిమ తీర్పును ఇచ్చేది రూ.5 లక్షల కోట్ల అప్పులను మోస్తున్న నాలుగు కోట్ల మంది సామాన్య జనమే.



రాష్ట్రం సమగ్రాభివృద్ధి వైపు వెళుతున్నదా... లేదా? అనేది గమనించాలి. పథకాలన్నీ ఒక తరగతికో, వర్గానికో కాకుండా సామాన్యులకు చేరుతున్నాయో... లేదో? కూడా పరిశీలించుకోవాలి. రైతుబంధు తరహాలోనే వ్యవసాయ కార్మికులు, సెంటుభూమి లేనివారికి 'కూలిబంధు'కు శ్రీకారం చుట్టాలనే డిమాండ్ ముందుకొస్తున్నది. రూ.1.5 లక్షల కోట్లతో దాదాపు 80 లక్షల ఎకరాల్లోకి సాగునీటిని పరవళ్లు తొక్కించిన సర్కారు దళితబంధునూ అమలు చేస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో ఆరు గంటల కరెంటుకే మొహం వాచేలా ఎదురుచూసిన దినాలను మరిపించేలా, 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నది. పింఛన్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇలా చెప్పుకుంటూపోతే చాలానే ఉన్నాయి. అయితే ప్రభుత్వాలు ప్రజాస్వామికంగా ఉంటేనే ప్రజల మన్ననలు పొందుతాయి. అది ఇంకా ఈ ప్రభుత్వం సాధించాల్సి ఉంది. ప్రభుత్వం పెట్టే ఖర్చులో నిరుపేదల భాగం పెంచాల్సిన బాధ్యతా ఉంది. మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను పసిగట్టి ఎదుర్కోవాలంటే ప్రజల మద్దతు కూడగట్టుకోవాల్సిందే. కార్మికులు, భూనిర్వాసితులు, పోడురైతులు, స్కీం వర్కర్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాల్లేని ప్రజలకు న్యాయం చేసేలా దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో సర్కారు, తన విధానాన్ని సమీక్షించుకోవాలి. ప్రభుత్వం ప్రతిపక్షాలు, పౌరసమాజంతో ఎప్పటికప్పుడు మమేకమై నిర్ణయాలు చేస్తే, అద్భుతమైన ఫలితాలు సాధించొచ్చు.

తొమ్మిదేండ్లు పూర్తయి దశాబ్ది సంవత్సరంలోకి అడుగిడుతున్న కేసీఆర్ సర్కారు, గతాన్ని నెమరేసుకోవాలి. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం ముందుంది. తలసరి ఆదాయంతోపాటు జీఎస్‌డీపీలోనూ అగ్రస్థానమే. ఇది సంతోషించదగ్గ విషయమే కానీ, అభివృద్ధి అంటే ప్రజల జీవితాల్లో మార్పులు తేవడం. ఆరోగ్యం, విద్య, సామాజిక, సాంఘీక అంశాల్లో మెరుగు చేయడం. గ్రామాల్లో మౌలిక వసతులు పెంచడం. హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టే బీజేపీ కుతంత్రాలను అడ్డుకొని సామరస్యాన్ని కాపాడటం. విద్యావైద్యంలో వెనుకబాటుతనానికి చెల్లుచీటి పలకడం. అప్పుడే సర్కారీ మ్యానిఫెస్టోకు జవజీవాలు ఒనగూరే అవకాశాలు మెండు.

నేటికీ మూఢవిశ్వాసాలు, ఫ్యూడల్ అవశేషాలు ఇంకా సమాజాన్ని పట్టిపీడిస్తుండటం ఆందోళనకరం. ఇక్కడ సర్కారుతో పాటు అందరూ ప్రశ్నించుకోవాల్సిందే. నిరుద్యోగంతో యువతలో అసంతృప్తి పెరుగుతున్నది. ఉద్యోగాలిచ్చి న్యాయం చేసే నియామక ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి. మతోన్మాదం, కార్పొరేటీకరణ రాష్ట్రాభివృద్ధికి ప్రధాన ఆటంకం. మతపరమైన విభజన రాజకీయాలను ఆదిలోనే నిలువరించకపోతే సాధించింది కూడా మిగలదు. ప్రజలు, కుటుంబాలు, భవిష్యత్ తరానికి చిహ్నాలైన పిల్లల అభివృద్ధి, విద్యా, వైద్యం మొదలైనవి బలోపేతంచేస్తేనే బతుకుదెరువు. ఈ అప్రమత్తత ప్రజల్లోనూ ఉండాలి. అందరితో చర్చించి ముందుకెళ్తే ప్రజాసమస్యల పరిష్కారం మరింత సులువవుతుంది. వనరుల వినియోగం పారదర్శకంగా సాగుతుంది. అప్పుడే 'తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది' నినాదానికి సార్థకత !



'ఆర్థిక వృద్ధిలో అనుమానాలెన్నో!?'

అంతులేని నిరుద్యోగం, అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి బాటలో... ఏమిటి ఆంతర్యం? ఆసక్తితో పరిశీలన చేద్దాం. ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుందంటే ఆ దేశ శ్రామికశక్తి, వ్యవసాయరంగం నుంచి పారిశ్రామిక, సేవా రంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతూ, తలసరి ఆదాయం తద్వారా జీడీపీ వద్ధి చెందుతుంది. కానీ దీనికి విరుద్ధంగా భారతదేశంలో ప్రస్తుతం పారిశ్రామిక రంగాల నుంచి శ్రామికశక్తి, వ్యవసాయ రంగం వైపు పయనిస్తోంది. "సియమ్ఐఈ మరియు సిఈడిపి" నివేదికలు ప్రకారం 2016-17 నుంచి 2021-22 మధ్య కాలంలో 5.2 కోట్ల నుంచి 2.7కోట్ల మంది తయారీ (పారిశ్రామిక) రంగాల నుంచి తగ్గారు' అని తెలిపారు. అంటే దాదాపు 50శాతం తగ్గుదల సంభవించింది. టెక్స్‌టైల్స్, బిల్డింగ్ నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో ఉపాధి క్షీణత ఎక్కువగా ఉంటుంది. 2016-17 నుంచి 2021-22 మధ్య సంవత్సరాల్లో ఒక్క టెక్స్‌టైల్స్ రంగంలోనే 1.2కోట్లు శ్రామికులు నుంచి 55 లక్షలకు చేరింది. గమ్మత్తైన విషయం ఏమిటంటే, " లేబర్ ఇంటెన్సివ్ సెక్టార్ నుంచి క్యాపిటల్ ఇంటెన్సివ్" వైపు భారత్ ఆర్థిక వ్యవస్థ పయనిస్తోంది. ఇది ప్రమాదకరమైన పరిస్థితి. కేవలం నూతన మెషినరీ, టెక్నాలజీ ద్వారా వస్తు ఉత్పత్తి చేస్తూ, పెద్ద పెద్ద పెట్టుబడిదారుల చేతిలో బడా పారిశ్రామిక సంస్థలు ఉండుటచే, శ్రామిక జనాభాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోయినా, వృద్ధి బాటలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. దీంతో శ్రామిక జనాభా వ్యవసాయ రంగంలోకి వెనుదిరిగారు. అజీజ్ ప్రేమ్‌జీ నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగం ఆకాశాన్ని తాకుతుంది అని తెలిపారు.

2018 ఉత్తరప్రదేశ్‌లో కేవలం ఐదవ తరగతి అర్హత కలిగిన 62టెలిఫోన్ మెసెంజర్ పోస్టుకు 92వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసినవారు ఉన్నారు. అలాగే రేల్వే గ్యాంగ్ మెన్, పోర్టర్ వంటి 67,000 పోస్టుకు 1.9కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని హెూటల్స్‌లో కేవలం 4వ తరగతి అర్హత కలిగిన వెయిటర్ వంటి పోస్టు కూడా వేల సంఖ్యలో డిగ్రీ చదివిన వారు దరఖాస్తు చేసుకోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. అంటే నిరుద్యోగం ఎంత తీవ్రంగా ఉందో కనపడుతుంది. గత యూపీఏ ప్రభుత్వం నుంచి నేడు ఎన్‌డీఏ ప్రభుత్వం వరకూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతుంది. మేక్ ఇన్ ఇండియా, పియల్ఐ స్కీం వంటి పథకాలు ఎన్ని వచ్చినా, దేశంలో శ్రామిక జనాభాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించుటలేదు. అయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ఉచితాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న క్రమంలో కొంతమేరకు ఉపశమనం కలుగుతుంది. దేశ సగటు కంటే మూడు రెట్లు అధికంగా వివిధ రాష్ట్రాల్లో నిరుద్యోగం పెరుగుతుంది. ప్రతీ సంవత్సరం నూతనంగా 1.2కోట్ల మంది శ్రామిక జనాభాగా చేరుతున్నారు. వీరిలో కేవలం 55లక్షల మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. 2022-23లో ఉద్యోగం కోసం వెతుకుతున్న వారు సుమారు 10మిలియన్ల మంది ఉండగా, కేవలం ఒక మిలియన్ వారు మాత్రమే ఉపాధి లభిస్తుంది.

ఇటువంటి పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ నిర్మూలనకు కొన్ని చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా విద్యావ్యవస్థలో ఒకేషనల్ కోర్సులు అభివృద్ధి పరచాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. పెద్ద పెట్టుబడి, మెషినరీ టెక్నాలజీ ద్వారా ఉత్పత్తి చేసే రంగాలకు ప్రాధాన్యత తగ్గించి, లేబర్ ఇంటెన్సివ్ సెక్టార్ లకు ప్రాధాన్యత పెంచాలి. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నేటి విద్యా విధానం, సబ్జెక్టులు ప్రవేశపెట్టాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నూతన టెక్నాలజీ అభివృద్ధి పరచాలి. ప్రభుత్వ విధానాలను సమీక్ష చేసుకుని, శ్రామిక శక్తి ద్వారా ఉత్పత్తి రంగాల్లో వస్తు ఉత్పత్తికి ప్రాధాన్యత పెంచాలి. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో స్థాపించే పరిశ్రమలకు యువ జనాభాకు, శ్రామిక శక్తికి పెద్ద పీట వేయడం ద్వారా నిర్మాణాత్మక రీతిలో, శాశ్వత ప్రాతిపదికన ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు. కేవలం సేవా రంగం, రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయం, అభివృద్ధి తాత్కాలికమే అని భావించాలి. ఇది గాలిబుడగ వంటిది. ప్రజల జీవి తాల్లో నిజమైన అభివృద్ధి వారి తలసరి ఆదాయం పెరగుటయే. జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. ద్రవ్యోల్బణం తగ్గాలి. ధరలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అండగా కాకుండా, పేద మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే విధానాలకు అనుగుణంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టి, శాశ్వత ప్రాతిపదికన దేశం ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి.

- ఐ.పి.రావు

పెట్టుబడిదారీ విధానంపై యువతలో ఆగ్రహం - ఆందోళనలో పాలకవర్గం!



ఎం. కోటేశ్వరరావు

ఎవరు ఎన్ని చెప్పినా చివరికి కారల్ మార్క్స్ చెప్పిందే సరైనదా? అంటూ జర్మన్ కార్పొరేట్‌ల పత్రిక డెర్ స్పీగల్ ఈ ఏడాది జనవరిలో ఒక విశ్లేషణను ప్రచురించింది. అంతకు ముందు గతేడాది సెప్టెంబరులో అమెరికా పరిశోధనా సంస్థ పూ 'సోషలిజం-పెట్టుబడిదారీ' విధానాల గురించి అమెరికన్లలో ఉన్న వైఖరి గురించి సర్వే వివరాలను వెల్లడించింది. దీనిలోని కొన్ని ముఖ్య అంశాలను చూద్దాం... అమెరికాలో పద్దెనిమిది-ఇరవై తొమ్మిది సంవత్సరాల వయస్సు వారిలో సోషలిజాన్ని సమర్థించే వారు 44శాతం మంది ఉండగా పెట్టుబడిదారీ విధానాన్ని అభిమానించిన వారు 40శాతం ఉన్నారు. 2019 మే నెలలో కాపిటలిజం పట్ల సానుకూలంగా ఉన్న వారు 65శాతం కాగా 2022 ఆగస్టులో వారు 57శాతానికి తగ్గారు. ఇదే కాలంలో సోషలిజం పట్ల సానుకూలంగా ఉన్నవారు 42 నుంచి 36శాతానికి తగ్గినట్లు. ఆక్సియోస్ సర్వే ప్రకారం 2019 నుంచి 2021వరకు చూస్తే రిపబ్లికన్ పార్టీని సమర్థించే 18-34 సంవత్సరాల యువతలో పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించేవారు 81 నుంచి 66శాతానికి తగ్గారు. మొత్తంగా సోషలిజాన్ని సమర్థించే వారు 39 నుంచి 41శాతానికి పెరిగారు. ధనిక దేశాల్లో పెట్టుబడిదారీ విధానం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల పూర్వరంగంలో సోషలిజం, మార్క్స్ మీద ప్రేమ కంటే పెట్టుబడిదారీ విధాన సమర్థకులను హెచ్చరిస్తూ చేసిన విశ్లేషణలు ఇవి అన్నది గమనించాలి. సర్వే సంస్థలు ఇచ్చే ప్రశ్నావళి, దానికి అడిగే సమాధానాల తీరు తెన్నులను బట్టి సమర్థకులు, కాని వారి సంఖ్య మారుతున్నప్పటికీ రూపుదిద్దుకుంటున్న ప్రధాన ధోరణులు ఏమిటన్నదానిని చూడాలి. గతంలో సోషలిజాన్ని వ్యతిరేకించే అంశం గురించి చర్చలు జరిగితే ఇప్పుడు పెట్టుబడిదారీ విధాన వైఫల్యం గురించి కమ్యూనిస్టుల కంటే పెట్టుబడిదారీ విధాన సమర్థకులే

> పెట్టుబడిదారీ విధానం మీద కరోనాకు ముందే అమెరికాలో దాడి మొదలైందని, తరువాత ఆర్థిక, సామాజిక ఇబ్బందులు పెరగటంతో మరింత తీవ్రమైందని కొందరు గగ్గోలు పెడుతూ పత్రికల్లో రాశారు. పెట్టుబడిదారీ విధానం చితికింది అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక, ఇంకేమాత్రం పెట్టుబడిదారీ విధానం పనిచేయదు అంటూ సీఎన్ఎన్, పెట్టుబడిదారీ విధానాన్ని తిరిగి పెద్ద ఎత్తున తిరిగి ప్రారంభించాలి అని ప్రపంచ ఆర్థికవేదిక వంటివి చెప్పిన తరువాత జనాలకు ఆ వ్యవస్థమీద విశ్వాసం ఎలా పెరుగుతుంది. మరో ప్రపంచం అది సోషలిస్టు సమాజం సాధ్యమే అని చెప్పేందుకు పెట్టుబడిదారీ విధానమే అనే అవకాశాలను ముందుకు తెచ్చింది.

ఎక్కువగా మాట్లాడుతున్నారు.

"పెట్టుబడిదారీ విధానం మీద విమర్శ కొత్తదేమీ కాదు. కరోనా మహమ్మారి నాలుగో సంవత్సరం, ఉక్రెయిన్ యుద్ధం రెండవ సంవత్సర ప్రారంభంలో గమనించాల్సినంతగా అది పెరుగుతున్నది. అనేక అంశాలు ఎక్కువ కాలం పనిచేయవు. ప్రపంచీకరణ కుప్పకూలుతున్నది, దానితో పాటే జర్మన్ తరహా కలిమి కూడా ఉంది. ప్రపంచం శత్రుపూరిత కూటములలో పాదుకొనిపోతున్నది. ద్రవ్యోల్బణం పేదలు-ధనికులను మరింతగా వేరు చేస్తున్నది. దాదాపు అన్ని పర్యావరణ లక్ష్యాలు తప్పాయి. వ్యవస్థలో కనిపిస్తున్న కొత్త పగుళ్లన్నింటినీ రాజకీయవేత్తలు ఇంకేమాత్రమూ సరి చేయలేరు. ఒక పెద్ద సమస్య తరువాత మరొకటి వెనుకే వస్తున్నది, అవన్నీ ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉన్నాయి. ఇంధన సంక్షోభం, వాణిజ్యపోరు, ప్రపంచ యుద్ధం పోకడలు కనిపిస్తున్నాయి. జనాకర్షక(మభ్యపెట్టే) నేతలు, నిరంకుశ పాలకుల నుంచి ప్రజాస్వామ్యం దాడులను ఎదుర్కొంటున్నది. ఇటీవలి వరకు ఈ సమస్యలన్నింటికీ ఒక పరిష్కారం ఉంటుందని, మార్కెట్ తనను తాను రక్షించుకోగలదని అనుకున్నారు. కానీ ఈ రోజు దాన్ని ఎంత మంది నిజంగా నమ్ముతున్నారు? ప్రత్యేకించి అన్ని ప్రతికూలతలు, వాతావరణ సంక్షోభం అనేక రెట్లు పెరుగుతున్నది." ఇలాంటి వర్ణన సాధారణంగా సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలు చేస్తుంటాయి. కానీ ఇదంతా పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించే డెర్ స్పీగల్ విశ్లేషకుల అభిప్రాయాల సారమే. అంతేనా?

"పెట్టుబడిదారీ విధానాన్ని తక్షణమే మౌలికంగా సంస్కరించాల్సి ఉంది. లేకుంటే అది నాశనమవుతుంది గనుక తగిన చర్యలు తీసుకోవాలి " అని రే డాలియో అనే 2200 కోట్ల డాలర్ల హెడ్జ్ ఫండ్ మేనేజర్ చెప్పాడు. ఫైనాన్షియల్ టైమ్స్, గోల్డ్‌మన్ శాచ్స్, బోష్ వంటి సంస్థలు ఎన్నో ఇలాంటి అభిప్రాయాలను వెల్లడించినట్లు ఆ పత్రిక విశ్లేషకులు ఉటంకించారు. "మహా పెట్టుబడిదారులు గా రుజువు చేసుకున్న వారు ప్రపంచస్థితి గురించి చెబుతూ ఆకస్మికంగా కారల్ మార్క్స్ అభిమానుల మాదిరి మాట్లాడు తున్నారు. అనేక ప్రాంతాల్లో ప్రభుత్వాలు, కార్పొరేట్ ప్రధాన కార్యాలయాలు, అగ్రశ్రేణి మేధావులు, వ్యవహార జ్ఞానులు ఎవరైనా అడుగుతున్న అతి పెద్ద, మౌలిక ప్రశ్న ఏమిటంటే ఈ ఆర్థిక వ్యవస్థతో మనం కొనసాగ గలమా అంటున్నారు" అని డెర్ స్పీగల్ అన్నదంటే పెట్టుబడిదారులకు తమ వ్యవస్థ మీద తమకే విశ్వాసం సన్నగిల్లుతున్నదని చెప్పినట్లే. దీని అర్థం వారు చేతులు ముడుచుకు కూర్చుంటారని కాదు, దాన్ని అధిగమించేందుకు, జనాన్ని తొక్కి పెట్టేందుకు కొత్త పద్ధతులను వెతికే పనిలో ఉన్నారని చెప్పవచ్చు. ప్రస్తుతం పెట్టుబడిదారీ విధానం సాధారణ సంక్షోభాన్ని కాదు ప్రపంచంలో 2023లో విధాన పరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు డెర్ స్పీగల్ విశ్లేషకులు చెబుతున్నారు.

వారి అసలు బాధ ఏమిటో కూడా దాచుకోలేకపోయారు. "పారిశ్రామిక దేశాలలో సంవత్సరాల తరబడి ఒక స్పష్టమైన ఆగ్రహం వ్యాపిస్తున్నది. అది సైద్ధాంతిక కారణాలతో కాదు, ఎందుకంటే ఇండ్ల అద్దెలు విపరీతంగా పెరుగుతున్నాయి, ఎందుకంటే ఆస్తులను కొనుగోలు చేయలేనివిగా మారాయి. వనరులనుంచి సంపదలను సృష్టించే యంత్రం అందరికీ సృష్టించనపుడు దాన్ని ఎందుకు ఆమోదించాలి" అని ప్రశ్నిస్తున్నారని అంటూ అమెరికాలో సోషలిజం పట్ల యువతలో సానుకూల వైఖరి పెరగటాన్ని ఉటంకించారు. అసంతృప్తి, ఆగ్రహం, ఉద్యోగాలకు రాజీనామాలతో నిరసన కొట్టవచ్చినట్లుగా కనిపిస్తోందని, సోషలిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితులవుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇదే పత్రిక జరిపిన సర్వేలో పెట్టుబడిదారీ విధానం వాతావరణ సంక్షోభానికి కారకురాలైనట్లు సగం మంది జర్మన్లు భావిస్తున్నట్లు వెల్లడైంది. ఎక్కడైనా సంక్షోభాలు తలెత్తినపుడే దాని నుంచి బయటపడే మార్గాలను సమాజం వెతుకుతుంది. అసలీ కారల్ మార్క్స్-ఫెడరిక్ ఎంగెల్స్ పుట్టకపోతే ఈ కమ్యూనిస్టు సిద్ధాంతం, బీరకాయ ఉండేది కాదు అని కొందరు అనుకుంటారు. వారుగాక పోతే మరొకరు, మరొకరు దోపిడీని అంతం చేసే శాస్త్రీయ సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి ఉండేవారు. సోషలిజంగాక పోతే మరొక పేరు పెట్టి ఉండేవారు. దోపిడీ అంతం కావటం, సమసమాజం రావటం తప్ప పేరు ఏదైతేనేం. నిజానికి వారి కంటే ముందుగానే సోషలిజం గురించి చెప్పిన వారున్నారు. దాన్ని సాధించే మార్గం వారు చెప్పలేకపోయారు గనుక వారిని ఊహాజనిత సోషలిస్టులని పిలిచారు. మన దేశంలో కూడా సర్వేజనా సుఖినో భవంతు అని చెప్పిన వారు, వసుధైక కుటుంబం అన్నవారి గురించి తెలిసిందే.

అమెరికాలో పూ సంస్థ జరిపిన సర్వే ప్రకారం అక్కడి డెమోక్రాట్లలో అనేక మంది పౌరుల మౌలిక అవసరాలను సోషలిజం తీరుస్తుందని నమ్ముతున్నారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తుందని రిపబ్లికన్లు చెబుతారు. 2019లో సోషలిజం పట్ల డెమోక్రాట్లలో 65శాతం మంది సానుకూలంగా ఉన్నారని 2022లో 57శాతానికి తగ్గినట్లు సర్వే చెప్పింది. పెట్టుబడిదారీ విధానం గురించి సానుకూల వైఖరి ఉన్న డెమోక్రాట్లు ఇదే కాలంలో 55 నుంచి 46శాతానికి తగ్గినట్లు కూడా పేర్కొన్నది. దీన్ని ఏ విధంగా చూడాలి? ఏ సమాజంలోనైనా మధనం జరగాలి. అమెరికాలో ఇప్పుడు అదే జరుగుతున్నదని చెప్పవచ్చు. పెట్టుబడిదారీ విధానం పట్ల రిపబ్లికన్లలో సానుకూల వైఖరి 78 నుంచి 74శాతానికి తగ్గింది. ఇదీ మంచి పరిణామమే కదా! పెట్టుబడిదారీ విధానం ఎక్కువ అవకాశాలను కల్పిస్తుందని నమ్ముతున్న వారు తగ్గుతున్నారు. తక్కువ కుటుంబ ఆదాయం ఉన్న వారు సోషలిజం పట్ల సానుకూలంగా ఉంటే ఎక్కువ వస్తున్నవారు పెట్టుబడిదారీ విధానమే ఉండాలని కోరుకుంటున్నారు. జనాలకు మౌలిక అవసరాలైన ఆహారం, ఆరోగ్యం, ఇంటి వసతులను సోషలిజం తీరుస్తుందని 38శాతం నమ్ముతుంటే 18శాతానికి పెట్టుబడిదారీ విధానం మీద భ్రమలు ఉన్నాయి. మూడు పదులు దాటిన వారిలో వయసు పైబడిన కొద్దీ సోషలిజం పట్ల సానుకూల వైఖరి ఉన్నవారు తగ్గినట్లు సర్వే వెల్లడించింది. దానిలో ఆశ్చర్యం ఏముంది? తీవ్రమైన సోషలిస్టు వ్యతిరేక ప్రచారానికి లోనైన వారు. గతంలో అనుభవించిన సామాజిక రక్షణ పథకాలు నేటి తరాలకు అందుబాటులో ఉండటం లేదు. పాతవారితో పోల్చితే బతుకుదుర్భరంగా మారుతున్నది. అందువలన యువతలో కొత్త ఆలోచనలు. సోవియట్ ఉనికిలో ఉన్నప్పుడు సోషలిస్టు దేశాల గురించి చేసిన తప్పుడు ప్రచారంతో పోలిస్తే ఇప్పుడు అమెరికాలో అది తగ్గింది.



> "మహా పెట్టుబడిదారులుగా రుజువు చేసుకున్న వారు ప్రపంచస్థితి గురించి చెబుతూ ఆకస్మికంగా కారల్ మార్క్స్ అభిమానుల మాదిరి మాట్లాడు తున్నారు. అనేక ప్రాంతాల్లో ప్రభుత్వాలు, కార్పొరేట్ ప్రధాన కార్యాలయాలు, అగ్రశ్రేణి మేధావులు, వ్యవహార జ్ఞానులు ఎవరైనా అడుగుతున్న అతి పెద్ద, మౌలిక ప్రశ్న ఏమిటంటే ఈ ఆర్థిక వ్యవస్థతో మనం కొనసాగ గలమా అంటున్నారు" అని డెర్ స్పీగల్ అన్నదంటే పెట్టుబడిదారులకు తమ వ్యవస్థ మీద తమకే విశ్వాసం సన్నగిల్లుతున్నదని చెప్పినట్లే. దీని అర్థం వారు చేతులు ముడుచుకు కూర్చుంటారని కాదు, దాన్ని అధిగమించేందుకు, జనాన్ని తొక్కిపెట్టేందుకు కొత్త పద్ధతులను వెతికే పనిలో ఉన్నారని చెప్పవచ్చు.


ఎందుకంటే సోషలిజం మీద విజయం సాధించామని అక్కడి పాలకులు మూడు దశాబ్దాల క్రితం ప్రకటించారు. అదే నోటితో ఇప్పుడు పోరు సాగిస్తామని చెప్పలేరు కదా! అందుకే కొత్త తరాలు పెట్టుబడిదారీ విధాన వైఫల్యం గురించి ఆలోచించే క్రమంలో ప్రత్యామ్నాయంగా సోషలిజం తప్ప మరొకటి కనిపించటం లేదు గనుక దాని పట్ల క్రమంగా సానుకూలత పెరుగుతోంది.

సోషలిస్టు దేశాలంటే జనానికి ఇచ్చిన మేరకు తీసుకోవటం తప్ప అవసరమైన సరకులను అందించలేరంటూ ఖాళీగా ఉన్న దుకాణాలను చూపి కట్టుకథలను ప్రచారం చేశారు. మరోవైపు చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని విమర్శిస్తారు. కానీ అక్కడి నుంచి కావాల్సిన వస్తువులన్నింటినీ దిగుమతి చేసుకుంటారు. ఆ మేరకు తమ ప్రభుత్వం తమ ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నదని అమెరికన్లు భావించటంతో పాటు చైనా అనేక దేశాలకు వస్తువులను ఎలా అందచేస్తున్నది. అక్కడ ఉపాధిని, ఆదాయాలను ఎలా పెంచుతున్నది అనే మధనం కూడ ప్రారంభమైంది. మనకు పెట్టుబడిదారీ విధానం వలన ఉపయోగం ఏమిటి? అన్న సందేహాలు మొగ్గతొడిగాయి... వరుసగా వచ్చిన ఆర్థిక మాంద్యాలకు పెట్టుబడిదారీ దేశాలు ప్రభావితమైనట్లుగా చైనాలో జరగకపోవటం కూడా అమెరికన్లలో సోషలిజం పట్ల మక్కువను పెంచింది. నూట ఆరు సంవత్సరాల చరిత్రలో తొలిసారిగా బ్రిటన్‌లో నర్సులు సమ్మె చేశారు. ఫ్రాన్సు సమ్మెలు, ప్రదర్శనల ఆందోళనలతో ఉడికిపోతోంది. ప్రభుత్వం దిగిపోవాలని 74శాతం మంది కోరుకుంటున్నారు. ఐరోపాలో అనేక దేశాల్లో కార్మికవర్గం వీధుల్లోకి వస్తోంది. పెట్టుబడిదారీ విధానం మీద కరోనాకు ముందే అమెరికాలో దాడి మొదలైందని, తరువాత ఆర్థిక, సామాజిక ఇబ్బందులు పెరగటంతో మరింత తీవ్రమైందని కొందరు గగ్గోలు పెడుతూ పత్రికల్లో రాశారు. పెట్టుబడిదారీ విధానం చితికింది అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక, ఇంకేమాత్రం పెట్టుబడిదారీ విధానం పనిచేయదు అంటూ సీఎన్ఎన్, పెట్టుబడిదారీ విధానాన్ని తిరిగి పెద్ద ఎత్తున తిరిగి ప్రారంభించాలి అని ప్రపంచ ఆర్థికవేదిక వంటివి చెప్పిన తరువాత జనాలకు ఆ వ్యవస్థమీద విశ్వాసం ఎలా పెరుగుతుంది. మరో ప్రపంచం అది సోషలిస్టు సమాజం సాధ్యమే అని చెప్పేందుకు పెట్టుబడిదారీ విధానమే అనే అవకాశాలను ముందుకు తెచ్చింది.

సెల్: 8331013288

మత విద్వేషాలపై 'ఎద్దేళు కర్నాటక' నిశ్శబ్ద విప్లవం!

224 స్థానాలున్న కర్నాటక అసెంబ్లీకి 2023 మే 10న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. మే13న వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ 135 స్థానాలు గెలిచి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఐదు సంవత్సరాల పాటు అవినీతి, మతవిద్వేషాలతో పరిపాలన సాగించిన బీజేపీ 66 సీట్లకే పరిమితం కాగా, హంగ్ అసెంబ్లీ వస్తే చక్రం తిప్పాలనుకున్న జేడీఎస్ చావుతప్పి కన్ను లొట్టపోయినట్టుగా 19 సీట్లకే పరిమితమైంది. ఇంతటి పతనానికి కారణమైన బీజేపీని ఓడించేందుకు అక్కడ అనేక సామాజిక, స్వచ్ఛంద శక్తులు కలిసి పనిచేశాయి. ఇది దేశంలో చాలా ముఖ్యమైన పరిణామం. ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ అడుగడుగునా అధికార దుర్వినియోగం చేసింది. పైగా విపరీతమైన మతవిద్వేష ప్రచారానికి తెరదీసింది. ఎన్నికలకు ఏడాది ముందునుంచే ఆ రాష్ట్రంలో హిజాబ్ ధరించటం, హలాల్ చేసిన మాంసం తినడం, లవ్ జిహాద్ వంటి విషయ లపైన విద్వేషాలు రగిలించింది. పబ్బులు, వాలెంటైన్స్ డే రోజున ప్రేమికులపై దాడులు చేసింది. టిప్పుసుల్తాన్ చరిత్రను వక్రీకరించి ప్రచారం చేయటం, ముస్లిం రిజర్వేషన్ రద్దుచేసి వాటిని బీసీలకు మళ్లించే ప్రయత్నం చేయటం కొనసాగించింది. మహాత్మా గాంధీ పాఠం తీసేసి పాఠ్యపుస్తకాలలో సావర్కర్ పాఠం చేర్చడం వంటి నిర్ణయాలు తీసుకుంది. అంతే కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఉమ్మడి సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని, ఎన్‌పీఆర్ (నేషనల్ పాపులేషన్ రిజిస్టర్) తయారు చేస్తామనే వివాదాస్పద అంశాలు కూడా చేర్చింది. బీజేపీ ఎమ్మెల్సీ ఆయనూరు మంజునాథ్ "ఎన్నికల ముందు బీజేపీ నాయ కత్వం మతకలహాలను సృష్టించేందుకు కుట్రపన్నింది. హిందువులు, ముస్లింలు ఈ కుట్రను గ్రహించి మత సామరస్యంతో ప్రశాంతంగా ఉండాలి" అని హెచ్చరించారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.



జి.వి.నాగమల్లేశ్వరరావు
9490300669

ఏమిటీ 'మేలుకో కర్నాటక'?!

దేశంలో, కర్నాటకలో బీజేపీ మత రాజకీయాలతో విసిగిపోయిన కొందరు మేధావులు, లాయర్లు, జర్నలిస్టులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, వివిధ రంగాల ప్రజలు, అనేక స్వచ్ఛంద సంస్థలు చేతులు కలిపి 'ఎద్దేళు కర్నాటక (మేలుకో కర్నాటక)'గా ఏర్పడి బీజేపీ మత విద్వేష చర్యలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారని తెలుస్తోంది. కర్నాటకలో బీజేపీ చేసిన మత రాజకీయాలు ఉన్నాయి. అనేకమంది ఇతర రాష్ట్రాల బీజేపీ నాయకులు, ఇతర హిందుత్వవాదులు కర్నాటకలో విద్వేష ఉపన్యాసాలతో ప్రజల మధ్య విభజనలు తీసుకరావడం, కొట్లాటలు సృష్టించే ప్రయత్నం చేశారు. ఆకాశాన్నంటిన అవినీతి... తదితర చర్యలను వ్యతిరేకించిన ఐదువేలకు పైగా రాజకీయాలతో సంబంధంలేని వాలంటీర్లు, ప్రముఖ మేధావులు పురుషోత్తం బిలిమలే, తారారావు, డీయూ సరావతి, రహమత్ తరికెరె, దేవనూరు మహాదేవ, జి.ఎస్. దేవి, ఏఆర్ వాసవి తదితర అనేక మంది నాయకత్వంలో ఎన్నికలకు ఆరు నెలల ముందుగానే మత రాజకీయాలను, బీజేపీని ఓడించడమే లక్ష్యంగా 'ఎద్దేళు కర్నాటక' (మేలుకో కర్నాటక) అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. సంవత్సరం ముందుగానే 'ఈదినకర్నాటక.కామ్' అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. 'ఎద్దేళు కర్నాటక'లో 112 సంస్థలు, కర్నాటక రాజ్య రైతు సంఘం, రాష్ట్ర కార్మిక సంఘాలు, దళిత సంఘర్ష్ సమితి, ఓబీసీ ఫెడరేషన్, పలు ముస్లిం, క్రిస్టియన్ సంస్థలు కూడా 'ఎద్దేళు కర్నాటక'తో చేతులు కలిపాయి. ఆరు నెలల పాటు ఈ ఐదువేల మంది కార్యకర్తలు 149నియోజక వర్గాల ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేశాయి. బీజేపీ మత విద్వేష విధానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాయి.

అక్కడ వాళ్లేం చేశారు?

అసలు అక్కడ వాళ్లేం చేశారనేది ఇప్పుడు సర్వత్రా ఒక ఆసక్తిని రేకెత్తిస్తోంది. వారు 250 వర్క్‌షాపులు నిర్వహించారు. Eedina.com వెబ్‌సైట్ నిర్వహించిన మెగా సర్వే కోసం ఈ వాలంటీర్లు



41,000 కుటుంబాలను కలిశారు. 650పోస్టర్లు విడుదల చేశారు. 80వీడియోలు, 7ఆల్బమ్‌లు విడుదల చేశారు. 10లక్షల మతన్మోద వ్యతిరేక సాహిత్యం కాపీలు పంపిణీ చేశారు. 1.6లక్షల మంది ఓటర్లను కొత్తగా నమోదు చేయించారు. రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలతో సమావేశాలు నిర్వహించారు. 100ప్రెస్ మీట్లు పెట్టారు. 4జాతాల ద్వారా కోటి మంది ప్రజలకు సందేశం ఇవ్వగలిగారు. 75సదస్సులు నిర్వహించారు. ఇందులో 2లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు. రైతులు, కార్మికులు, దళితులు, మహిళలు, విద్యార్థులు, ఆదివాసీలుతో 50ధర్నాలు నిర్వహించారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు ఈ సంస్థ ప్రముఖులు ఢిల్లీ వెళ్లి ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు కేజ్రీవాల్‌ను, యూపీలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతిని కలిసి ఆయా పార్టీల అభ్యర్థులు నిలబడ కుండా కృషి చేశారు. 49మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేలా ఒప్పించగలిగారు. దీనిపై 'ఎద్దేలు కర్నాటక' సంస్థలో ప్రముఖుడైన పురుషోత్తం బిలిమలె మాట్లాడుతూ, 'దేశం, రాష్ట్రం రాజకీయంగా మునుపెన్నడూలేని విధంగా పతనమైంది. వాస్తవికత ఆధారంగా దీనికి పరిష్కారాన్ని కనుగొనాలి. ఈ దోపిడీ, మతోన్మాద ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి రాకుండా చేయడమే ప్రధాన అంశం. దుష్టపాలన సాగిస్తున్న పార్టీని ముందుగా ఓడించాలి. ఆ తర్వాత ప్రజల ప్రయోజనాల పునరుద్ధరణ కోసం గెలిచి అధికారంలోకి వచ్చిన వారితో పోరాటం కొనసాగించాలి - ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇదొక్కటే మార్గం' అన్నారాయన.

ప్రజల్లోకి తీసుకెళ్లిన మూడు సూత్రాలు


'బీజేపీని తిరస్కరిస్తే సరిపోదు. మళ్లీ ఎమ్మెల్యేలను కొనేందుకు వీలు లేని విధంగా వారిని ఓడించడం మన బాధ్యత. ప్రజలకు తీరని కష్టాలు తెచ్చిపెట్టిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని చాలా మంది అంగీకరిస్తున్నారు. 1.ఓట్లు వృధా కాకూడదు 2.ఓట్లు చీలిపోకూడదు 3.బీజేపీని ఓడించగల అభ్యర్థికి ఓటు వేయాలి అనే మూడు సూత్రాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. దీని కారణంగానే జేడీఎస్ వైపు ఉన్న ముస్లింలు మూకుమ్మడిగా కాంగ్రెస్‌కు ఓట్లు వేశారు. అలాగే చిన్న పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులకు కూడా ఈ సారి ఎన్నికల్లో చాలా తక్కువ ఓట్లు వచ్చాయి.

'ఎద్దేళు కర్నాటక' సంస్థ తన ప్రచారంలో విజయవంతమైంది. అయినా బీజేపీ 36శాతం ఓట్లు పొంది తన పునాదులు కాపాడుకోవడంతో మతతత్వ ప్రమాదం తొలిగిపోలేదని గ్రహించాలి. కాగా 'ఎద్దేళు కర్నాటక' ఈ కృషిని దేశవ్యాప్తం చేయాలని భావిస్తోంది. ప్రతి రాష్ట్రంలో ప్రజలు ఇటువంటి సంస్థలు ఏర్పాటు చేసుకొని బీజేపీని ఓడించి దేశంలో మతోన్మాద రాజకీయాలు లేకుండా చేయాలని సంస్థ ఆశిస్తోంది. వాస్తవానికి 'ఎద్దేళు కర్నాటక' మత విద్వేషాలపై ఒక నిశ్శబ్ద విప్లవం. అలాంటి సంస్థలకు మతసామరస్యతను కోరుకునే అందరూ సహకారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





పుట్టింది సాధారణ దిగువ మధ్య తరగతి కుటుంబం. కృషి, పట్టుదల, కుటుంబ ప్రోత్సాహం డిగ్రీలు అందుకునేలా చేశాయి. చదువు పట్ల ఉన్న ఆసక్తి సాహిత్య లోకంలోకి పరుగులు పెట్టించి. కవిత, కథ, నవల ఏదైనా నిజ జీవితాలకి దగ్గరగా ఉండాలనే ఆమె తపన ఈరోజు ఆమెను మంచి కవయిత్రిగా నిల బెట్టాయి. లెక్కకు మించి పురస్కారాలు తెచ్చిపెట్టాయి. ఆమే నామని సుజనాదేవి. ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...

సాహిత్య సునామి నామని














మాది చేనేత కుటుంబం. మేము ఐదుగురం ఆడపిల్లలం. చేనేతతో కుటుంబం పోషించడం కష్టం కావడంతో నాన్న ఆయుర్వేదిక వైద్యం నేర్చుకుని ఆర్‌ఎంపీ డాక్టర్‌గా ప్రాక్టీస్ పెట్టారు. నా బాల్యం అంతా పేదరికంలోనే గడిచింది. వరంగల్ జిల్లా, మట్టెవాడలో పెరిగాను. పదవ తరగతి స్కూల్ ఫస్ట్ రావడంతో చదువు పట్ల నాకున్న ఆసక్తి చూసి హన్మకొండ మహిళా కాలేజీలో చేర్పించారు. నిజానికి మా అందరినీ పది పూర్తికాగానే కుట్టు నేర్పించే సెంటర్లో చేర్పించారు. మా అక్కలెవరూ పై చదువులు చదవలేదు. నేను మూడోదాన్ని. నా తర్వాత ఇద్దరు చెల్లెళ్ళు కవల పిల్లలు. ఒకరికి సంబంధం కుదరగానే ఆ ఇద్దరికీ చూసి చేసేసారు.

పెండ్లి అవుతుందా అన్నారు

నేను అప్పటికే కాలేజీలో చేరడంతో నన్ను డాక్టర్ చేయాలనుకున్నాడు నాన్న. నేను చదివిన స్కూల్లో అప్పుడు కాంపోజిట్ మాథ్స్ లేకపోవడంతో జనరల్ మాథ్స్‌తో చదివించారు. కానీ ఎంసెట్ రాయాడానికి వెళ్ళిన ఏడాది అందులో కాంపోజిట్ మాథ్స్‌తో కలిసిన పేపర్ కంబైండ్‌గా ఇంజనీరింగ్ వారికి, మాకు కలిపి పెట్టడం వల్ల సీట్ రాలేదు. చాలా బాధ పడ్డాను. మరో పక్క 'మూడో అమ్మాయిని వదిలి ఆమెకంటే చిన్న వాళ్ళకు పెండ్లి చేశారు. "ఈ అమ్మాయికి ఇక పెండ్లి అవుతుందా..?" అని కొందరు నాన్నతో అనేవారు. దానికి ఆయన 'అలాంటి వారికి నా బిడ్డను ఇవ్వను' అని చెప్పేవారు. ఈరోజు ఇలా చదువులతో అందరి ముందు నిలబడ్డానంటే మా అమ్మ, నాన్న ప్రోత్సాహమే కారణం.

టీచర్ ఉద్యోగం వదిలి...

డిగ్రీ అయిపోగానే బి.ఈడీ సీట్ హన్మకొండలోనే వచ్చింది. బి.ఈడీ పరీక్షలు మొదలైన రోజు రాత్రి నా పెండ్లి. అలాగే పరీక్షలన్నీ పూర్తి చేసి యూనివర్సిటీలో ఏడవ ర్యాంక్ సాధించాను. వెంటనే గవర్నమెంట్ స్కూల్లో టీచర్‌గా సంగెం మండలంలో ఏడాది చేశాను. నా భర్త క్యాతమ్ సంపత్‌కు జీవిత బీమా సంస్థలో ఉద్యోగం. ఇద్దరం ఒకే సంస్థలో ఉంటే మంచిదని ఇందులో పరీక్షలు రాస్తే అసిస్టెంట్‌గా ఉద్యోగం వచ్చింది. తర్వాత మా అత్తమ్మ, మామయ్యా, భర్త సహకారంతో ఎమ్మెలో తెలుగు, ఇంగ్లీష్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎల్ఎల్‌బీ, పీజీడీసీఏ చేసి డిపార్ట్‌మెంటల్ పరీక్షల్లో కూడా చివరి పరీక్ష ఫెలోషిప్ ఇన్ ఇండియన్ ఇన్సూరెన్స్ ఇనిస్టిట్యూట్ పట్టా అందుకున్నాను. వీటితో పాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రెండు డిప్లొమాలు చేసాను.

సాహిత్యంతో పరిచయం...

మా నాన్న దవాఖానా కోసం వివిధ పత్రికలు తెప్పించేవారు. దాంతో చదవడం అనే అలవాటు తర్వాత వ్యసనంగా మారింది. ఆఫీస్‌లో కూడా క్లబ్ తరఫున పత్రికలు తెప్పించేవారు. అవి చదివేటపుడు నాకూ రాయాలనే కోరిక వచ్చింది. మొట్ట మొదటిసారి ఓ పత్రికకు కొత్త రచయితలు అనే శీర్షిక కోసం కథ రాసాను. అది 1991లో అచ్చయింది. ఆ కథకు స్పందనగా చాలా ఉత్తరాలు వచ్చాయి. అవి చాలా ప్రోత్సాహం ఇచ్చాయి. విదేశాల నుండి మెయిల్ ద్వారా కూడా స్పందనలు రావడం ఆశ్చర్యంగా, ఆనందంగా అనిపించింది. అలా మొదలైన నా సాహితీ ప్రస్థానం కొనసాగుతూనే ఉంది.



పురస్కారాల జల్లు

ఇప్పటి వరకు ఐదు కథా సంపుటాలు, రెండు కవితా సంపుటాలు వెలువరించాను. దాదాపు ఒక్క కవితా సంపుటికి తప్ప అన్నింటికీ పురస్కారాలు వచ్చాయి. ఒక్క 'స్పందించే హృదయం' కథా సంపుటికి ఇప్పటికి ఏడు జాతీయ పురస్కారాలు వచ్చాయి. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లలో కూడా చోటు దక్కింది. మల్టీ టాలెంట్ ఉమెన్‌గా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి నుండి పురస్కారం అందుకున్నాను.

నామని నవలలు

నాలుగు నవలలురాస్తే నాలుగింటికి బహుమతులు వచ్చాయి. మొట్టమొదటి నవల "ఐ లవ్ ఇండియా"కు ప్రతిష్టాత్మక అంపశయ్య నవీన్ పురస్కారం అందుకున్నాను. తర్వాత 'కొత్త పాఠం' నవలకు సాహో మాస పత్రిక ద్వారా పదివేల నగదు బహుమతి, 'ముగ్గురమ్మాయిల సవాల్' నవలకు తపస్వి మనోహరం పత్రిక వారు బహుమతి ఇచ్చి వారే ప్రింట్ కూడా చేసి ఇచ్చారు. 'ఇంటింటి రామాయణం' నవల మామ్స్ ప్రేస్సో వెబ్ సైట్‌లో బహుమతి పొందింది.

ఇప్పటికి వెబ్ సైట్‌లలో, వివిధ పత్రికలలో కలిపి దాదాపు మూడు వందలకు పైగా కథలు ప్రచురించ బడ్డాయి. దాదాపు యాభైకి పైగా కథలకు, కవితలకు బహుమతులు వచ్చాయి. తానాతో సహా ప్రముఖ సంస్థల నుండి యాభైకి పైగా పురస్కారాలు వచ్చాయి.

అలసట మర్చిపోతాను

ప్రస్తుతం నా రచనలపై కాకతీయ తెలుగు విశ్వ విద్యాలయంలో ఓ విద్యార్థి పీహెచ్‌డీ చేస్తున్నారు. చాలామంది నా కథలు చదివి 'మీరు రాసిన కథ చదువుతుంటే నా కథలాగే ఉంది', 'మీ కథ చూసి మా ఆలోచన మార్చుకున్నాం' అంటూ అప్పుడప్పుడు ఫోన్లు చేసి చెబుతుంటారు. దాంతో నా అలసట మొత్తం ఇట్టే ఎగిరిపోతుంది. ఓ రచయిత్రిగా ఇంతకంటే ఏం కావాలి.



కుటుంబ సహకారంతో...

'పాదాలకు తడి అంటకుండా సముద్రాన్ని దాటవచ్చు నేమోగాని, కంట నీరు ఒలకకుండా ఏ విజయమూ సాధించలేం' అన్నది జగమెరిగిన సత్యం. అలా నేను కూడా ఉద్యోగిగా, రచయిత్రిగా, గృహిణిగా పని ఒత్తిడిని ఎదుర్కొంటూనే ఉన్నాను. అయితే కుటుంబం సహకారంతో అన్నింటినీ సమన్వయం చేసుకోగలుగుతున్నాను. అందులో నా భర్త సహకారం ఎప్పుడూ ఉంటుంది. అలాగే మా పిల్లలు కూడా నన్నెంతో అర్థం చేసుకుంటారు. ఏ సమయంలోనైనా నా కథలు, కవితలు టైప్ చేయడంలో, పోటీలకు పంపడంలో నాకు సహకరిస్తారు. వాళ్ళెంత బిజీగా ఉన్నా నా పనికి ప్రాధాన్యం ఇస్తారు. సాంకేతికంగా పిల్లలు చాలా సహాయపడతారు. అంతే కాక మా అక్కా, చెల్లెళ్ళ ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది. మరీ ముఖ్యంగా మా చిన్నక్క కుటుంబ సహకారం మరువలేనిది.

– సలీమ

ముందే గుర్తించండిలా..

హార్మోన్ ఇన్‌బాలెన్స్... ఈ రోజుల్లో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. పురుషులతో పోలిస్తే మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఎక్కువగా ఉంటుంది. చాలామంది మహిళలు ఆ విషయాన్ని గుర్తించరు. సమస్యలు తీవ్రమై, డాక్టర్ దగ్గరకు వెళ్లాక గానీ కళ్లు తెరవరు. అలా కాకుండా ముందే గుర్తించగలిగితే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అసలు హార్మోనల్ ఇన్‌బాలెన్స్ ఉందని ఎలా కనిపెట్టాలో తెలుసుకుందాం...

- హార్మోన్లు సరిగ్గా పని చేయకపోతే మెదడు మీద ఆ ప్రభావం పడుతుంది. ఆలోచనల్లో గందరగోళం, మతి మరుపు వంటి ఇబ్బందులు వస్తే ఒకసారి పరీక్ష చేయించుకోవడం మంచిది.
- పీరియడ్స్ సమయంలో అంతకు ముందు లేని విధంగా కడుపునొప్పి, వికారం కనిపిస్తుంటే హార్మోన్ల పని తీరులో తేడా వచ్చినట్టే.
- ప్రతి నెలా పీరియడ్స్ ఒకటి రెండు రోజులు ఇటు అటుగా వస్తే సమస్య లేదు. కానీ ఎక్కువ రోజులు, వారాల వ్యవధి వస్తున్నా, అసలు రాకున్నా ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ హార్మోన్ల అసమతుల్యత ఏర్పడినట్టే. దీన్ని నిర్లక్ష్యం చేస్తే పీసీఓడీ సమస్య తలెత్తుతుంది.
- డిప్రెషన్, ఊరికే మూడ్ మారిపోవడం వంటివి కూడా ఈస్ట్రోజన్ హార్మోన్ అసమతుల్యత వల్ల జరగ వచ్చు. మెదడులో విడుదలయ్యే సెరెటోనిన్, డోప మైన్ లాంటి హార్మోన్లను ఈస్ట్రోజన్ ప్రభావితం చేయడం వల్ల ఈ సమస్యలు వస్తాయి.



- నిద్ర పట్టక పోవడం హార్మోనల్ ఇన్ బాలెన్స్ సూచనే.
- మొటిమలు అందానికి సంబంధించిన సమస్య అనుకుంటారు చాలా మంది. కానీ హార్మోన్ల అసమతుల్యతకీ మొటిమలకూ సంబంధం ఉంది. మొటిమలు వచ్చి ఎంతకీ తగ్గడం లేదంటే హార్మోన్ల సమస్య ఉందని అర్థం.
- ఉన్నట్టుండి బరువు పెరిగిపోవడం, హఠాత్తుగా సన్నబడిపోవడం వంటివి ఏర్పడుతుంటే థైరాయిడ్ పరీక్ష చేయించుకోవడం మంచిది.
- హార్మోనల్ ఇన్‌బాలెన్స్ కారణంగా యోని పొడి బారడం, బ్రెస్ట్ టిష్యూస్ పలచబడటం లేదా మందంగా అవడం వంటివి కూడా జరుగుతాయి. సిస్టులు, గడ్డలు ఏర్పడతాయి.

వీటిలో ఏ లక్షణాలు కనిపించినా ఓసారి డాక్టర్‌ని కలవండి. హార్మోన్ టెస్ట్ చేయించుకుని సమస్య తీవ్రం కాకముందే బయటపడండి..

పబ్లిసిటీ వద్దు.. భద్రతకు ప్రాధాన్యతనివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

ఘటన నేపథ్యంలో ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. రైల్వేలో అనేక అంశాలు ఏండ్లుగా విస్మరించబడుతున్నాయనీ, ఈ కారణంతోనే ప్రమాదాలు చేసుకుంటున్నాయని అన్నారు. దేశంలో రైల్వేలు సురక్షితంగా లేవని అన్నారు. రైల్వేలో గ్యాంగ్‌మెన్‌ది కీలక స్థానమనీ, వారిపై పని భారం రెట్టింపు కావటం వలన వారిలో సామర్థ్యం తగ్గుతున్నదని చెప్పారు. సిగ్నల్ వ్యవస్థ కూడా సుదీర్ఘ కాలంగా ప్రశ్నార్థకంగానే ఉన్నదని తెలిపారు. రైల్వే శాఖ నియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీ రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ సమస్యను, సిగ్నలింగ్ వ్యవస్థను తక్షణమే పరిష్కరించాలని తన నివేదికలో హెచ్చరికలు చేసిందని, అయితే అలా జరగలేదని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా 2022 బడ్జెట్ కేటాయింపుల్లో ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపుల్లో 14 శాతం కోత విధించారన్నారు. బడ్జెట్ కేటాయింపులు పెంచామని చెబుతున్న ప్రకటనలపై ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. "రైల్వే భద్రతకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన కంటే పబ్లిసిటీ కోసం ప్రారంభించే రైళ్ల మీద ఎంత ఖర్చు చేస్తున్నారు? ఎన్ని రైళ్లను ప్రారంభిస్తే అంత ఖర్చు చేయాల్సి వస్తున్నది. దానికి బదులు బడ్జెట్‌ను పెంచాలి. బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు ఎటు పోతున్నదనేదే ప్రశ్న" అని ఆయన అన్నారు. ఇప్పటికే దేశంలో శతాబ్ది, రాజధాని వంటి హైస్పీడ్ రైళ్లున్నాయని వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఉటంకిస్తూ ఆయన తెలిపారు. దశాబ్దాలుగా రైల్వే ట్రాక్‌ల మనుగడ ప్రశ్నార్థకంగా ఉన్నదనీ, బుల్లెట్ రైళ్ల లోడ్‌ను, స్పీడ్‌ను అవి భరించగలవా? అని అన్నారు. రైల్వేలో 3.12 లక్షల పోస్టులు ఖాళీగానే ఉన్నాయని తెలిపారు. సమగ్ర విచారణలోనే ఒడిశా ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయన్నారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వ్ కంపార్ట్‌మెంట్‌లో జనాలు కిక్కిరిసిపోయి ఉన్న దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయని తెలిపారు. రిజర్వ్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణించిన ఇతరుల వివరాలు ఎలా తెలుస్తాయని ఆయన అన్నారు. "ధనిక, పేద అందరూ ఒకే రైలులో ప్రయాణిస్తారు. అయితే, పేదలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను తొలగిస్తూ.. వారు భరించలేనటువంటి హైస్పీడ్ ట్రైన్ల పైనే దృష్టి పెడుతున్నారు. ఇలా భారత రైల్వేలోనూ ఇద్దరు భారతీయులను తయారు చేస్తున్నారు" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "భారతీయ రైల్వే అనేది కోట్లాది మందికి ముఖ్యంగా పాలు, కూరగాయలు అమ్ముకునేటువంటి కార్మిక జీవులకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. అయితే, వారిని పట్టించుకోకపోవటం కారణంగానే రిజర్వ్ బెర్తుల్లో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పబ్లిసిటీ కోసం ప్రారంభించే రైళ్లను సంపన్నులు మాత్రమే ఉపయోగించుకోగలుగుతారనీ, వీటి మీద దృష్టిని సారించటం కంటే సాధారణ ప్రయాణికులకు వసతులు కల్పించటంపై దృష్టి సారించాలి" అని తెలిపారు.

ఒడిశా ఘటనలో మృతదేహాల గుర్తింపు విషయం అమానవీయంగా ఉన్నదన్నారు. ఒడిశా ప్రమాదంలో సహాయ చర్యలు ప్రభుత్వానికి ప్రాధాన్యతగా ఉండాలనీ, క్షతగాత్రులకు సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలని చెప్పారు. భారతీయ రైల్వేను ప్రయివేటీకరణ చేయడం లేదన్న ప్రభుత్వ ప్రకటనలు గిమ్మిక్కనీ, రైల్వేకు ఉన్న అనేక భూములను ప్రయివేటు వ్యక్తులకు అమ్మడం, లీజుకివ్వటం జరుగుతున్నదని అన్నారు. ప్రభుత్వం పబ్లిసిటీ మీద కాకుండా రైల్వే భద్రతకే ప్రాధాన్యతనిస్తే అనేక అంశాల్లో మెరుగుదల కనిపిస్తుందన్నారు. సమస్యల పట్ల అధ్యయనం జరగనంత వరకు తాజా ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరగదని తెలిపారు.

రేషన్ డీలర్లతో చర్చలు సఫలం.. సమ్మె విరమణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమ్మె బాట పట్టిన రేషన్ డీలర్ల సంఘాల నాయకులతో పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. మంగళవారం హైదరాబాద్లోని సచివాలయంలో రేషన్ డీలర్ల జేఏసీ ఛైర్మన్ నాయికోటి రాజు ఇతర నేతలతో డిమాండ్లపై చర్చించారు. చర్చల అనంతరం తాము సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించారు. కమిషన్ పెంపు ప్రతిపాదనను సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్తానంటూ మంత్రి ఇచ్చిన హామీ పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్చల్లో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ బాలమాయాదేవి, జాయింట్ కమిషనర్ ఉషారాణి, ఇతర ఉన్నతాధికారులు, రేషన్ డీలర్ల జేఏసీ చైర్మెన్ నాయికోటి రాజు, కన్వీనర్ రవీందర్, కో కన్వీనర్ మల్లిఖార్జున్ గౌడ్, గౌరవాధ్యక్షులు అనంతయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పుస్తె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నయా ఫాసిస్టు మోడీ



(మొదటిపేజీ తరువాయి)

వారి కుట్రగా ఉందన్నారు. దేశంలో సాగు విస్తీర్ణంతోపాటు ఉత్పాదకత పెరిగింది కానీ, పెట్టుబడిదారీ విధానానికి అను కూలంగా మారలేదన్నారు. అందుకనే వ్యవ సాయంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమ య్యారని చెప్పారు. వలసదేశాల్లో తమకు అనుకూలమైన పంటలు సాగు చేసేలా ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. నాడు భూమిపై పన్నులే కాకుండా పంటలపై కూడా పన్నులేశారన్నారు. పంటలు పండకపోయినా పన్నులు కట్టాల్సి వచ్చేదన్నారు. పన్నుల కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పులు తీర్చకపోతే భూములను స్వాధీనం చేసుకునేవారని చెప్పారు. భయంకరమైన కరువులొచ్చి లక్షల మంది మరణించినప్పటికీ నాటి పాలకులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆహార భద్రతకు పాలకులు ప్రాధాన్యత ఇచ్చారనీ, అందుకు కావాల్సిన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. దేశ ప్రజల అవసరాలు తీర్చుకుంటూనే విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నాయన్నారు. ఈ క్రమంలో నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాయని చెప్పారు. ఈ నేపథ్యంలో నేడు భిన్నమైన పద్ధతులతో పేద దేశాలను దోచుకునేందుకు సామ్రాజ్యవాదులు ఉదారవాద విధానాలను ప్రారంభించారని విమర్శించారు. వేతనాలు కత్తిరించడం, వడ్డీ రేట్లు పెంచడం, సబ్సిడీలు తగ్గించడం, అంతర్జాతీయ మారకం రేటులో మార్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి చర్యలతో కృత్రిమ పరిస్థితులు సృష్టించి పెట్టుబడిదారులు లబ్ధిపొందుతున్నారని చెప్పారు.

వ్యవసాయరంగ నిపుణులు డాక్టర్ అల్దాప్ జానయ్య మాట్లాడుతూ ఆహార భద్రత కల్పించడానికి గత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. నేటి ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని చెప్పారు. ప్రతి ఏటా వ్యవసాయానికి 30శాతం బడ్జెట్ తగ్గించుకుంటూ వస్తున్నారని విమర్శించారు. వ్యవసాయంలోకి కార్పొరేట్ శక్తులు రాకుండా ఉద్యమించాలని రైతు సంఘాల నేతలకు సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ, వానాకాలం, యాసంగి పంటల ప్రణాళికలను ముందుగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, పి జంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, అరిబండి ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ అరిబండి మనోహర్, డాక్టర్ అరిబండి అనిల్, అమర్‌నాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం రెట్టింపేమైంది?

(మొదటిపేజీ తరువాయి)

రంగంలో సంక్షోభ ఫలితంగా దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా (2014- 23) లక్ష మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులే కాకుండా కూలీలు, నిరుద్యోగ యువకులు ఉపాధి కరువై చనిపోయారని గుర్తు చేశారు. పల్లెల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందాలతో శ్రీలంక తీవ్రమైన వ్యవసాయ సంక్షోభంలోకి పోయిన విషాయన్ని గుర్తు చేశారు. వ్యవసాయ విధానంలో బీజేపీకి, కాంగ్రెస్ పెద్ద తేడా లేదన్నారు. వ్యవసాయంలో ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ఆదాయం మాత్రం తక్కువగా వస్తున్నదని చెప్పారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోతే వారిదే పెత్తనం అవుతుందన్నారు.

హర్యానాలో రైతన్న ఆగ్రహం

కురుక్షేత్ర : హర్యానా అన్నదాత ఆందోళన బాట పట్టారు. బీజేపీ సర్కార్ కు వ్యతిరేకంగా ఉద్యమించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ మండుటెండల్లో రహదారిపై భారీ సంఖ్యలో బైటాయించారు. మంగళవారం ఉదయం కురుక్షేత్ర జిల్లాలోని షాహాబాద్ సమీపంలో ఢిల్లీ - చండీగఢ్ జాతీయ రహదారి 44ను దిగ్బంధించారు. ఇటీవల పొద్దుతిరుగుడు విత్తనాలను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి కొనుగోలు చేయలేమని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాల వర్షాలతో రైతులు భారీగా పంట నష్టాన్ని ఎదుర్కొన్నారు. నష్టాలతో కుదేలైన రైతులకు హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ నిర్ణయం మరింత ఆగ్రహానికి గురిచేసింది. మే 31 నష్టపరిహారం కింద 67,758 మంది రైతుల ఖాతాల్లో రూ.181 కోట్లు జమ చేసినట్టు ట్విటర్‌లో ప్రకటించారు. రైతు సోదరులకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకున్నానని ట్వీట్ చేశారు. అయితే కేవలం నష్టపరిహారం అందించడంతో పంట నష్టం పూడ్చలేమని, విత్తనాలను ఎంఎస్‌పీకి ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

తెలంగాణ నర్సులకు ప్రతిష్టాత్మక అవార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి చెందిన పలువురు నర్సులు 'నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్ అవార్డు -2023'ను అందుకున్నారు. ది నేషనల్ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ది న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ కర్నాటక సంయుక్తాధ్వర్యంలో బెంగుళూరులో నిర్వహించిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పురస్కారాలను అందజేశారు. బాన్సువాడ ఏరియా హాస్పిటల్ హెడ్ నర్స్ ఆరోగ్య జ్యోతి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాల స్టాఫ్ నర్సు కట్కూరి రాణి, నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఏరియా వైద్యశాల స్టాఫ్ నర్స్ ఉపత్ ఉన్నీసా, కేర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ కల్నల్ సంజుల వర్మ, హైదరాబాద్ సెయింట్ థెరిసా హాస్పిటల్ సిస్టర్ సరిత మేరీ పురస్కారాలు అందుకున్నవారిలో ఉన్నారు. వ్యక్తిగతంగా చేసిన సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా నర్సులను అవార్డులకు ఎంపికైనట్టు నిర్వాహకులు తెలిపారు.

రూ.లక్ష ఆర్థిక సాయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ చేతివృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయంకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా మంచిర్యాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించబోనున్నామని తెలిపారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సంబంధిత వెబ్‌సైట్‌ను మంత్రి ప్రారంభించారు. మంగళవారం నుంచి ఈ నెల 20వరకు https://tsobmmsbc.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫొటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రం తదితర వివరాలతో సరళంగా అప్లికేషన్ ఫారాన్ని రూపొందించామని తెలిపారు. ధరఖాస్తులను జిల్లా యంత్రాంగం పరిశీలన తర్వాత లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. చేతివృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపి, వారికి ఆర్థిక భరోసాను అందించడంతో పాటు గౌరవప్రదమైన జీవనం కొనసాగించేందుకు ఈ సహాయం తోడ్పడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వారి జీవితాల్లో ఆర్థిక స్వావలంబనకు అవకాశం ఏర్పడుతుందన్నారు. లబ్దిదారులు వృత్తి పనిముట్లు, ముడిసరుకు కొనడానికి ఈ నిధులు ఉపయోగపడుతాయనీ, దీని ద్వారా లబ్దిదారులు ఆర్థిక స్వావలంబన సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ కార్పోరేషన్ ఎండీ మల్లయ్య భట్టు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో 'స్మార్ట్' కాపీయింగ్

- హైదరాబాద్‌లో పట్టుబడిన నలుగురు విద్యార్థులు

నవతెలంగాణ-కంటోన్మెంట్, హయత్‌నగర్

ఐఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో 'స్మార్ట్' కాపీయింగ్ చోటు చేసుకుంది. టీఎస్‌పీఎస్‌సీలో జరిగిన పేపర్ లీకేజీ వ్యవహారం ఇంకా మరువక ముందే నలుగురు యువకులు వాట్సాప్ గ్రూప్ పెట్టి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో స్మార్ట్ కాపీయింగ్‌కు పాల్పడటం హైదరాబాద్‌లో సంచలనం రేపింది. ఆదివారం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నలుగురు యువకులపై కేసులు నమోదు చేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మార్కెట్ పోలీసులు, ఎల్బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దేశవ్యాప్తంగా ఆదివారం జేఈఈ అడ్వాన్స్ పరీక్షలు జరిగాయి. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. అయితే మాదాపూర్ నారాయణ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. చాకచక్యంగా తమ స్మార్ట్ ఫోన్లతో ఒకరు నాచారం, మరొకరు ఎల్‌బీనగర్, మిగిలిన ఇద్దరు మౌలాలీ, సికింద్రాబాద్‌లోని పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించారు. కడప జిల్లాకు చెందిన చింతపల్లి చైతన్య కృష్ణ సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని ఎస్‌వీఐటీ కాలేజీలో పరీక్ష రాశాడు. గణితం, రసాయన శాస్త్రానికి సంబంధించిన సమాధానాలను స్క్రీన్ షాట్ తీసి వాట్సాప్ గ్రూప్‌లో స్నేహితులకు పోస్ట్ చేశాడు. ఎల్బీనగర్, మల్లాపూర్, మౌలాలి కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్న మిగతా విద్యార్థులు ఆ సమాధానాలను కాపీ చేశారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ పరీక్షా కేంద్రంలో అనుమానం కలిగిన ఇన్విజిలేటర్.. చైతన్య కృష్ణను పట్టుకుని, ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో విద్యార్థిని తనిఖీ చేయగా ఇన్విజిలేటర్, అబ్జార్వర్లు అతని వద్ద నుంచి స్మార్ట్‌ఫోన్ లభించింది. దాంతో మార్కెట్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విద్యార్థిని అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఎల్బీనగర్‌లో సైతం విద్యార్థిని అరెస్టు చేసిన పోలీసులు, వారిచ్చిన సమాచారంతో మిగతా విద్యార్థులను అరెస్టు చేశారు. విద్యార్థులపై వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసునమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.



'పార్కుల అభివృద్ధికి కృషి చేయాలి'



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి కృషి చేయాలని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ, హార్టికల్చర్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ డివిజన్‌లోని నార్త్ కళ్యాణ్ పురి, బాలాజీ ఎంక్లేవ్, విసాతత్ ఎంక్లేవ్, అజ్మత్ నగర్ తదితర పార్కులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్త్ కళ్యాణ పురి పార్కులో పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని అంకుశ పూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ బత్తుల కృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు పిట్టల రాజు, కోఆప్షన్ సభ్యుడు మేడపైన రాజు ముదిరాజ్, బత్తుల జంగయ్య, తిరందాస్ సాయిలు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో ప్రాణాలు అర్పించారని, అందుకే వారి త్యాగాల చిహ్నమే ఈ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అని తెలిపారు.

కేంద్రం తప్పిదం వల్లే మారణహోమం



- రైలు ప్రమాద మృతులకు రూ.కోటి ఎక్స్ గ్రేషియో చెల్లించాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్. సబిత

నవతెలంగాణ-ఘట్కేసర్

కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పిదాల వలనే ఒడిశా రైల్వే ప్రమాదంలో మారణహోమం సంభవించిందని..ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్యలే అని సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత ఆరోపించారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలోమంగళవారం రైల్వే మృతులకు క్రొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ రైల్వేలో 3లక్షల పోస్టులు భర్తీ చేయకుండా, దేశ ప్రజలకు తెలియకుండా కేవలం ప్రధాని మోడీ వందే భారత్ రైళ్లు ప్రారంభిస్తూ ప్రగల్భాలు పాలుకుతున్నారని విమర్శించారు. కానీ అందులో పోస్టులు భర్తీ చేయకపోవడం, నూతన టెక్నాలజీ వాడకపోవడం వలన ఉన్న కార్మికులపై పని భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణం వలనే ఈ ప్రమాదం జరిగిందన్నారు.

ఈ మారణహోమంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అంతేకాదు మృతులకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం మృతులకు సీపీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు కె. అలివేలు, గ్రామ శాఖ కార్యదర్శి, బీహార్ సునీత, కె. అరుణ, ఎం. రాజేశ్వరి, జి.పుష్ప, బి.స్వరూప, ఎం. వెంకటమ్మ, కె. రత్నమ్మ బి. జ్యోతి, కె. జయ, చైత్ర, బి. ప్రగతి, తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవాల పట్ల ప్రేమతో ఉందాం



- వీధి కుక్కలను దత్తత తీసుకుందాం
- జంతు ప్రేమికుల నుండి విశేష స్పందన
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

మూగ జీవాల పట్ల మనం ప్రేమతో ఉండాలని..అప్పుడే వాటి నుండి ఎలాంటి ప్రమాదం పొంచి ఉండదని నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం వీధి కుక్కలను దత్తత తీసుకున్న వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. సుమారు 150 మంది జంతు ప్రేమికులు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. ఇండ్లల్లో ఉదయం, సాయంత్రం మిగిలిన ఆహార పదార్థాలను వీధిల్లోని కుక్కలకు వేస్తే.. ఆ జంతువులు మనతో స్నేహపూర్వకంగా మెలుగుతాయన్నారు.

వీధి కుక్కలను సంరక్షించాల్సిన బాధ్యత మనది అని మేయర్ అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా పీర్జాదిగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో ఇప్పటి వరకు సుమారు 5,600 కుక్కలకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు జరిగాయన్నారు. మరో 1,200 కుక్కలకు ఓ ఏడాదిలో ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. అయితే పీర్జాదిగూడ కార్పొరేషన్‌కు సరిహద్దులో చెంగిచెర్ల స్లాటర్ హౌజ్ ఉండటం వలన ఇతర ప్రాంతాల నుంచి సుమారు 10శాతం కుక్కలను వలస వస్తున్నాయని తెలిపారు.

స్కూల్, కాలేజీలకు వెళ్లి కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, కుక్కలు ఫ్రెండ్లీ యానిమల్ అని చెబుతూ..జాతి కుక్కలకు బదులుగా వీధి కుక్కలను దత్తత తీసుకోని పెంచేవిధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం వీధి కుక్కలను దత్తత తీసుకున్న వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేడ్చల్ జిల్లా జంతు సంరక్షణ మండలి సభ్యురాలు ప్రవల్లిక, అనిమల్ వెల్ఫేర్ సోసైటీ సభ్యులు డా. కర్నాటి శ్రీనివాసులు, జంతు ప్రేమికులు తదితరులు పాల్గొనారు.

ఘనంగా వెంకట్ గుప్త జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, బోడుప్పల్ అర్యవైశ్య సంఘం అధ్యక్షులు మెడిశెట్టి వెంకట్ గుప్త జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి వెంకట్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి.. సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణిగౌడ్, వరిగంటి ఆంజనేయులు, సి.హరివర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశ్రామిక దిగ్గజాల చూపు తెలంగాణ వైపు

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ వనస్థలిపురం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేండ్లలో పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించాం. పరిశ్రమలకు అనుమతులిచ్చే విషయంలో సరళీకరణ విధానాలను అవలంబించి.. టీఎస్ ఐపాస్‌ను ఏర్పాటు చేయడంతో ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాల చూపు తెలంగాణపై పడిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆటో నగర్ నందు రంగారెడ్డి జిల్లా ఇండస్ట్రీయల్ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని...వాటి త్వరలోనే పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశ్రామిక వేత్తలకు అన్ని సౌకర్యాలను కల్పించిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ (టీఎస్ఐఐసీ) ముందుందని హర్షం వ్యక్తం చేశారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామిక దిగ్గజ సంస్థల యజమానులను కలుసుకొని తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారని చెప్పారు. దీంతో పరిశ్రమల స్థాపనతో పాటు తెలంగాణలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, మాన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒరుగంటి వెంకటేష్, సీనియర్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు ముద్ద కళ్యాణ్, పలు డివిజన్ల అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, లింగాల రాహుల్ గౌడ్, రాజిరెడ్డి, టంగుటూరి నాగరాజు, చీర శ్రీనివాస్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు మదన్ మోహన్, విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్ బాబు, శేషు, ఉస్మాన్ పాష, ఆంజనేయులు, కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

- బీజేపీ ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడలో కాలనీ వాసులు, స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, శంకర్‌లతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రధాని మోడీ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే...అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పలు కాలనీల ప్రజలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు



నవతెలంగాణ- ఉప్పల్

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ రాజు సూచించారు. ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ హెూమియోపతి వైద్య కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్టాప్ లైన్, ట్రిపుల్ రైడింగ్, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులు వెళ్లినప్పుడు వాహనదారులు తమ వాహనాలను ఆపాలని సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత అతివేగంతో వాహనాలు నడుపుతూ ఇతరులను ప్రమాదాలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 500 మంది సిబ్బంది, విద్యార్థులతో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. 18 ఏళ్లు నిండిన యువకులు డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనాలు నడపాలని సూచించారు. వాహనాలకు ఫిట్‌నెస్, బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

'తెలంగాణలో తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుంది'



నవతెలంగాణ-చైతన్యపురి

కర్నాటకలో అనుసరించిన విధానాలను తెలంగాణలో కూడా అనుసరిస్తే..తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలో 'రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్' పై నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సూచనల మేరకు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం డివిజన్‌లోని డిగ్రీ, జూని యర్ కళాశాల్లోని విద్యార్థులకు, యువతీ యువకులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాంపి టీషన్ పై అవగాహన కల్పించి..క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మేనిఫెస్టోలో ఉన్న విధంగా నిరు ద్యోగ భృతిని టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంత వరకూ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్, రమేష్, పెద్దవూర సైదులు, శ్రీకాంత్ రెడ్డి, పగడాల శ్రీశైలం, శ్రీధర్, కళ్యాణ్, శ్రావణ్, నగేష్, జెల్లా జగన్నాథం, మనీదీప్, సంతోష్, ప్రభు, విజయ్, మణికంఠ, అసిఫ్, మహేష్, పింట్, అనిల్, బాలు, శ్రీను, విప్లవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి'



నవతెలంగాణ-ఉప్పల్

భారతీయ జనతా పార్టీ తొమ్మిదేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్రం ఆధ్వర్యంలో 'జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ కోరారు. మంగళవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో మండల, శక్తి కేంద్రాల్లో, పోలింగ్ బూత్ స్థాయిల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు మహంకాళి లక్ష్మణ్, నియోజకవర్గ మోర్చా కన్వీనర్లు రావుల బాలకృష్ణ గౌడ్, రేవల్లి రాజు, తాళ్ల లింగం, రమేష్ నాయక్, అన్సారీ పాల్గొన్నారు.

అబద్ధాల రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి



- ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఈ అబద్ధాల రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుల మతాలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. ఘట్కేసర్ మండల్ అవుషాపూర్ గ్రామంలో స్టార్ ఫంక్షన్ హాల్లో వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తెలంగాణ అమరవీరులు, ఉద్యమకారులను స్మరించుకొని, బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఈటల రాజేందర్, పాశం యాదగిరిలు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మూడు తరాల ఉద్యమం. పాటతో చైతన్యాన్ని నింపిన బెల్లి లలిత లాంటి వారు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు.శ్రీకాంతాచారీ, సిరిపురం యాదయ్యలు మంటల్లో కాలిపోతూ జై తెలంగాణ అనే నినాదాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం త్యాగాల పునాదుల మీద ఏర్పడిందని వివరించారు. సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో చెప్పిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. బియ్యం డీలర్లు మూడు రోజులుగా సమ్మె చేస్తుంటే..కనీసం వారితో మాట్లాడే ప్రయత్నం ఎవరూ చేయడం లేదన్నారు.

సీఎం కేసీఆర్ వచ్చి ఫ్యూడల్, నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. యాభై ఏళ్ల కిందట ఇచ్చిన భూములను రాష్ట్ర ప్రభుత్వం లాక్కొంటుందని ఆరోపించారు. దళితబంధు హుజూరాబాద్ మినహా.. రాష్ట్రంలో 20 వేల కుటుంబాలకు మాత్రమే ఇచ్చారన్నారు. రూ. రెండు లక్షల కోట్లు ఇస్తామని చెప్పి.. ఇప్పటి వరకు ఇచ్చింది రూ. 2 వేల కోట్లు మాత్రమే అని చెప్పారు. నిత్యం అబద్ధాలు చెప్పడం కేసీఆర్‌కు అలవాటైపోయిందన్నారు. ఈ అబద్ధాల ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఇన్నయ్య, నందిని, నిర్మల, అరుణ, ఔషపూర్ గ్రామ సర్పంచ్ యూనియన్ కావేరి మచందర్ రెడ్డి, పిట్టల శ్రీశైలం, ఉదారి శివకుమార్, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, పోచారం కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నర్రి శ్రీశైలం, మహేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీలోని మునగనూర్‌లో మంగళవారం బస్తీ దవాఖాన, మహిళా భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు బస్తీ దవాఖానాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్లు అనురాధ, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ హరిత, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, సంగీత మోహన్ గుప్తా కవితా శేఖర్ గౌడ్, కమిషనర్ సాబే ర్ అలీ, గడ్డి అన్నారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కందాడ ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ ధరణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు సీఎం సహాయ నిధి వరం'

నవతెలంగాణ - బడంగ్ పేట్

సీఎం సహాయ నిధి పేదలకు వరమని కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 24వ డివిజన్ అల్మాస్ గూడ వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న భరత్ కి యాక్సిడెంట్ అయ్యి నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన భారత్‌కు ఆపరేషన్ నిమిత్తం మంజూరైన లక్ష రూపాయల చెక్కును మంత్రి సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి'



నవతెలంగాణ-చైతన్యపురి

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, సమాజంలోని పేదలను, అనాథలను ఆదుకునేందుకు ముందుకు రావాలని వాసవీ అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్, ఎల్ఐసిహెచ్ కనెక్ట్ సుప్రీం అధ్యక్షుడు మంచుకొండ సురేందర్ గుప్తా అన్నారు. పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా జన్మదినం సందర్భంగా మంగళవారం చౌటుప్పల్‌లోని సాయి యాదాద్రి ఓల్డ్ ఏజ్ హెూం, ఇబ్రహీంపట్నంలోని మాతృపిత ఓల్డ్ ఏజ్ హెూంలో వాసవీ అన్నపూర్ణ ఎడ్యుకేషన్ ట్రస్ట్, అష్టలక్ష్మి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బట్టలు, పండ్లు, కూరగాయలు ఇతర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ రమేష్ గుప్తా, రాము, నాగేంద్రయ్య, ఇమ్మడి జ్యువెలర్స్ అధినేత ఇమ్మడి రమేష్, తెరేటపల్లి శ్రీనివాస్, నల్లపాటి బసంత్, మంచుకొండ అనిల్, రామారావు, రామ్మూర్తి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచరులను అరెస్ట్ చేయాలి



- కాంగ్రెస్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్‌ను మంగళవాకం కమిషనర్ కార్యాలయంలో వారు కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమిషనర్‌తో మాట్లాడారు. ఎల్బీనగర్‌లోని ఎంఈరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో లింగోజిగూడ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్‌లపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచరులు దాడి చేశారని ఆరోపించారు. వెంటనే దాడికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయాలని కమిషనర్‌ను కోరారు. సొంత పార్టీ నాయకుల, ప్రతిపక్ష నాయకులపై ఎమ్మెల్యే వర్గీయులు దాడులకు పాల్పడుతున్నారని కమిషనర్‌కు వివరించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా వారి ఆగడాలు మాత్రం ఆగడం లేదని వాపోయారు. ఇప్పటికైనా వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని కమిషనర్‌ను కోరారు.

ఏసీపీకి ఫిర్యాదు చేశాం..

డీసీపీ ఆఫీసులో ఫిర్యాదు ఇద్దామని వెళ్తే..డీసీపీ అందుబాటులో లేని కారణంగా ఏసీపీ శ్రీధర్ రెడ్డి ఫిర్యాదు తీసుకున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. అంతేకాదు ఫిర్యాదు ఇస్తున్న దృశ్యాలను ఫోటోలు తీసుకోవద్దని, మీడియాలో ప్రచురించొద్దని అన్నారని చెప్పారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విచారణ చేసి త్వరలోనే దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్ రెడ్డి, రజితా పరమేశ్వర్ రెడ్డి, విజయా రెడ్డి, మిద్దెల జితేందర్, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గల్లీల్లో ట్రాఫిక్ జామ్..



ఎల్బీనగర్ పరిధిలో సాయంత్రం దాటితే చాలు నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. దానికి తోడు రోడ్లపై నిర్వహించే వారాంతపు సంతల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతున్నా.. అటువైపు ట్రాఫిక్ పోలీసులు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ముందస్తుగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్

శ్రీశైలం ప్రధాన రోడ్డుపై మురుగు



చంద్రయాన్ గుట్ట నియోజకవర్గం చౌరస్తా డివిజన్ పరిధిలోని శ్రీశైలం అచ్చంపేట కల్వకుర్తి బస్ స్టాప్ ప్రధాన రహదారిపై మురుగు పారుతోంది. భూగర్భ డ్రయినేజీ పైపులైన్ లీకేజీ వలన మురుగు రోడ్డు పైకి చేరుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి



- జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ- ఘట్కేసర్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర సహాయక పర్యవేక్షణ బృందం పర్యటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మోడల్ హెచ్‌డబ్ల్యూసీలను పర్యవేక్షించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నోజిగూడలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పల్లె దవాఖాన (హెల్త్ వెల్నెస్ సెంటర్) ఆకస్మిక తనిఖీ చేశారు.తర్వాత రికార్డులను, సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలించారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆవరణలో ఔషధ మొక్కలను నాటడానికి ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. అనంతరం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించడంలో భాగంగా ది ఈట్ రైట్ టూల్‌కిట్ లో పొందుపర్చిన కేటలాగ్‌లను చూపించి.. కల్తీ ఆహారాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.

బస్తీ దవాఖాన ఏర్పాటు కోసం స్థల పరిశీలన

గాంధీనగర్‌లో ఏర్పాటు చేస్తాం : అధికారులు స్పష్టీకరణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డులోని న్యూ గాంధీనగర్ బస్తీ దావాఖాన ఏర్పాటు కోసం వైద్య బృందం అధికారులు మంగళవారం న్యూ గాంధీనగర్‌లో పర్యటించారు. స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు తేజపాల్ ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాటు చేయబోయే ఆస్పత్రిని ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం తేజ పాల్ అధికారులతో కలిసి స్థానికులతో మాట్లాడారు. త్వరలో దావాఖాన ఏర్పాటు కానుందని, చిన్న చిన్న సమస్య వల్ల ఏర్పాటు జాప్యం జరిగిందని, వారం రోజుల్లో ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. టిఆర్ఎస్ నాయకుడు తేజ్పాల్ ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో డాక్టర్.రుక్మరెడ్డి, తిరుమలగిరి, యుపిహెచ్ డాక్టర్ శ్వేత, రాణి, ఆశావర్కర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

సమస్యల పరిష్కారం కోసం డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పర్య టించారు. మంగళవారం కంటో న్మెంట్ నియోజకవర్గ మోండా డివి జన్‌లోని మారుతి వీధి..బండిమెట్ ప్రాంతాలలో ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు కార్పొరేటర్ దీపిక హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బి మేనేజర్ సంధ్యతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మురుగు కాలువ సమ స్యలను, ఇతర సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే బండిమెటలో కొనసాగుతున్న బండలు పరుస్తున్న పనులను ఆమె పరిశీలించారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జేలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ వ్యవస్థాపకులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం రెడ్ హిల్స్‌లోని మెహదీ నవాబ్ జాంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 750 రోగుల సహాయకులకు అన్నదానం ఏర్పాటు చేశారు.క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బు బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందే వారికి అన్నదాన చేయడం పట్ల తనకు చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తన తల్లిదండ్రుల పేరు మీద మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి.. ఆ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం, ఇతర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందుకు తన కుటుంబ సభ్యులకు, జిల్లా సభ్యులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.ఆర్.రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శంకర్, ఎం.ఎన్.జే.క్యాన్సర్ ఆస్పత్రి సభ్యులు శివ కుమార్, చంద్రశేఖర్, ఏపీఆర్వో మహమ్మద్ అబ్దుల్ వహీద్ ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు.

పగడ్బందీగా టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1

ప్రిలిమనరీ పరీక్షలను నిర్వహించాలి

- గ్రూప్1 పరీక్ష రాస్తున్న అభ్యర్థులు 49,660 పరీక్షా కేంద్రాలు 101
- జూన్ 11న ప్రిలిమినరీ పరీక్ష
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

టీఎస్‌పిఎస్సి గ్రూప్-1ప్రిలిమనరీ పరీక్షలను పగడ్బ ందీగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదన పు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని సమా వేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, సంబంధిత అధికారులతో కలిసి సమా వే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11 (ఆది వారం)న జరిగే గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 49,660 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాను న్నారు.101 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి నట్లు, పరీ క్షలను పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో ప్రభు త్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని విద్యుత్, తాగునీరు, తదితర సౌక ర్యాలు ఉండేల సరి చూసు కోవాలని, సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టు దిట్టమైన భద్రత చర్యలు తీసుకోవా లన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లకు అనుమతి లేద ని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, సూపరిం టెండెంట్,కృష్ణ, మండల తహసీ ల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికా రులు, జిల్లా అధికారులు, రాచకొండ, సైబారబాద్ పోలీస్ అధికా రు లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత పోరాటం సల్పించాలి



నవతెలంగాణ-కాప్రా

మత ఛాందస విధానాలను వ్యతిరేకిస్తూ, ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత పోరాటం సల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర అన్నారు. జూలై 8,9,10 తేదీలలో హైదరా బాద్ లో ఏఐవైఎఫ్ జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించనున్న ట్లు, ఈ వర్క్ షాప్‌కు సంబంధించిన గోడపత్రికను ఏఐవై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లో నిరు ద్యోగుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐ వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడ దారి పట్టిస్తున్నారని, ప్రస్తుతం మోడీ ఆర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యా ప్తి చేయడానికి నీచకుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. దేశ గతిని మార్చే యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యార న్నా రు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టే స్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. పోటీ పరీక్షల నిర్వహ ణలో ఘోరంగా విఫలమై నిరుద్యోగులను మోసం చేస్తున్న టీఎస్పీఎస్ సీబోర్డ్‌ను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ఏఐవైఎఫ్ మేడ్చ ల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సల్మాన్ బేగ్,టి.సత్య ప్రసాద్‌లు మాట్లాడుతూ ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని, నిరుద్యోగులకు జవాబుదారీతనంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈజాతీయ స్థాయి వర్క్ షాప్ కు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నా రని, మేధావులు, పార్లమెంట్ రాజ్యసభ ఎంపీలు పాల్గొనను న్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ జిల్లా సమితి సభ్యులు ఇమ్రాన్,హరీష్, క్రిష్, రాజ్ కుమార్, నరేష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం

మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు షకిలరెడ్డి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని టీడీపీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షకీలారెడ్డి తెలిపారు. ఉప్పల్ నియో జకవర్గం ఏఎస్‌రావు నగర్‌డివిజన్ కు చెందిన దూడల నిర్మ ల సాంబమూర్తి గౌడ్‌ను రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సంద ర్భంగా మంగళవారం కాప్రాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు షకిలరెడ్డి నిర్మలగౌడ్‌కు అభినందనలు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాం లోనే తెలంగాణ అభివృద్ధి సాధించిందని, మరింత అభివృద్ధి సాధించేందుకు టిడిపిని గెలిపించుకుందా మ న్నారు. టిడిపి బలోపేతానికి పార్టీ కార్యకర్తలు అందరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షు డు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నా య్నారు. తనపై నమ్మకం తో తనను రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పో లీట్ బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్, మహిళా విభా గం అధ్యక్షురాలు షకీలారెడ్డి, మల్కాజ్‌గిరి పార్ల మెంట్ అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, టీజీకే మూర్తిలకు నిర్మలగౌడ్ ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల సాంబ మూర్తి గౌడ్, నాయకులు సురేష్ సాగర్, నాగభైరవ సాం బశివరావు, శివానంద్, ఎంసీ మోహన్‌రావు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఉచిత ఆరోగ్య శిబిరా నికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్తూ ట్ ఎం.జార్జ్ ఫౌండేషన్ సౌజ న్యంతో మంగళవారం నాడు139 (ఈస్ట్ ఆనంద బాగ్) డివిజన్‌లోని శ్రీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ కిడ్నీ వ్యాధులు, గుండె వ్యాధులు, షుగర్ వ్యాధికి, బిపికి సంబంధించిన టెస్టులు ఉచితంగా నిర్వహి ంచనున్నట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. బుధవారం తాళ్లబస్తీ ప్రభు త్వ పాఠశాలలో ఉదయం 6:30 గంటల ప్రారంభమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఉమేష్ సింగ్, బి.కే.శ్రీనివాస్, బుచ్చిబాబు, సూర్య ప్రకాష్, వేణు, శ్యామ్‌రావు, శ్రీనివాస్ గౌడ్, సానాది శంకర్, వినోద్ యాదవ్, విట్టల్ ముదిరాజ్, ప్రభ పాల్గొన్నారు.

ఓటర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

కాప్రా సర్కిల్ ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ శంకర్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ శంకర్ ఆధ్వర్యంలో ఓటర్‌లిస్ట్‌లో చేరికలు, మార్పులు, తొలగింపుల గురించి అన్ని రాజకీయ పార్టీలతో, బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో కాప్రా సర్కిల్లో ఆరు డివిజ న్‌లకు కలిపి 2,88,989 ఓటర్లు ఉన్నారని, 221 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. వాటికి సంబంధించి 221 బిఎల్ వోలు ఉన్నారని వారిని సమన్వయం చేయడానికి 15 మం ది సూపర్‌వైజర్లు ఉన్నారని ఆ లిస్టును కూడా వివిధ పార్టీల వారికి అందజేశారు. అందరి సమన్వ యం తో, కాలనీ సం క్షేమ సంఘాలు అన్ని రాజకీయ పార్టీల సహకారంతో కొత్త ఓటర్‌ల నమోదు, తప్పులుంటే సరిదిద్దడం, అడ్రస్‌మార్పు లు, ఓటర్ బదిలీలు ఉంటే చేపట్టాలని, బిఎల్ వోలు తమ ప్రాంతాలలో ఓటర్ ప్రక్రియ విజయ వంతం చెయ్యాలని అలాగే మిగితా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మునిపల్ అధికారులు షానవాజ్, శ్రీనివాస్, సిబ్బంది అజీజ్, హెచ్ బి కాలనీ మల్లాపూర్ కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బి జె ఆర్ కాలనీ ప్రెసిడెంట్ యస్. ఎ. రహీమ్, టిడిపి నాయకులు శ్రీరాములు, శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు , పెంచల సురేం ద్రరావు, సీతారాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు రమేష్ యాదవ్, చిత్తారి, ప్రభాకర్ , సూపర్‌వైజరులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

బోర్డు సీఈవో మధుకర్ నాయక్ కలిసిన క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నె క్రిశాంక్ మంగళవారం మొదటిసారి కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధు కర్ నాయక్‌ను కలిశారు. జూ న్ 9న కంటోన్మెం ట్‌లోని మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరగనున్న జాబ్ మేళాకు కార్యక్రమానికి అతిథిగా రావాలని ఆహ్వా నించారు. అనంతరం క్రిశాంక్ కంటోన్మెంట్‌లోని పలు సమస్యలు వివిధ అంశా లుపై చర్చించారు. బస్తీ నిద్ర కార్యక్రమంలో ప్రజలు తెలిపిన అనేక సమస్యలు సీఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

కళా సాహిత్య కేంద్రం త్యాగరాయ గానసభ



నవతెలంగాణ-కల్చరల్

సంగీత నృత్య నాటక సాహిత్య కార్య క్రమాలకు కేంద్రంగా శ్రీ త్యాగరాయ గానసభ జంట నగరా లలోనే కాక దేశ వ్యాప్తంగా పేరు పొం దిందని ప్రముఖులు పేర్కొన్నా రు. శ్రీ త్యాగరాయ గానసభ 58వ వ్యవ స్థాప కదినోత్సవం గాన సభలోని కళా లలిత కళా వేదిక పై జరిగింది.ముఖ్య అతిథిగా ప్రముఖ జర్నలిస్ట్ హాస్య అవధాని శంకర నారాయణ పాల్గని మాట్లా డుతూ సాధారణంగా కళా వేదిక లు సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయాలు కానీ గాన సభ కళా ప్రదర్శనలకే కాకుండా సేవా కార్యక్రమాలు చేయటం విశేష మన్నారు. మరొక ముఖ్య అతిథి ఘంటసాల గాన సభ అధ్యక్షుడు డాక్టర్ కె.వీ.రావు మాట్లాడుతూ గాన సభ లో ప్రదర్శనలు ఇచ్చిన వారు ఎందరో దేశవిదేశాల్లో ఖ్యాతి పొందారని వివరించారు. అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల కృ షితో గాన సభ ఏర్పడిందని వివరించారు. శంకర్ ప్రసాద్, మంజుల తదితరులు పాల్గొన్నారు. మంజుల శిష్య బృందం త్యాగరాజ కీర్తనలు అలపించారు.



చర్లపల్లి డివి జన్ ఐజి కాలనీకి చెందిన యూసఫ్ కుమార్తెలు షేక్ సార, షేక్ సని యా, షేక్ అయిషా పైచదువుల కోసం బిఎల్ఆర్ ట్రస్టును సంప్రదించారు. బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కంటెస్టె డ్ కార్పొరేటర్, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్‌గౌడ్ రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశాం సు. మధు సూదన్, ఎంకిర్యల నరసింహ, సాయి గౌడ్ ,శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. -కాప్రా

సమస్యలపై సమరభేరి : రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ బస్తీ సమస్య లపై గడపగడపకి పాదయాత్రను సాయిబాబా నగర్, న్యూ ఇంద్రనగర్‌లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీసెల్ చైర్మెన్ పత్తికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పాదయాత్రకి ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలవేసి యాత్రను రాగిడి లక్ష్మారెడ్డి ప్రారం భించి డివిజన్‌లోని ప్రజల స్థానిక సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్న, అధ్వా నంగా మారిన రోడ్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని విచారం వ్యక్తం చేశారు. డ్రయినేజీ లీకేజీ కావ డంతో తాగునీరు కలుషితమవుతుందనీ, మరీ ముఖ్యంగా సాయిబాబా నగర్ న్యూ ఇంద్రనగర్‌లోని మంచినీటి సమస్య వల్ల ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. సాయిబాబా నగర్, న్యూ ఇంద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ఐదు సం వత్సరాల నుండి ఎవరికి కేటాయించకుండా నిరుపయోగ ంగా ఉంచి ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఎద్దేవా చేశారు. వెంటనే అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూములు కేటాయించాలని లేని యెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. స్థానిక కార్పొరేటర్ , స్థానిక ఎమ్మెల్యే మొద్దు నిద్ర పోతూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, సమస్యలపై స్థానిక జోనల్ స్థాయి అధికారులతో మాట్లాడి వెంటనే అధికారు ల ను పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, పెద్దిశ్రీని వాస్, కాసుల పోచ య్య గౌడ్, గోపాల్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగేటి సంజీవరెడ్డి, నెమలి అనిల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జిల్లా మైనారిటీస్ చైర్మెన్ అబ్దుల్ రషీద్ ఆశు పాల్గొన్నారు.

పారిశ్రామిక విధానంలో అగ్రగామిగా తెలంగాణ

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ- ముషీరాబాద్

నూతన పారిశ్రామిక విధానాలను ప్రవేశపెట్టి పెట్టుబ డులను ఆకర్షిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం మొట్ట మొదటి స్థానంలో ఉందని తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ దశా బ్ది ఉత్సవా లలో భాగంగా మంగళవారం విఎస్టీ ఫంక్షన్ హాల్లో హైదరా బాద్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని జనరల్ మేనేజర్ పవన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పొ ంషన్ ఈడీ రమేష్, హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అవ తరించిన తొమ్మిదేండ్లలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వినూత్న కార్యక్రమాలు పారిశ్రామిక విధానాలతో జాతీయ అంత ర్జాతీ య సంస్థలు ఎన్నింటికో రాష్ట్రం గమ్యస్థానంగా మారిందని తెలిపారు. టీఎస్ ఐపాస్ ద్వారా 15 రోజులలో నూతన పరిశ్రమలకు అనుమతినిస్తూ ప్రపంచానికి ఆద ర్శంగా నిలిచిందన్నారు. ఇన్నోవేట్ ఇంక్యుబేట్ ఇన్ కార్పొరేట్ అనే నినాదంతో కొత్త పరిశ్రమకు విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ఐటీ మంత్రి కేటీఆర్ కృషి ఎనలేనిదని అ న్నారు. మాజీ కార్పొరేటర్ విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్య క్షులు వి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నూతన పరిశ్రమలు నెలకొల్పే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సబ్సిడీతో సకల సౌకర్యాలతో అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో హైదరాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హనుమంతు నాయక్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ నారపాక నవీన్ కుమార్, వి ఎస్ టి, బయోలాజికల్ ఈ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



నవతెలంగాణ-ఓయూ

రోడ్డు వెడల్పు, శ్మశాన వాటిక సుందరీకరణలో భాగంగా కార్పొరేటర్ సామల హేమ 2013లో సీతాఫల్‌మండి ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఫ్లైఓవర్ చుట్టూ పక్కల రోడ్డు వెడల్పు కోసం టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ ముంతాజ్, ఏ ఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు రాజా సుందర్ పాల్గొన్నారు. అనంతరం సీతాఫల్‌మండిలోని గ్రేవీ యార్డ్‌ను అత్యంత సుందరంగా చేస్తాం అని తెలిపారు. దీనికి సంబంధించి ఆర్కిటెక్చర్‌తో మాట్లాడి వెంటనే ప్లానింగ్ తీసుకురావాలని కోరారు.

ఓయూలో ఉచిత శిక్షణ



నవతెలంగాణ-ఓయూ

ఓయూ యూజీసీ నెట్ పరీక్షలకు సిద్దమవుతున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు యూనివర్సిటీలోని హెచ్‌సీడీసీ కేంద్రం ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించింది. రోజుకు నాలుగు గంటల చొప్పున మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు నాలుగు రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. మొదటి రోజు జర్నలిజం విభాధిపతి, హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొ.స్టీవెన్సన్ రీసెర్చ్ మెథడాలజీ పై తరగతులు బోధించారు. నాలుగు రోజుల్లో నెట్ పేపర్ 1 కు సంబంధించిన టీచింగ్ ఆప్టిట్యూడ్, మ్యాథమటికల్ ఆప్టిట్యూడ్, ఐసీటీ, రీసనింగ్ సహా వివిధ అంశాలను బోధించనున్నట్టు హెచ్‌సీడీసీ సమన్వయకర్త డాక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. తొలి రోజు తరగతులకు దాదాపు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ అవకాశాన్ని నెట్‌కు సన్నద్ధమయ్యే విద్యార్థులంతా వినియోగించుకోవాలని కోరారు.

రేపు నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మ్యానిఫ్యాక్చరింగ్ సెంటర్ ప్రారంభం

- అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు, యూజీ, పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్శిటీలోని ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నూతనంగా ఈ నెల 8వ తేదీన " నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్యూ మ్యాని ఫ్యాచరింగ్ సెంటర్" ను సెక్రెటరీ మిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అల్కెష్ కుమార్ శర్మ, ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఐటీ అండ్ ఇండస్ట్రీస్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ జైయేష్ రంజన్, ఓయూ వీసీ ప్రొ.రవీందర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓయూ కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్, రాష్ట్ర ప్రభుత్వం ఓయూతో పరస్పర అంగీకారం (ఒప్పంద) పత్రాలు ఎంఓయూను 2022 మే నెలలో మార్చుకున్న విషయం తెల్సిందే.

సెంటర్ రాకకు పునాదులు వేసిన ఓయూ త్రీడి ప్రిన్టింగ్ సెంటర్

ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో 15 ఏండ్లుగా ప్రస్తుతానికి ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, సెంటర్ డైరెక్టర్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ ఆధ్వర్యంలో ఓయూలో త్రీడి సెంటర్ పని చేస్తున్న విషయం తెలిసిందే. దానిలో రుసా -02 నిధుల ద్వారా ఇటీవలే విదేశాల నుంచి అధునాతనమైన టెక్నాలజీతో కూడిన పరికరాలు ఏర్పాటు చేసుకుని విశేషమైన పరిశోధనలు చేస్తున్నారు. ఇక్కడ పాత పరిజ్ఞానంతో పాటు పరికరాలు ఉండటంతో ఓయూలో ఏర్పాటు చేయడానికి వారు సుముఖత వ్యక్తం చేశారు. వాస్తవానికి ఓయూలో కొత్తగా వస్తున్న సెంటర్ మా పరిశోధన సంస్థలో, మా యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో పలు సంస్థలు పోటీ పడినప్పటికి వీసీ చొరవతో వారు ఓయూలో ఉన్న త్రీడీ ప్రింటింగ్ సెంటర్ ఉండటంతో ఇక్కడే " సెంటర్ ఫర్ ప్రొడక్ట్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆడిట్యు మ్యాని ఫ్యాక్చరింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ప్రతిష్టాత్మకతతో పాటు ప్రయోజనాలు ఎన్నో...

ఓయూలో ఇలాంటి సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో ఓయూ ప్రతిష్టాత్మకత అంతర్జాతీయ స్థాయిలో పెరిగిపోవడంతో పాటుగా అధ్యాపకులు, పీహెచ్డీ విద్యార్థులకు అధునాతనమైన త్రీడి ప్రింటింగ్ పరికరాలపై అవగాహనా కార్యక్రమాలు, సదస్సులు, పరిశోధనలు, శిక్షణలు, కన్సల్టెన్సీలు చేయడానికి, ఇంటెన్‌షిప్స్, స్టాటప్స్‌కు ఈ సెంటర్ రాకతో ఇన్ని విధాలుగా లబ్ది చేకూరే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు అంతర్జాతీయ స్థాయిలో త్రీడి ప్రింటింగ్ ఔన్నత్యం మరింతగా పెరుగుతుండటంతో పాటు ప్రపంచ స్థాయిలో పరిశోధనలు చేయడానికి సులభతరం అవుతుంది. ఓయూలో ఉన్న బీఈ, ఎంఈ, విద్యార్థులకు ప్రాజెక్ట్ చేసుకోవడానికి, ఎంఓయూలు చేసుకునే వెసులుబాటు ఉంటుంది.



4వ పారిశ్రామిక విప్లవానికి ఇక్కడ నుండే పునాదులు

ఇక ప్రస్తుతానికి దేశం 4వ పారిశ్రామిక విప్లవంలో కీలకమైన పాత్ర త్రీడీ ప్రింటింగ్ పోషించనున్న విషయం తెల్సిందే. ఈ త్రీడీ ప్రింటింగ్ సెంటర్‌తో వైద్య రంగంలో ప్రమాదాలతో పాటు వివిధ రకాల వ్యాధులతో శరీరంలో ఎముకలు కోల్పోయిన చోట సదరు రోగికి త్రీడీ ప్రింటింగ్ విధానం ద్వారా రోగికి అవసరమైన శరీరంలో ఎముకలు ఈ విధానంతో రూపొందించి డాక్టర్స్ సహాయంతో అమర్చుతారు. కొందరు పుట్టుకతోనే అంద హీనంగా ఉన్న వారికి " మ్యాక్సీలో పేషియల్ సర్జరీ " అనే విధానం ద్వారా త్రీడీ ప్రింటింగ్ విధానం ఉపయోగించి అందవిహీనతాన్ని సరిదిద్దుకోవచ్చు. అంతరిక్ష రంగంలో వివిధ శాటిలైట్స్‌కు, మిసైల్స్‌కు సంబంధించిన మైయి బ్రెన్స్‌లో తక్కువ బరువుతో పాటు ఎక్కువ బలాన్ని కలిగి ఉంటాయి. పరిశ్రమలకు సరిపోయేందుకు టెక్నాలజీని అందజేయడానికి వైద్య రంగంలో తోడ్పాటు అందించటం, దీని ద్వారా భవిష్యత్‌తో తక్కువ ధరలో " గుండె స్టాంట్స్ " అమార్చుకోవచ్చు. పేద రోగులకు తక్కువ ధరల్లో వైద్యం అందించటానికి ఓయూకు రానున్న ఈఎన్‌సీఏఎం ఎంతగానో దోహదపడుతుంది. దేశంలోని ఆటో మొబైల్, ఎయిర్ స్పెస్‌లాంటి పరిశ్రమలకు కావాల్సిన టెక్నాలజీ ఇవ్వడానికి కృషి చేస్తుం ది. ప్రొడక్టు అభివృద్ధి సమయం తగ్గించి సాధ్యమైనంత త్వరగా మార్కెట్‌లోకి రావడానికి తోడ్పాటు ఇస్తుంది. పరిశ్రమలకు, విద్యా సంస్థలకు, పరిశోధనా కేంద్రాలను అనుసంధానం కోసం బాటలు వేస్తుంది.

ఎన్‌సీఏఎంతో ఎన్నో ప్రయోజనాలు



14 ఏండ్లుగా త్రీడీ ప్రింటింగ్ ఏరియాలో పరిశోధన, శిక్షణ, కృషి చేశాం. ఇంకో వైపు బీఈ, ఎంఈ, పీహెచ్డీ విద్యార్థులకు ప్రాజెక్ట్ చేసుకోవచ్చు. గతంలోనే మా త్రీడీ సెంటర్‌లో మెడికల్ ఇమ్ ప్లాంట్స్ చేసి రోగులకు అమర్చాం. ఈ మధ్యనే రుసా -02 నిధుల ద్వారా మెటల్ త్రీడీ ప్రింటింగ్ మిషన్స్, కొన్ని ప్లాస్టిక్ మిషన్స్ కూడా సమకూర్చుకున్నా. దీనితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓయూలో ఈ సెంటర్ ఏర్పాటుకు మొగ్గు చూపారు. **ఓయూ త్రీడి సెంటర్ డైరెక్టర్ అండ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్**

10వేల డబుల్ బెడ్‌రూం ఇండ్ల హామీని నెరవేర్చాలి

- దోబీ ఘాట్‌లో నిర్మాణం పూర్తయిన ఇండ్లను తక్షణమే లబ్దిదారులకు అందజేయాలి
- అఖిల పక్ష పార్టీ నాయకుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని, అక్రమాలను నిరసిస్తూ చిలకలగూడ గాంధీ విగ్రహం ఎదుట అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు కాంపల్లి శ్రీనివాస్, నరసయ్య, అజయ్ బాబు, రాకేష్ సింగ్, బక్కురి నరసింహారావు మాట్లాడుతూ అనేక సందర్భాల్లో నియోజకవర్గంలో 10వేల ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చి వాటిలో కేవలం 400 మాత్రమే కట్టించారనీ, అందులో కూడా పేరు మాత్రం పేదలది లబ్ది పొందుతున్నది మాత్రం అధికార పార్టీకి చెందిన నాయకులే అన్నారు. దోబీ ఘాట్‌లో నిర్మాణం పూర్తి చేసుకుని రెండేండ్లు కావస్తున్నప్పటికీ లబ్దిదారులకు ఇండ్లు కేటాయించకపోవడం వల్ల కిరాయిడ్లలో ఉంటూ కిరాయిలు చెల్లించలేదక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే పద్మారావును కలిసి విన్నవించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అర్హులైన లబ్దిదారులకు కాకుండా సొంత పార్టీ నాయకులకు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇంకా పంపిణీ చేయడం లేదన్నారు. ఆజాది చంద్రశేఖర్‌నగర్ బస్తీలో నిర్మించిన 48 ఇండ్ల కేటాయింపులో చాలా అక్రమాలు జరిగాయన్నారు. ఇండ్ల కేటాయింపులు స్థానిక ఎమ్మెల్యే పద్మారావు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అర్హులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావు లేకుండా నియోజకవర్గంలో 10వేల ఇండ్లు నిర్మించి అర్హులైన ప్రతి లబ్దిదారునికీ కేటాయించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో నిర్మాణం పూర్తయిన ఇండ్లను తక్షణమే లబ్దిదారులకు అందజేయాలనీ, లేదంటే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో లబ్దిదారులతో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఖాన్, కొమురెల్లి బాబు, జెరిపోతుల కుమార్, రవికాంత్, రామప్ప, ఎల్లయ్య, అజయ్, జావేద్, తోకల సోమయ్య, పాకాల యాదగిరి, షేక్ లతీఫ్, రషీద్, రమేష్, లక్ష్మణ్, గడ్డం యాదగిరి, లక్ష్మి, పులి కంటి వీరయ్య, కాసీ, తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు పథకం వెంటనే ప్రవేశపెట్టాలి

- రూ.లక్ష స్కీంను ప్రతి బీసీ కుటుంబానికి అందించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
- బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు వినతి



నవతెలంగాణ-అడిక్‌మెట్

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు మంజూరు చేయాలనీ, 6 కులాలకు ప్రకటించిన రూ.లక్ష పథకాన్ని బీసీ జాబితాలోని 130 కులాలకు వర్తింపచేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీబంధు పథకం వెంటనే ప్రవేశపెట్టాలనీ, లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గత ఎన్నికలకు ముందు 2018లో బీసీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న రూ.5 లక్షల 47వేల మందికి వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. విదేశ విద్య, స్టైఫండ్ స్కీమ్ కింద అర్హులందరికీ స్టైఫండు ఇవ్వడానికి బడ్జెట్ రూ.60 కోట్ల నుంచి రూ.300 కోట్లకు పెంచాలని కోరారు. బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలనీ, అందుకు రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం కింద 400 కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ, ఈబీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 12 బీసీ కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో రూ.2 వేల కోట్లు కేటాయించాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకునే బీసీ కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం రూ.2 లక్షలా 50 వేలకు పెంచాలన్నారు. బీసీ అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.10 వేలకు పెంచాలన్నారు. ప్రతి బీసీ కులానికి రూ.లక్ష స్కీం వర్తించేలా ముఖ్యమంత్రితో చర్చిస్తామనీ, ఈ పథకాన్ని వెంటనే అమలు చేస్తామని మంత్రి హామీనిచ్చారు. బీసీ బంధు ప్రవేశ పెట్టే విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చిస్తామని మంత్రి గంగుల కమలాకర్ హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, అంజి, వేముల రామకృష్ణ, అల్లంపల్లి రామకోటి, సతీష్, జగన్ యాదవ్, రాందేవ్ మోడి, భాస్కర్ ప్రజాపతి, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ జీతాలు పెంచాలి

- ప్రగతి శీల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ డిమాండ్



నవతెలంగాణ-అడిక్‌మెట్

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచింగ్ వర్కర్ జీతాలు పెంచాలని ప్రగతిశీల కస్తుర్బా గాంధీ బాలికా విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో కేజీబీవీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ హాజరై మాట్లాడారు. కేజీబీవీలో పని చేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ కు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పీఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ పేను నిర్ణయించి జీతాలు పెంచాలనీ, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన చోట తగినంతమంది సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వీక్లీ ఆఫ్‌లు అమలు చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలనీ, పాడైపోయిన వంట పాత్ర స్థానాలు నూతన పాత్రను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కేజీబీవీ ఉద్యోగికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీంతో నడుస్తున్న కేజీబీవీలు వాటిలో పని చేస్తున్న వారి సిబ్బంది జీతభత్యాల సమస్యను కేంద్ర ప్రభుత్వం చూడాలనీ, కేంద్ర కనీస వేతనాల జీవో ప్రకారం రూ.18వేలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బేటీ పడావో బేటీ బచావో' నినాదాన్ని ఇస్తూ అందులో పని చేసే సిబ్బంది టీచింగ్, నాన్ టీచింగ్, వర్కర్స్ అందరిని అర్ధాకలితో జీవించే పరిస్థితులను కల్పించడం తీవ్రమైన అన్యాయమైనదన్నారు. ప్రతి కేజీబీవీ పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని కల్పించాలనీ, ఆస్పత్రి అవసరాలు వస్తే ఊరి చివర ఉన్న పాఠశాల విద్యార్థినులను హాస్పిటల్‌కు తీసుకెళ్లడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రతి కేజీబీవీ స్కూల్‌లో ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ 'భేటీలకు' మంచి విద్య పోషక విలువలతో కూడిన ఆహారం అందినప్పుడే నిజమైన రక్షణ ఉంటుందనీ, దాని కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులను కేటాయించాలనీ, బాలికా విద్యకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు మధుర, అరుణ, హేమలత, సుధాకర్, అశోక్, సైదమ్మ, సుమలత, వీరమణి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లల స్కూల్ ఫీజులో రాయితీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



జర్నలిస్టులకు విద్యాశాఖ శుభవార్త తెలిపింది. హైదరాబాద్ జిల్లాలోని ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లల ఫీజుల్లో 50శాతం రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు, ప్రయివేట్ స్కూళ్లకు సర్క్యులర్‌ను జారీ చేశారు. 2023-2024 విద్యాసంవత్సరానికి హైదరాబాద్ జిల్లాలోని స్కూళ్లలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లల ఫీజులో రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. రాయితీ ఇవ్వాలని ఇటీవల హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం డీఈవోకు వినతి పత్రం అందించింది. డీఈవో సానుకూలంగా స్పందిస్తూ.. సర్క్యులర్‌ను జారీ చేశారు. ఫీజు రాయితీ పట్ల హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు బి.అరుణ్ కుమార్, జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.



ఓవైసీ పురాలోని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని నిరసన

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓవైసీపుర బస్తీలో ఇంటి నెంబర్ 10-4-771/82/53 అక్రమంగా నిర్మిస్తున్న జీ 5 కమర్షియల్ కాంప్లెక్స్‌ను తక్షణమే తొలగించాలని కోరుతూ మంగళవారం ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) నాంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, కన్వీనర్ సి.మల్లేష్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని బస్తీవాసులు జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా బిల్డర్స్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తిగా గల్లీలోని రోడ్డుపైకి రావడంతో పక్కనున్న ఇండ్లకు వెంటిలేషన్ లేకుండా పోతుందనీ, దీని వల్ల అత్యావసర పరిస్థితులు అంటే ఆంబులెన్స్ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వాహనాలు ఎలా వస్తాయి. ప్రజలను ఎలా రక్షిస్తారని ప్రశ్నించారు. జీ 5 కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఎలాంటి సెట్ బ్యాక్స్‌ను బిల్డర్ విడిచిపెట్టకుండా బస్తీవాసులను ఇబ్బందులకు గురి చేసే నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తకుండా ఉండడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ ఈ నిర్మాణాన్ని ఎందుకు కూల్చడం లేదో ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్, అర్షద్ హైమద్, షౌకత్, ముఖం మోహిద్ రియాద్, రషీద్, సలీం ఖాన్, మోజీబ్ ఓవైసీ పుర బస్తీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో టీఎస్ ఎంఐడీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గోదాంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు, ఫైర్ అధికారుల వివరాల ప్రకారం కోఠిలోని డీఎస్‌హెచ్ఎస్ ఆవరణలో టీఎస్ ఎంఐడిసిఐడీసీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని హాస్పిటల్స్‌కు బ్లీచింగ్ పౌడర్. సోడియం హై-పో క్లోరైడ్ ద్రావణాన్ని గోదాం ముందు భాగంలోని రెండు షెట్టర్లలో నిలువ ఉంచారు. కాగా మంగళవారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మంటలు అంటుకుని అగ్ని ప్రమాదంలో బ్లీచింగ్ పౌడర్ ఉన్న షట్టర్ పూర్తిగా కాలిపోయింది. మరో షెటర్ లో ఉన్న హైపో క్లోరైడ్ ద్రావణం స్వల్పంగా కాలింది. ఈ అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం సంభవించకపోవడంతో పాటు ప్రాణ నష్టం లేకపోవడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలు చెలరేగిన సమయంలో ఆర్‌ఎంపిటిసి ఉద్యోగులు తక్షణమే పోలీసులకు, అగ్నిమాపక శాఖ కు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న గౌలిగూడ ఫైర్ స్టేషన్ అధికారి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ఫైర్ ఇంజన్‌తో సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిస్థాయిలో అదుపులోకి తీసుకువచ్చారు. ఈ గోదాం పక్కనే చిరు వ్యాపారాలు నిర్వహించే షెడ్లు ఉండటంతో ఈ మంటలను చూసి వారు చూసి భయభ్రాంతులకు గురయ్యారు.

చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఈనెల 9వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాద పంపిణీకి ఏర్పాట్లు పూర్తయినట్టు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాక ముందు చేప ప్రసాద పంపిణీకి అరకొర ఏర్పాట్లు ఉండేవన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పాట్లును భారీగా చేస్తున్నాం అన్నారు. ప్రభుత్వం తరుపు నుంచి, స్వచ్ఛంద సంస్థలు నుంచి కూడా ఇక్కడకి వచ్చే వారి కోసం భోజన సదుపాయం కల్పిస్తున్నాం అని చెప్పారు. దేశంలో ఇలాంటి కార్యక్రమం ఎక్కడా జరగడం లేదన్నారు. ఫిషర్ డిపార్ట్మెంట్ ద్వారా మగశిర కార్తె సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ఫిష్ ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. లక్షలాది మంది ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున చేప ప్రసాద పంపిణీ కౌంటర్లును కూడా బాగా పెంచినట్టు తెలిపారు. చేప ప్రసాదానికి వచ్చే ప్రజల కోసం ఆర్‌టీసీ ప్రత్యేకంగా బస్సులను నడుపుతుందన్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కి చేరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బత్తిని కుటుంబ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారులు, బీఆర్ఎస్ నాయ కులు ఆర్‌వీ మహేందర్ కుమార్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, విధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బత్తిని కుటుంబానికి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలి

- పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హన్మంతరావు



నవతెలంగాణ-ధూల్‌పేట్

మగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాదీ దీర్ఘకాలంగా ఆస్తమా రోగులకు ఉచితంగా చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబానికి పద్మశ్రీ అవార్డును ఇవ్వాలని పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంతరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9వ తేదీన చేప ప్రసాదం పంపినీ సందర్భంగా మంగళవారం హన్మంతరావు పాతబస్తీ దూద్ బౌలి లోని బత్తిన సోదరులు ఉంటున్న నివాసానికి టీపీసీసీ ఫిషెర్మెన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కె.వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి వెళ్లి చేప ప్రసాదం తయారు చేసే విధానాన్ని పంపిణీ వివరాలను బత్తిన కుటుంబ సభ్యులైన గౌరీ శంకర్ గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బత్తిని గౌరీ శంకర్‌ను హన్మంతరావు శాలువాతో సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఆస్తమా రోగులకు ఉచితంగా చేప ప్రసాదం పంపిణీ చేస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవలను అందిస్తున్న బత్తిన కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి అరుదైన పద్మశ్రీ పురస్కారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కరోనా కారణంగా మూడేండ్ల తర్వాత మళ్లీ ఈ ఏడాది చేప ప్రసాదం పంపిణి తిరిగి ప్రారంభం కావడం ఆస్తమా రోగులకు సంతోషకరం అన్నారు.

కాచిగూడ డివిజన్‌ను అగ్రగామిగా నిలుపుతా



నవతెలంగాణ-అంబర్‌పేట

కాచిగూడను నియోజకవర్గంలోనే అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని డివిజన్ దశరథ్ గల్లీలో రూ.18 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష యాదవ్‌తో లిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే సీసీ రోడ్డు కిందగా వెళ్లే డ్రయినేజీ పైప్ లైన్‌ను ముందుగా డిసిల్టింగ్ వర్క్ చేసిన అనంతరం దానిపైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా కాలువలోని మురుగు నీరు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకి ప్రవహిస్తుందని తెలిపారు. అనంతరం పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దశరథ్ గల్లీ అభివృద్ధికి తాము సంపూర్ణంగా కృషి చేస్తున్నామనీ, కొద్ది రోజుల్లోనే ప్రతి బస్తీలో సీసీ రోడ్ల పనులు ప్రారంభమవుతాయన్నారు. అధికారులతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, గల్లీలోని పరిశుభ్రత, డ్రైనేజీ, విద్యుత్ లైన్లు, ప్రజల భద్రత ఏర్పాట్లను సమీక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు, మన్నె శ్రీనివాస్ యాదవ్, బబ్లు సింగ్, సుభాష్ పటేల్, భీమ్ రాజు, శ్రీకాంత్ యాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

వేగంగా అంజయ్య పార్కు పనులు


- ఎమ్మెల్యే కాలేరు కృషితో సుందరీకరణ

నవతెలంగాణ-అంబర్‌పేట



పార్కు పునరుద్ధరణ పనుల్లో భాగంగా బర్కత్‌పుర అంజయ్య పార్కులో రూ.కోటితో పనులను చేపట్టి పార్కును త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కృషి చేస్తున్నారు. శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పార్కుల్లో సరగోలి, వాకింగ్ ట్రాక్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ పార్కుల రూపురేఖలు మారుస్తూ, పార్కుల సుందరీకరణ పనులు శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. ఆహ్లాదం కోసం పార్కులు, పని ఒత్తిడిలో మానసికంగా శారీరకంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆహ్లాదకరమైన పరిసరాలను అందించాలని ప్రతి బస్తీలో ఆధునిక హంగులతో పార్కులు ఉండే విధంగా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో నగరంలోనే అత్యుత్తమ పార్కుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పార్కులో ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయనీ, ముఖ్యంగా పిల్లలు ఆడుకునే క్రీడా వస్తువులు జారుబండలు, ఉయ్యాలలు, జిమ్ము పరికరాలు, పెద్దలకు షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు, వృద్ధులు కూర్చోవడానికి కుర్చీలు, గణపతి మండపం నిర్మించినట్టు తెలిపారు.

బస్తీకో పార్కు ఉండే విధంగా కృషి



ప్రతి బస్తీకో పార్క్ ఉండే విధంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కృషి చేస్తున్నారు. ప్రజలకు సెలవు రోజులతోపాటు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పార్కుల్లో కాసేపు సమయాన్ని గడిపే విధంగా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. చిన్న పిల్లలకు ప్రతి పార్కులో ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయి. **పులిజాల గెల్వయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు**

బీసీ కులవృత్తిదారులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ఆదేశాల మేరకు బి.సి. కులవృత్తిదారులకు రూ.లక్ష వందశాతం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జి.ఆశన్న మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు టీఎస్‌ఓబీఎంఎంఎస్‌బీసీ.సీజీజీ.గౌట్.ఇన్ ద్వారా ఆర్థిక సహాయం కోసం కులవృత్తిదారులు సంబంధించిన ధృవీకరణ పత్రాములతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం 040-27428478కు సంప్రదించగలరని తెలిపారు.

ఎమ్మెల్సీ దంపతులకు మేయర్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారికి మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, కాసాని సుధాకర్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు రవి కాంత్, ఇతర ముఖ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీసీ వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణలో వృత్తి జీవనం సబ్బండ వర్గాలను అనుసరించే కొనసాగుతున్నదని, కుల వృత్తులన్నీ బీసీ వర్గాలే నిర్వహిస్తున్న నేపథ్యంలో వారిని అన్ని రంగాల్లో ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచించి కార్యాచరణ చేపట్టిందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. అందులో భాగంగా అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచి తెలంగాణ బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీలో రజక సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 45 లక్షలతో దోభి ఘాట్ అభివధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే తెలంగాణ సబ్బండ కులాల జీవనంలో గణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కులవత్తులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.1 లక్ష ఆర్థిక ప్రోత్సాహానికి అర్హులైన వారందరూ నమోదు చేసుకుని లబ్దిపొందాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, రజక సంఘం ప్రెసిడెంట్ బాలకష్ణ, జనరల్ సెక్రటరీ అశోక్, అడ్వైసర్ ఆనంద్, బి. నర్సింహ, యట్టయ్య, ఎస్.నర్సింగ్ రావు, కిషన్, శేఖర్, యాదగిరి, దుర్గమ్మ సత్యమ్మ, బాలమణి, మనెమ్మ, వసంత, భాగయ్య, సురేందర్ నాయుడు, రజక సంఘ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టుగా ప్రిన్సిపల్ శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2023 -24 ఒక సంవత్సరం కోర్సులైన డిజిల్ మెకానిక్,వెల్డర్ 2023-2025 రెండు సంవత్సరాల కోర్సులైన టర్నర్,ఫిట్టర్,ఎలక్ట్రానిక్స్ మెకానిక్,డ్రాఫ్ట్ మెన్ సివిల్,ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లలో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. పదో తరగతి పాసై 14 సంవత్సరాలు నిండి ఉన్న ఔత్సాహక అభ్యర్థులు www.iti.Telangana.gov.in అనే వెబ్ సైట్ ను సందర్శించి ఆప్షన్లు ఎంచుకొని జూన్ 10 చివరి తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ యూసఫ్, ఎస్ బాలరాజు
- రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ



నవతెలంగాణ- మేడ్చల్

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్టీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. యూసఫ్, ఎస్ బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పట్టణంలోని జంగా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 3వ మహా సభ నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహం నుంచి ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు ఉజ్జాయిని రత్నాకర్ రావు మహాసభ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎండి. యూసఫ్, ఎస్ బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ప్రభుత్వ ఉద్యోగులు,కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించి పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన కాంట్రా క్టు, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేస్తానన్న హామీని నిలబెట్టు కోవాలని కోరారు. ఉజ్జాయిని రత్నాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అందరినీ పర్మినెంట్ చేస్తామని అనేక సమావేశాలలో చెప్పిన సీఎం కేసిఆర్ ఇంతవరకు చేయలే దన్నారు. మున్సిపల్ కార్మికులు పలు డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహా సభలో ఏఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శులు కె యేసురత్నం, మందా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ ,సీనియర్ నాయకులు బి.చంద్రయ్య, గీతపని వారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రవి చంద్ర,కె జయచంద్ర, పుప్పాల వెంక టయ్య,పి. నర్సింగ రావు, కోశాధికారి బొడ్డుపల్లి కిషన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కె.స్వామి,మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.యస్. శేఖర్, డి రాములు, మహాసభ ఆహ్వాన కమిటీ కోశాధికారి జయపాల్ రెడ్డి, నాయ కులు హరి నాథ్ రావు, బిక్షపతి, మహేందర్ పాల్గొన్నారు.



స్నేహితుల కోసం జీవితం అంధకారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఐటీలో బీటెక్ సీట్ల భర్తీకి దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో స్మార్ట్ కాపీయింగ్ చోటు చేసుకోవడం సంచలనం రేపింది. కట్టుదిట్టమైన భద్రత, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాతోపాటు ఎప్పటికప్పుడు ఇన్విజిలేటర్ల పర్యవేక్షణల మధ్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. అయినా స్మార్ట్ కాపీయింగ్ చోటు చేసుకుంది. సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ సెంటర్‌లో కడపజిల్లా, చింతపల్లి చైతన్య కృష్ణ అనే విద్యార్థి తాను రాసిన జవాబులను వాట్సాప్ ద్వారా మిత్రులకు పంపించడం ఆందోళన కలిగిస్తోంది. వారంతా కూడా ఎల్బీనగర్, నాచారం, మౌలాలీ, సికింద్రా బాద్ వివిధ సెంటర్లలో జేఈఈ అడ్వాన్స్ పరీక్షలు రాస్తున్నవారే కావడం గమనార్హం. చైతన్య కృష్ణ ఎస్ఎస్‌సీలో 600/800 మార్కులు, ఇంటర్లో 940/1000 మార్కులు సాధించాడు. ఇంత తెలివైన విద్యార్థి స్నేహితుల కోసం తన భవిష్యత్తును అంధాకారం చేసుకున్నాడని అతడి స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో చురుకైన విద్యార్థి ఇలా చేశాడంటే నమ్మశక్యం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలావుండగా చైతన్య కృష్ణపై మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అన్ని కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి

- జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్. మధుసూదన్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 10న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సమన్వయ సమావేశం జిల్లా కోర్ట్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్. మధుసూదన్ రావు, ఒకటవ అదనపు జిల్లా న్యాయ మూర్తి ఆర్. రఘునాథ్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా కార్యదర్శి డి. కిరణ్ కుమార్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్. మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ నెల 10 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని పోలీస్ వారికీ ఆదేశాలు జారీ చేశారు.

భట్రాజు యువజన సంఘం జిల్లా నూతన కార్యవర్గం నియామకం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

రాష్ట్ర భట్రాజు సంఘం ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, ప్రధాన కార్యదర్శి లోలభట్టు కష్ణంరాజుల ఆధ్వర్యంలో సురారంలోని ఉమామహేశ్వర (శివాలయం) ఆలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా భట్రాజు సంఘం రాష్ట్ర యువజన విభాగం మాజీ అధ్యక్షులు బొల్లెపల్లి సీతారామరాజు హాజరై మేడ్చల్ జిల్లా యువజన సంఘ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా పోరంకి శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులుగా బిరుదరాజు నరేష్ రాజు, బొల్లేపల్లి నాగరాజు, పి. సురేందర్ రాజు ప్రధాన కార్యదర్శిగా భల్ల కరుణాకర్ రాజు, కార్యదర్శులుగా వి.బి. శ్రావణ్ రాజు ,వినుకొండ వసంత రాజు, ప్రచార కార్యదర్శిగా మహాశివ భట్టు నాగరాజు, కోశాధికారిగా సరికొండ శివశంకర్ రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆర్ష ఆదినారాయణ రాజు ,బట్టు యశ్వంత్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్రాజు కుల సంఘ ఐక్యతను చాటుతూ బలోపేతానికి కృషి చేయాలని నూతన కమిటీ చే ప్రతిజ్ఞ చేయించారు. తమపై పెట్టిన పదవి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.ఎన్నికల అధికారిగా సరికొండ పాపరాజు వ్యవహరించారు.

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీని అరెస్టు చేయ్యాలి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



నవతెలంగాణ - బాలానగర్

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్టు చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయు బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో బాలానగర్ అడ్డాలో ప్లకార్డ్స్ తో మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చి, మన ప్రతిష్ట ను ప్రపంచానికి చాటిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధిం పులకు పాల్పడిన ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్ట్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెజ్లర్లు 40 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పోరాటం నిర్వహిస్తున్నారని, మే 28వ తేదీన ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ముందు రెజ్లర్లు నిర్వహించిన మహా ర్యాలీ నిరసనను అడ్డుకోవడమే కాకుండా పోలీసులు అత్యంత పాశవికంగా లాఠీ చార్జి చేసి పోరాడుతున్న మహిళా క్రీడాకారుల పైనే కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాలను దారుణంగా తొలగించి, ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు అనుమతినివ్వ కుండా కేంద్ర ప్రభుత్వం నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నదని మండిపడ్డారు. అయినా రెజ్లర్లు తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారని అన్నారు. రెజ్లర్ల పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలువాలన్నారు. ఎంపీని తక్షణమే అరెస్ట్ చేయాలని, లేదంటే కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని రాజశేఖర్ హెచ్చరించారు. సీఐటీయు మండల నాయకులు సుబ్బారావు, లక్ష్మమ్మ, యాదమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్, న్యూ షాపు నగర్ కు చెందిన దాదాపు 100 మంది బీజేపీ, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవే దిక మహిళా వింగ్ అధ్యక్షురాలు ఎం అరుణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దార్శనిక పాలనలో ప్రతీ ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు... ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ , సీనియర్ నాయకులు మహమ్మద్ మక్సూద్ అలీ, సమ్మయ్య , ఇందిరా రెడ్డి , సిద్ధిక్ , షహనాజ్ బేగం, మేహెరున్నిస బేగం, రెహమాన్, సత్యనారాయణ ,ఇస్మాయిల్ ,గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులను కలిసిన డాక్టర్ సెల్ చైర్మెన్ విశ్వతేజ రావు



నవతెలంగాణ - కూకట్ పల్లి

డాక్టర్ జీ విశ్వ తేజరావు కాంగ్రెస్ రాష్ట్ర డాక్టర్ సెల్ చైర్మెన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వ తేజ సీనియర్ నాయకులు హనుమంతరావును, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్‌ను, కుమార్ రావును కలిశారు. కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు గోపి శెట్టి రాఘవేంద్ర, సురజ్ కుమార్ తివారీ, రాజు ముదిరాజు, ఎన్ఎస్‌యూఐ స్టేట్ జెనరల్ సెక్రెటరీ సయీద్ మిస్బా, తూము సంతోష్ కుమార్, మూసా పెట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సుధాకర్ రెడ్డి, బండారి ప్రవీణ్ గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి'



నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహా య కార్యదర్శి జి. కార్తీక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసం స్థలు విచ్చలవిడిగా బుక్స్, యూనిఫామ్స్ టై ,బెల్టు అమ్ముతున్నప్పటికీ అధికా రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల ప్రయి వేటు, కార్పొరేట్ యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నదని తెలిపారు. కావున మండల, జిల్లా అధికారులు స్పందించి బ్రాంచీల పేరుతో ప్రారంభి స్తున్న పాఠశాలలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకుని మూసివేయాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకున్నా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, అడ్మిషన్ బోర్డు పెడుతున్నా కనీసం మండల, జిల్లా విద్య అధికారులు స్పందించ కపోవడం చాలా బాధాకరమని అన్నారు. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యార్థుల దగ్గర నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న విద్యాధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగానే యూని ఫామ్స్, బుక్స్, టై, బెల్ట్, తీసుకోవాలని మెసేజ్ లు చేస్తూ వేధిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాధి కారులు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల వ్యవహారాలపై స్పందించకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.


శిథిలావస్థలో గాంధీనగర్ బస్ షెల్టర్

- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన జల్దా లక్ష్మీనాథ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట ఇబ్బందిగా మారింది. గత సంవత్సరం కాలంగా గాంధీనగర్ బస్ షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవడంతో నిరుపయోగంగా ఉంది. గతంలో భారీ వర్షం రావడంతో రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీ నగర్ బస్ షెల్టర్‌పై పక్కనే ఉన్న భారీ చెట్టు పడిపోయింది. దాంతో బస్ షెల్టర్ పాక్షికంగా కుప్పకూలిపోయింది. దాంతో ఆ షెల్టర్ నిరుపయోగంగా మారింది. ప్రయాణికులు ప్రజలు పడుతున్న ఈ సమస్యను స్థానిక స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు, సామాజిక కార్యకర్త, జల్దా లక్ష్మీనాథ్ మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై నగరంలోని బుద్ధ భవన్‌లో గల సహాయ కమిషనర్ (అడ్వర్టైజ్మెంట్ విభాగం) తక్షణమే బస్సు షెల్టర్ నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం జల్దా లక్ష్మీనాథ్ మాట్లాడుతూ.. షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ అష్ట కష్టాలు పడుతున్నా అధికారులు నిమ్మక నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ,పారిశ్రామిక వాడ కావడంతో పాటు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, జనసంచారంతో నిత్యం ఆ ప్రాంతం కిటకిటలాడిపోతుందని తక్షణమే స్పందించి అధికారులు బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దాతల సహకారంతోనైనా షెల్టర్ ఏర్పాటు చేస్తామన్నారు.



డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి సమక్షంలో గాంధీభవన్‌లో జరిగిన చేవెళ్ల నియోజక వర్గ సమన్వయకర్తలు, నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. నవతెలంగాణ - బాలానగర్

పదేండ్లు.. భారత జట్టు ఐసీసీ టైటిల్ చివరగా 2013లో అందుకుంది. టీ20 ప్రపంచకప్‌లలో 2014లో రన్నరప్, 2016లో సెమీస్, 2021లో సూపర్ 12, 2022లో సెమీఫైనల్లో నిష్క్రమించగా.. వన్డే వరల్డ్‌కప్‌లో 2015లో సెమీఫైనల్స్, 2019లో సెమీఫైనల్స్‌లో భంగపాటు తప్పలేదు. 2017 చాంపియన్స్ ట్రోఫీ, 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో రన్నరప్‌తో సరి. దశాబ్ద కాలంగా ప్రపంచ క్రికెట్‌లో అగ్రజట్టుగా వెలుగొందుతున్న టీమ్ ఇండియా.. ఐసీసీ టైటిల్ వేటలో అంతిమ విజయ దాహం తీర్చుకునేందుకు మరోసారి సిద్ధమవుతోంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ గద కోసం నేటి నుంచి ఆస్ట్రేలియాతో ఐదు రోజుల సమరానికి సై అంటోంది. ఈ సారైనా గద దక్కేనా? పదేండ్ల టైటిల్ దాహం తీరేనా?!.

దశాబ్ది దాహం తీరేనా?!

- డబ్ల్యూటీసీ టైటిల్‌పై కన్నేసిన భారత్
- ఆసీస్‌కు అనుకూల పరిస్థితుల అండ
- ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ నేటి నుంచి
- మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో...

నవతెలంగాణ-కెన్నింగ్టన్

భారత్, ఆస్ట్రేలియా.. ప్రపంచ క్రికెట్‌లో పదేండ్లుగా అగ్రశ్రేణి జట్లుగా కొనసాగుతున్నాయి. ఇరు జట్లలోనూ ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తున్న ఆటగాళ్లు ఉన్నారు. భారత్, ఆస్ట్రేలియా సమరం సంప్రదాయ క్రికెట్‌లో దాయాదుల పోరును మించిపోతుంది!. ఐదు రోజుల ఫార్మాట్‌లో అత్యుత్తమ జట్లు అంతిమ పోరుకు సిద్ధమయ్యాయి. ఐసీసీ నాలుగు టైటిళ్లలో మూడింటిని సొంతం చేసుకున్న భారత్, ఆస్ట్రేలియా.. నేటి నుంచి ఆరంభం కానున్న ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో విజయంతో నాల్గో టైటిల్‌ను సొంతం చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నాయి. రెండేండ్ల పాటు సాగిన 2023 ఐసీసీ డబ్ల్యూటీసీ నేటి నుంచి ది ఓవల్‌లో అంతిమ సమరంతో ముగియనుంది. లీగ్ దశలో అగ్రస్థానాల్లో నిలిచిన భారత్, ఆస్ట్రేలియాలు ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్ గద కోసం అమీతుమీ తేల్చుకోనున్నాయి. భారత్, ఆస్ట్రేలియా టెస్టు క్రికెట్ అంతిమ సమరం నేటి నుంచి ది ఓవల్‌లో ఆరంభం. టెస్టు మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ఆరంభమై రాత్రి 10 గంటలకు ముగియనుంది.



సమిష్టిగా మెరిస్తేనే

ప్రతిష్టాత్మక ఫైనల్‌కు భారత ఇద్దరు కీలక ఆటగాళ్ల సేవలను కోల్పోయింది. మ్యాచ్ ఫలితాన్ని బ్యాట్‌తో శాసించే రిషబ్ పంత్, బంతితో శాసించే జశ్‌ప్రీత్ బుమ్రాలు ఫిట్‌నెస్ సమస్యలతో అందుబాటులో లేరు. ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్ల లేవలు దూరమైనా.. సమిష్టిగా మెరిస్తే భారత జట్టు ఈసారి విజేతగా నిలిచేందుకు అవకాశాలు ఉన్నాయి. బ్యాటింగ్ లైనప్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, చతేశ్వర్ పుజారలు మంచి ఫామ్‌లో ఉన్నారు. రోహిత్ శర్మ, అజింక్య రహానెలు సైతం సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు. బౌలింగ్ విభాగంలో మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా జోరుమీదున్నారు. అటు బ్యాట్‌తో, ఇటు బంతితో భారత్‌కు ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు అందుబాటులో ఉన్నారు. కానీ తుది జట్టు కూర్పులో ఒకట్రెండు బెర్తులపై నిర్ణయమే కీలకం కానుంది. నలుగురు సీమర్లు లేదా ఇద్దరు స్పిన్నర్లు.. వికెట్ కీపర్‌గా భరత్, ఇషాన్‌లలో ఎవరనేది జట్టు మేనేజ్‌మెంట్ తేల్చాల్సి ఉంది. 2021 డబ్ల్యూటీసీ ఫైనల్లో తుది జట్టు కూర్పు భారత్‌ను గట్టిగా దెబ్బకొట్టింది. ఈసారి టీమ్ ఇండియా ఈ తప్పిదాన్ని పునరావృతం చేయకూడదు.

ఉత్సాహంగా ఆసీస్

అనుకూల పరిస్థితుల్లో ఆస్ట్రేలియా ఫైనల్‌కు సిద్ధమవుతుంది. ది ఓవల్‌లో పేసర్లకు సానుకూల పరిస్థితుల కోసం కంగారూలు ఎదురు చూస్తున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్‌ను బౌన్సీ పిచ్ ఊరిస్తుండగా, స్టీవ్ స్మిత్‌కు ది ఓవల్‌లో తిరుగులేని రికార్డుంది. డెవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజలు ఫామ్‌లో ఉన్నారు. టెస్టు జట్టులో స్మిత్‌కు తోడు మార్నస్ లబుషేన్ సరికొత్త స్టార్‌గా ఎదిగాడు. భారత జట్టుకు స్మిత్, లబుషేన్ సవాల్‌గా మారనున్నారు. ట్రావిశ్ హెడ్, కామెరూన్ గ్రీన్‌లు మంచి టచ్‌లో కనిపిస్తున్నారు. పేస్ విభాగంలో జోశ్ హాజిల్‌వుడ్ దూరమైనా.. పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, స్కాట్ బొలాండ్ ప్రమాదకర త్రయం. నాథన్ లయాన్ ఏకైక స్పిన్నర్‌గా తుది జట్టులో నిలువనున్నాడు. అంచనాలను అందుకునే ప్రదర్శన చేస్తే.. చారిత్రక టెస్టు గద దక్కటం లాంఛనమేనని ఆసీస్ శిబిరం దీమా.

పిచ్, వాతావరణం

ది ఓవల్ మైదానంలో స్పిన్ తరచుగా కీలక పాత్ర పోషిస్తుంది. జూన్‌తో ఇంగ్లాండ్‌లో వేసవి ఆరంభం. అధిక ఉష్ణోగ్రతలు స్పిన్‌కు అనుకూలం. 2012 నుంచి ఇక్కడ జరిగిన 10 టెస్టుల్లో పేసర్ల సగటు 30.57 కాగా, స్పిన్నర్ల సగటు 34.83. ఇక్కడ పేసర్లకు మంచి బౌన్స్ లభిస్తుంది. సీమ్, స్వింగ్ లేకపోతే.. బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాట్ ఝులిపించవచ్చు. ఇక ఐదు రోజుల టెస్టు మ్యాచ్‌కు చివరి రెండు రోజులు వర్షం సూచనలు కనిపిస్తున్నాయి. జూన్ 12 రిజర్వ్ డే కాగా.. ఆ రోజు సైతం వర్షం కురిసే అవకాశం కనిపిస్తుంది. అయితే, టెస్టు మ్యాచ్‌లో తొలి మూడు రోజులు ఎటువంటి అంతరాయం కలిగే అవకాశం కనిపించటం లేదు!.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, చతేశ్వర్ పుజార, విరాట్ కోహ్లి, అజింక్య రహానె, రవీంద్ర జడేజా, కె.ఎస్ భరత్/ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్/శార్దుల్ ఠాకూర్, ఉమేశ్ యాదవ్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా : డెవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజ, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిశ్ హెడ్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లయాన్, స్కాట్ బొలాండ్.

4/4 ఆస్ట్రేలియాతో చివరి నాలుగు టెస్టు సిరీస్‌లను భారత్ గెలుపొందింది. భారత్‌లో రెండుసార్లు, ఆస్ట్రేలియాలో రెండు సార్లు సిరీస్‌లు సాధించింది. నాలుగు సిరీస్‌లను సైతం 2-1తోనే నెగ్గటం విశేషం.

21 ఆసీస్‌పై 2000 పరుగులు చేసిన భారత బ్యాటర్ల క్లబ్‌లో చేరేందుకు విరాట్ కోహ్లి 21 పరుగుల దూరంలో నిలిచాడు. సచిన్ (3630), లక్ష్మణ్ (2434), ద్రవిడ్ (2143), పుజార (2033) ఈ జాబితాలో ఉన్నారు.

97.75 ది ఓవల్ మైదానంలో ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ సగటు 97.75. ఇక్కడ ఆడిన మూడు టెస్టుల్లో స్మిత్ 391 పరుగులు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో రెండు శతకాలు, ఓ అర్థ సెంచరీ ఉన్నాయి.

ది ఓవల్‌లో భారత్ (0.400) ఆస్ట్రేలియా (0.411) గెలుపోటముల శాతం దాదాపుగా సమానం!. 14 టెస్టుల్లో ఏడు ఓడిన భారత్.. రెండు విజయాలు సాధించింది. ఆస్ట్రేలియా 38 టెస్టుల్లో 17 పరాజయాలు చవిచూసి ఏడింట గెలుపొందింది.

పదేండ్లుగా ఐసీసీ టైటిల్ నెగ్గలేదనే ఒత్తిడి ఏమాత్రం లేదు. ఫైనల్‌కు ముందు పెద్దగా హైప్ లేకపోవటం భారత జట్టుకు ఉపయోగకరం. టెస్టు చాంపియన్‌షిప్ నెగ్గుతామనే నమ్మకం ఉంది. - రాహుల్ ద్రవిడ్



క్రికెట్ కింగ్, ప్రిన్స్ ట్యాగ్స్ ప్రజలకు, అభిమానులకు గొప్పగా అనిపిస్తాయి. నాకు తెలిసి జట్టులోని ఏ సీనియర్ ఆటగాడి బాధ్యత అయినా.. తమ అనుభవ పాఠాలను అందించి యువ క్రికెటర్ల ఆట మెరుగయ్యేందుకు దోహద పడటం. శుభ్‌మన్ గిల్ యువ ఆటగాడు. ఎంతో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్లోనూ గిల్ అదే జోరు చూపిస్తాడని ఆశిస్తున్నాను.

- శుభ్‌మన్ గిల్‌పై విరాట్ కోహ్లి వ్యాఖ్యలు

సింధు పరాజయం

- సైనా, ప్రణయ్, సేన్ సైతం
- సింగపూర్ ఓపెన్ 2023



సింగపూర్ : భారత స్టార్ షట్లర్, డిఫెండింగ్ చాంపియన్ పి.వి సింధు సింగపూర్ ఓపెన్ నుంచి నిష్క్రమించింది. మహిళల సింగిల్స్‌లో తొలి రౌండ్లోనే పరాజయం పాలైంది. టాప్ సీడ్, జపాన్ షట్లర్ అకానె యమగూచితో పోరులో 21-18, 19-21, 17-21తో పోరాడి ఓడింది. మూడు గేముల పాటు సాగిన ఉత్కంఠ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్ నెగ్గి ఆధిక్యంలో నిలిచినా.. తర్వాతి రెండు గేముల్లో జపాన్ అమ్మాయి పైచేయి సాధించింది. సైనా నెహ్వాల్, ఆకర్షి కశ్యప్ సైతం ఓటమి చెందారు. 13-21, 15-21తో రచనోక్ ఇంటనాన్ (థాయ్‌లాండ్) చేతిలో సైనా ఓడగా.. 17-21, 9-21తో సుపనిద (థాయ్‌లాండ్) చేతిలో ఆకర్షి పరాజయం పాలైంది. సింధు, సైనా, ఆకర్షి ఓటమితో మహిళల సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ ముందంజ వేశాడు. 21-15, 21-19తో థాయ్‌లాండ్ షట్లర్‌పై వరుస గేముల్లో గెలుపొందాడు. యువ షట్లర్ లక్ష్యసేన్ మూడు గేముల పోరులో నిరాశపరిచాడు. ఐదో సీడ్ చైనీస్ తైపీ చో తిన్ చెన్ 18-21, 21-17, 21-13తో సేన్‌పై గెలుపొందాడు. హెచ్.ఎస్ ప్రణయ్ 15-21, 19-21తో కొడాయ్ (జపాన్) ఓటమి చెందగా.. ప్రియాన్షు రజావత్ 21-15, 21-19తో జపాన్ ఆటగాడు కెంటాపై గెలుపొంది ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్నాడు.

సూర్యాంశు పసిడి మోత



హైదరాబాద్ : 8వ తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లాల స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో బస సూర్యాంశు పసిడి మోత మోగించాడు. గచ్చిబౌలి ఈత కొలనులో జరిగిన పోటీల్లో సూర్యాంశు మూడు బంగారు పతకాలు సాధించాడు. 50 మీటర్ల బటర్‌ఫ్లై, 50 మీటర్ల ఫ్రీస్టయిల్, 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ ఈవెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకాలు కొల్లగొట్టాడు. 50 మీటర్ల ఫ్రీస్టయిల్ రేసును 25.32 సెకండ్లలోనే ముగించిన సూర్యాంశు పోటీల్లో వేగవంతమైన స్విమ్మర్‌గా నిలిచాడు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) కోచ్ ఆయుశ్ యాదవ్ వద్ద సూర్యాంశు శిక్షణ పొందుతున్నాడు.



చాంప్స్ అంకోలియ, అరివ్

హైదరాబాద్ : జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో యువ ప్యాడ్లర్లు అదరగొడుతున్నారు. మంగళవారం ముగిసిన అండర్-11 విభాగంలో అరివ్ దత్తా, శయన త్యాగి విజేతలుగా నిలిచారు. బాయ్స్ ఫైనల్లో 11-9, 11-9, 11-4తో క్రిష్‌పై అరివ్ గెలుపొందగా.. గర్ల్స్ ఫైనల్లో 1-10, 7-11, 11-8, 11-8తో వెంకట మహిమ కృష్ణ (తెలంగాణ)పై త్యాగి పైచేయి సాధించింది. అండర్-13 యూత్ గర్ల్స్ విభాగం ఫైనల్లో అంకోలిక చక్రవర్తి పసిడి సాధించింది. ఫైనల్లో రజిని సింగ్‌పై 11-3, 11-4, 11-3తో బెంగాల్ అమ్మాయి గెలుపొందింది. విజేతలకు తెలంగాణ టేబుల్ టెన్నిస్ సంఘం ఆఫీస్ బేరర్లు పతకాలు ప్రదానం చేశారు.

నవచిత్రం

మ్యూజిక్ సిట్టింగ్స్ షురూ..

నితిన్, రష్మిక మందన, దర్శకుడు వెంకీ కుడుముల కాంబినేషన్‌లో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ సిట్టింగ్స్ మంగళవారం చెన్నైలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్, రైటర్ శ్యామ్ కాసర్లతో చిత్ర బృందం సంగీత చర్చలను ఆరంభించింది.

ఈ చిత్రంలో నితిన్ స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తుండగా, రష్మిక మందన అల్ట్రా-మోడరన్ లుక్‌లో స్క్రీన్‌పై మెరవనుంది. నితిన్, రష్మిక పుట్టినరోజుల సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

నితిన్, రష్మిక, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వచ్చిన 'భీష్మ' పెద్ద విజయాన్ని సాధించింది. దీంతో ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. సరికొత్త కాన్సెప్ట్‌తో, సరికొత్త విజువల్ ప్రజెంటేషన్‌తో ఈచిత్రాన్ని మేకర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలను పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల, సీఈవో : చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: సాయి శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి.



జీవీ ప్రకాష్‌కుమార్, రష్మిక మందన, నితిన్

మైసూర్‌లో ఆఖరి షెడ్యూల్..

రామ్, బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. చిత్రబృందం మంగళవారం మైసూర్‌లో చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది. ఈ నెల 15 వరకు జరగనున్న ఈ షెడ్యూల్‌లో ఓ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు ఓ పాటను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌తో ఒక్క పాట మినహా సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. షూటింగ్ సందర్భంగా మైసూర్ ఎయిర్‌పోర్ట్‌లోదిగిన రామ్, శ్రీలీల క్యాండీడ్ పిక్చర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హీరో రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ థండర్ రామ్‌ని రగ్డ్ లుక్‌తో, మాస్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేసింది. ఫస్ట్ థండర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.రామ్, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సర్వత్రా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా సినిమా ఉంటుందనే దీమాని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై అత్యున్నతమైన సాంకేతిక నిర్మాణ విలువలతో, భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునారు. జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్ఎస్ తమన్, డివోపీ: సంతోష్ డిటాకే, ఎడిటింగ్: తమ్మిరాజు.




శ్రీలీలా, రామ్

బర్త్‌డేకి సర్‌ప్రైజ్‌లు..


బాలకృష్ణ, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతున్న విషయం విదితమే. (ఎన్‌బికె108 వర్కింగ్ టైటిల్). షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈనెల 10న బాలకృష్ణ పుట్టినరోజు. ఈ బర్త్‌డే బాలకృష్ణ ఫ్యాన్స్‌కి చాలా ప్రత్యేకమైనది కానుంది. ఎందుకంటే ఈ బర్త్‌డేకి చాలా ట్రీట్‌లు ఉన్నాయి. బాలకృష్ణ పుట్టినరోజుకి రెండు రోజుల ముందుగా, అంటే ఈనెల 8వ తేదీన ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నారు. దీనికోసం పవర్ ఫుల్ టైటిల్‌ని లాక్ చేశారు. అలాగే పవర్ ఫుల్ ఫస్ట్-లుక్ పోస్టర్‌ని కూడా రెడీ చేశారు. ఈనెల 10న బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పెద్ద సర్‌ప్రైజ్‌ని మేకర్స్ ప్లాన్ చేశారు.

'కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. విజయదశమి కానుకగా ఈ సినిమా థియేట్రికల్ విడుదలకు సిద్ధమౌతోంది' అని చిత్ర యూనిట్ తెలిపింది.



బాలకృష్ణ

ఇక బాలయ్య బర్త్‌డే స్పెషల్‌గా ఆయన అభిమానులకు స్పెషల్ ట్రీట్ కూడా ఉంది. టాలీవుడ్‌లో సంచలన విజయం సాధించి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'నరసింహనాయుడు' చిత్రాన్ని మేకర్స్ రీ రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈనెల 9, 10వ తేదీలో ఓవర్సీస్‌ల్లో ఈ సినిమా ప్రదర్శితం కానుండగా, ఈనెల 10న రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లలో ఈ సినిమా సందడి చేయనుంది. తమ అభిమాన హీరో బర్త్‌డే కానుకగా అఖండ విజయం సాధించిన 'నరసింహనాయుడు' చిత్రాన్ని 4కె ఫార్మెట్‌లో చూడబోతున్నందుకు అభిమానులు ఫుల్ ఖుషీలో ఉన్నారు. బాలకృష్ణ, బి.గోపాల్, మణిశర్మ కాంబినేషన్‌లో రూపొందిన ఈ సినిమా తెలుగునాట ఓ ఊపు ఊపేసింది. మళ్ళీ అదే ఊపు ఇప్పుడు కూడా ఉంటుందనే దీమాని బాలయ్య ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.



ఆద్యంతం వినోదభరితం

డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మించిన చిత్రం 'భీమదేవరపల్లి బ్రాంచి'. ఈ చిత్రంలో 'బలగం' ఫేమ్ సుధాకర్ రెడ్డి, అంజి వల్లమాన్, సాయి ప్రసన్న, అభి, రూప ప్రధాన పాత్రలలో నటించారు. రమేష్ చెప్యాల రచన-దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో, నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా ఈ సినిమాను తీర్చిదిద్దారు. ఈ సినిమాలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించడం సినిమా మీద ఆసక్తి రేకిస్తోంది. ఇటీవల ఈ చిత్ర ప్రివ్యూ షో చూసిన సినీ ప్రముఖులు, ఐదుగురు మంత్రులు, ముగ్గురు ఎంపీలు సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుందని, రచయిత, దర్శకుడు రమేష్ చెప్యాల సినిమాని అద్భుతంగా తెరకెక్కించారని ప్రశంసించారు. 'ఇదొక ఆర్గానిక్ గ్రామీణ చిత్రం. రెండు గంటల పాటు ప్రేక్షకుడిని నవ్వించే చిత్రమిది. ఒక మారుమూల గ్రామంలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా సెన్సేషనల్ అయ్యింది. ఆ హాట్ టాపిక్ ఆధారంగా ఈ సినిమాను నియో రియలిజం జోనర్లో చిత్రీకరించారు. ఈ జానర్లో వస్తున్న మొదటి తెలుగు చిత్రం మాదే కావడం విశేషం. ఈ సినిమా కంటెంట్ నచ్చి మైత్రి మూవీ మేకర్స్ సంస్థ రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ సినిమాను ఈనెల 23న రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు' అని దర్శకుడు తెలిపారు.



రూప

చిచ్చా, మచ్చాల కామెడీ హంగామా

'పిల్లా నువ్వు లేని జీవితం, సీమ శాస్త్రి, ఈడోరకం ఆడోరకం' వంటి హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్ స్టాపబుల్'. 'అన్ లిమిటెడ్ ఫన్' అనేది ఉపశీర్షిక. బిగ్ బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లు.

ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 9న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో హీరో వి జె సన్నీ మీడియాతో ముచ్చటించారు.

"బిగ్ బాస్' తర్వాత కొత్త నిర్మాణ సంస్థల నుంచి చాలా మంది సంప్రదించారు. అయితే కథలన్నీ ఎక్కువగా మాస్ కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నవే వచ్చాయి. నాకు కామెడీ, థ్రిల్లర్, హారర్ కామెడీ కథలు చేయాలని ఉండేది. అలాగే పక్కింటి కుర్రాడిలా అనిపించే పాత్రలు చేయాలనీ ఉండేది. ఇలాంటి సమయంలో 'అన్ స్టాపబుల్' లాంటి అన్ లిమిటెడ్ ఫన్ కథ విన్నాను. చాలా నచ్చింది. కథ విన్నంత సేపు నవ్వుతూనే ఉన్నాను. కథని నమ్మి చేసిన చిత్రమిది. ఇందులో చాలా మంది సీనియర్ నటీనటులు ఉన్నారు. వాళ్ళతో చాలా ఫ్రెండ్లీగా చేశాం. అందరూ చాలా మంచి కంఫర్ట్ జోన్ కల్పించారు. నేను నాటకరంగం నుంచి రావడం కూడా ప్లస్ అయ్యింది. సప్తగిరితో పని చేయడం ఓ మంచి అనుభూతి. సప్తగిరి చాలా ఎనర్జిటిక్. సీన్‌లో ఆయన ఉండే ఇన్వాల్వ్‌మెంట్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. చాలా స్పోర్టివ్ స్పిరిట్‌తో వర్క్ చేశాం. ఇందులో చిచ్చా, మచ్చాలుగా కనిపిస్తాం. సినిమా అంతా తను నాతో పాటే ఉంటారు. మేము ఇద్దరం ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటాం?, దాని నుంచి ఎలా బయటకి వచ్చాం? డబ్బు అనేది మా జీవితాలతో ఎలా ఆడుకుందనేది కథ. ఇందులో మంచి స్టోరీ లైన్ ఉంది. అలాగే చివరి వరకూ ఫన్ రైడూ ఉంది. ప్రతి పాత్ర కామెడీ పంచుతుంది. ఎక్కడా బోర్ కొట్టించకూడదనే ఉద్దేశంతో చేసిన చిత్రమిది.

ఇందులో నాకు జంటగా నక్షత్ర నటించింది. 'బిగ్ బాస్' తర్వాత దాదాపు ముప్పై కథలు విన్నాను. ఇందులో డైమండ్ రత్నబాబు చెప్పిన కథ చాలా నచ్చింది. రత్నబాబు కూడా చాలా స్వేచ్ఛ ఇచ్చారు. దర్శకుడు, నిర్మాత, నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరం టీం వర్క్‌గా ఈ సినిమా చేశాం' అని విజె సన్నీ అన్నారు.

నేను నటించిన 'ఏటీఎం' చూసి దర్శకుడు హరీష్ శంకర్ ప్రశంసించారు. ఆయన ప్రశంస నాలో ఇంకా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఏ పాత్రనైనా చేయగలననే నమ్మకాన్ని ఇచ్చింది. ఆ నమ్మకంతోనే ఇప్పుడు ఏ పాత్ర చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాను. అలాగే హీరోగా చేస్తూనే పెద్ద హీరోల సినిమాలో చిన్న క్యారెక్టర్ చేయడానికి కూడా రెడీగా ఉన్నాను. ప్రస్తుతం రెండు సినిమాలు జరుగుతున్నాయి. అందులో ఒకటి ఫన్, మరొకటి సస్పెన్స్ థ్రిల్లర్.



విజె సన్నీ

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

అధిక వడ్డీ రేట్లతో వృద్ధికి దెబ్బ

- ప్రపంచ బ్యాంక్ హెచ్చరిక
- ఆర్‌బిఐ సమీక్షా ప్రారంభం



వాషింగ్టన్ : హెచ్చు వడ్డీ రేట్లతో ఆర్థిక వ్యవస్థల వృద్ధి దెబ్బతిననుందని ప్రపంచ బ్యాంక్ విశ్లేషించింది. 2023లో ప్రపంచ వృద్ధి రేటు 2.1 శాతానికి పడిపోనుందని అంచనా వేసింది. 2022లో 3.1 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 189 దేశాలు సభ్యత్వం కలిగిన ప్రపంచ బ్యాంక్ తన తాజా గ్లోబల్ ప్రాస్పెక్ట్స్ రిపోర్ట్‌లో పలు దేశాలు వరుసగా పెంచుతున్న వడ్డీ రేట్ల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం విడుదల చేసిన ఈ రిపోర్ట్ ప్రకారం.. హెచ్చు వడ్డీ రేట్లకు తోడు ఉక్రెయిన్, రష్యాలోని ఆందోళన పరిణామాలు, కరోనా వైరస్ మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే అవకాశం ఉందని విశ్లేషించింది. 2022లో 3.1 శాతం పెరిగిన ఆర్థిక వ్యవస్థ, ప్రస్తుత ఏడాదిలో 2.1 శాతం మాత్రమే విస్తరించవచ్చని అంచనా వేసింది. అమెరికాకు చెందిన ఫెడరల్ రిజర్వ్, ఇతర ప్రధాన కేంద్ర బ్యాంకులు ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి దూకుడుగా వడ్డీ రేట్లను పెంచుతున్నాయి. ఇది మహమ్మారి మాంద్యం, నిరంతర సరఫరా కొరత, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఏర్పడిన అనిశ్చితి, ఆహార ధరల షాక్‌ల నుండి ఊహించిన దానికంటే ఆర్థిక వ్యవస్థ కొంత బలంగా పుంజుకుంటునప్పటికీ ఆందోళకరమేనని పేర్కొంది. అధిక రుణ వ్యయాల వల్ల ఆర్థిక వ్యవస్థలో స్తబ్ధత పెరుగుతోందని తెలిపింది. వచ్చే ఏడాది 2024లో 2.4 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.

8న ఆర్‌బిఐ నిర్ణయం..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మానిటరీ పాలసీ కమిటీ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆర్‌బిఐ గవర్నర్ శక్తి కాంత దాస్ అధ్యతన జరుగుతున్న ఈ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష జూన్ 8న ముగియనుంది. ఇందులో కీలక వడ్డీ రేట్ల మార్పునపై నిర్ణయం తీసుకోనున్నారు. గత ఏప్రిల్‌లో జరిగిన సమీక్షలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచారు. అంతక్రితం 2022 మే నుంచి వరుసగా రెపోరేటును 250 బేసిస్ పాయింట్ల మేర పెంచారు. దీంతో రుణ గ్రహీతలపై అదనంగా 2.5 శాతం వడ్డీ భారం పడింది.

స్పాటిఫైలో 200 మందిపై వేటు

న్యూఢిల్లీ : మ్యూజింగ్ స్ట్రీమింగ్ సంస్థ స్పాటిఫైలో మరోమారు ఉద్యోగులను తొలగించారు. ఐదు నెలల క్రితమే 600 మంది సిబ్బందిని ఇంటికి పంపించిన ఈ సంస్థ తాజాగా మరో 200 మందిపై వేటు వేసింది. స్థూల ఆర్థిక పరిస్థితులను సాకుగా చూపి తొలగింపులకు పాల్పడింది. పాడ్‌కాస్ట్ డివిజన్‌లో వ్యవస్థాగత మార్పుల ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని స్పాటిఫై పాడ్‌కాస్ట్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ సహర్ ఎలబషి పేర్కొన్నారు. ఉద్యోగాలు కోల్పోయే వారికి స్పాటిఫై అండగా ఉంటుందని, వారి పట్ల గౌరవంగా, సహానుభూతితో వ్యవహరిస్తామన్నారు.

రూ.800 కోట్ల రుణాల జారీ లక్ష్యం

- కినారా క్యాపిటల్ సిఒఒ వెల్లడి

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని ఎంఎస్ఎంఇ పరిశ్రమలకు మరింత మద్దతును అందించనున్నట్లు కినారా క్యాపిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఒఒ) తిరునావుక్కరసు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎపి, టిఎస్‌లో రూ.800 కోట్ల పైగా రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2016లో తమ సంస్థ ఫిన్‌టెక్‌సేవలను ప్రాంభించగా ఇప్పటి వరకు 20,000 మంది వ్యాపారులకు అప్పులిచ్చిందన్నారు. 2021-22, 2022-23లో తమ సంస్థ ఆస్తుల్లో 190 శాతం పెరుగుదల చోటు చేసుకుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు రూ.1,200 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. పలు రంగాలలో 300 కంటే ఎక్కువ ఉప రంగాలకు వ్యాపార రుణాలను అందిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 27 శాఖలతో 300 మంది ఉద్యోగులను కలిగి ఉన్నామన్నారు. 2023-24లో కొత్తగా 150 మందిని నియమించుకోవాలని యోచిస్తున్నామన్నారు.

లెన్స్‌కార్ట్ నుంచి స్పోర్ట్స్ ఐవేర్ బ్రాండ్

న్యూఢిల్లీ : ప్రముఖ కళ్లజోళ్ల సంస్థ లెన్స్‌కార్ట్ కొత్తగా లెన్స్‌కార్ట్ బూస్ట్ పేరుతో స్పోర్ట్స్ ఐవేర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ సరికొత్త కేటగిరీలో రన్, రైడ్, స్విమ్, ఆల్ స్పోర్ట్ పేర్లతో నాలుగు వేరియంట్లను విడుదల చేసినట్లు తెలిపింది. ఇంతకుముందు స్పోర్ట్స్ అన్నింటికి ఒకటే ఐవేర్ ఉండేదని.. కానీ ఇప్పుడు లెన్స్ కార్ట్ బూస్ట్‌లో ప్రతీ ఆటకు దేనికదే ప్రత్యేకమైన ఐవేర్ అందుబాటులో ఉందని తెలిపింది.

గెలాక్సీ ఎఫ్54 5జి ఆవిష్కరణ

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా తన గెలాక్సీ సీరిస్‌లో ఎఫ్54 5జిని విడుదల చేసింది. 108 ఎంపి కెమెరా, రెండు రోజుల బ్యాటరీ లైఫ్, సాఫ్ట్‌వేర్ పొడిగింపు మద్దతుతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. 6.7 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్ ధరను రూ.29,999గా నిర్ణయించింది. 8జిబి ర్యామ్, 256 జిబి స్టోరేజీ, 6000 ఎంఎహెచ్ బ్యాటరీ, 25వాట్ ఛార్జింగ్ తదితర ఫీచర్లను కలిగి ఉంది. స్నాప్‌డ్రాగన్ 778 జి ప్రాసెసర్, 108 ఎంపి, 8ఎంపి అల్ట్రా వైడ్ కెమెరా, 2ఎంపి కెమెరా సహా సెల్ఫీ కోసం 32 ఎంపి కెమెరాను అమర్చారు.

బెంగళూరు- హైదరాబాద్ మధ్య విమాన సర్వీసుల పెంపు

- జజీరా ఎయిర్‌వేస్ వెల్లడి

హైదరాబాద్ : కువైట్‌కు చెందిన చౌక విమానయాన సంస్థ జజీరా ఎయిర్‌వేస్ తాజాగా బెంగళూరు, హైదరాబాద్ మధ్య సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. బెంగళూరు నుంచి రోజుకు నాలుగు, హైదరాబాద్ నుంచి ఆరు విమానాల చొప్పున నడపనున్నట్లు తెలిపింది. 2017లో హైదరాబాద్‌తో తన భారత కార్యకలాపాలను ప్రారంభించగా.. ప్రస్తుతం ఆరు గమ్య స్థానాలకు సేవలు అందిస్తోన్నట్లు వెల్లడించింది.

బజాజ్ ఫైనాన్స్‌తో మారుతి జట్టు

న్యూఢిల్లీ : బజాజ్ ఫైనాన్స్‌తో మారుతి సుజుకి కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా సులభంగా మారుతి వినియోగదారుల ఆటో రిటైల్ ఫైనాన్సింగ్ పరిష్కారాలు లభించనున్నాయని తెలిపింది. కార్లను సొంతం చేసుకోవాలనే ఫైనాన్సింగ్ ప్రక్రియ సులభతరం కానుందని పేర్కొంది. ఈ ఒప్పందంలో బజాజ్ ఫిన్‌సర్వ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుప్ సహా, మారుతి సుజుకి మార్కెటింగ్ అండ్ సేల్స్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవా పాల్గొన్నారు.

ఫోన్‌పే నుంచి అకౌంట్ అగ్రిగేటర్ సేవలు

న్యూఢిల్లీ: ప్రముఖ చెల్లింపుల వేదిక ఫోన్‌పే కొత్తగా అకౌంట్ అగ్రిగేటర్ సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఫోన్‌పేకు చెందిన అనుబంధ సంస్థ ఫోన్‌పే టెక్నాలజీ సర్వీసెస్ దీన్ని ఆవిష్కరించింది. వినియోగదారుల అనుమతితో వారి ఆర్థిక వివరాలను ఆర్థిక సంస్థలతో పంచుకోవడానికి వీలు కల్పిస్తుందని తెలిపింది. ఈ సర్వీసుల ద్వారా ఖాతాదారులు తమ ఆర్థిక వివరాలను బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇతర ఆర్థిక సంస్థలతో పంచుకోవడం ద్వారా ఫైనాన్సియల్ ఉత్పత్తులను, సేవలను వేగంగా పొందేందుకు వీలుంటుందని పేర్కొంది. దీని కింద కొత్తగా రుణాలు తీసుకోవడం, బీమా పాలసీల కొనుగోలు, పెట్టుబడి సలహాలు పంచుకోవడానికి మద్దతును అందించనున్నట్లు తెలిపింది. ఈ సేవల కోసం ఫోన్‌పే యాప్‌లో అకౌంట్ అగ్రిగేటర్ ఖాతాను తెరుచుకోవాల్సి ఉంటుంది.

అరేబియా సముద్రంలో ఏర్పడుతున్న తుపాను

కేరళకు వచ్చేస్తున్న రుతుపవనాలు

బెంగళూరు : కేరళకు రుతుపవనాల రాక ఇప్పటికే ఆలస్యమవగా, ఆ జాప్యానికి తోడు అరేబియా సముద్రంలో బుధవారం తుపాను ఏర్పడనుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఈ తుపాను ఉధృతి, సముద్రంలో ఏర్పడే ప్రాంతం, తదనంతరం దాని కదలికలు ఇవన్నీ కూడా కేరళకు నైరుతి రుతుపవనాల రాకను ప్రభావితం చేసే అవకాశం వుందని పేర్కొంది. ప్రస్తుతమున్న ఆవర్తన పరిస్థితులు క్రమంగా అల్పపీడనంగా రూపుదిద్దుకుంది, మంగళవారం ఉదయానికి, ఇది మరింత బలపడి, ఆగ్నేయ అరేబియా సముద్రంలో కేంద్రీకృతమయ్యే అవకాశాలు వున్నాయి, ప్రస్తుతం ఈ అల్పపీడనం ముంబయికి దక్షిణ-నైరుతిలో 1120కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఇప్పటికి వున్న అంచనాల ప్రకారం ఇది పాకిస్తాన్‌కు తూర్పు దిశగా వెళుతోందని, భారత పశ్చిమ తీర ప్రాంతాన్ని ప్రభావితం చేయబోదని ఐఎండీ పేర్కొంది. అయితే రాగల 24గంటల్లో ఈ అల్పపీడనం బలపడి తుపానుగా మారగలదని భావిస్తున్నారు. వారం రోజుల నుంచి రుతుపవనాలు ముందుకు పురోగమించడానికి వాతావరణ పరిస్థితులన్నీ అనుకూలంగా వున్నాయి, కేరళ తీర ప్రాంతంపై మేఘాలు దట్టంగా ఏర్పడినట్టు ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి, రుతుపవనాలు బలపడుతున్నాయని ఐఎండీ సీనియర్ అధికారి తెలిపారు.



కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీని అరికట్టాలి

మంత్రి సబితకు ఏఐఎస్ఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజు దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో డొనేషన్ల పేరుతో విద్యావ్యాపారాన్ని నియంత్రించాలని కోరారు. రాష్ట్రంలో విద్యావ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య పేరుతో రూ.లక్షలు దోచుకుంటున్నాయని విమర్శించారు. నియంత్రణకు చట్టాలున్నా వాటిని అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలమవుతున్నారని తెలిపారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా అనుమతుల్లేకుండా విద్యాసంస్థలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిణామాలపై విచారణ జరపాలని సూచించారు. ఆ వర్సిటీ వీసీ రవీందర్‌గుప్తా అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిపోయారని విమర్శించారు. ఈసీ నిర్ణయాలను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలతో సొంత నిర్ణయాలతో వర్సిటీ ప్రతిష్టను దిగజార్చుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుంటే ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఉన్నత పాఠశాలలకు అదనపు నిధులివ్వాలి : టీఎస్‌జీహెచ్‌ఎంఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యావ్యవస్థ పాలనలో ఏర్పడుతున్న ఇబ్బందులను అధిగమించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) సూచించింది. రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలకు అదనపు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు మంగళవారం టీఎస్‌జీహెచ్‌ఎంఏ అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం మెయిల్ ద్వారా లేఖ రాశారు. ఆర్‌ఎంఎస్ఏ, టీచర్ ఎడ్యుకేషన్, ఎస్ఎస్ఏ సమ్మిళితమై సమగ్ర శిక్షగా ఏర్పడిన తర్వాత ఎస్ఎండీసీలు రద్దయ్యాయని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లోని తొమ్మిది, పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంసీల్లో భాగస్వామ్యం లేదని పేర్కొన్నారు. గతంలో ఎస్ఎండీసీల ద్వారా ఉన్నత పాఠశాలలకు అందిన గ్రాంట్లను నిలిపేశారని వివరించారు.

దానికి బదులుగా అదనపు నిధులను అందించాలని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)ల కాలపరిమితిని ఈ ఏడాది నవంబర్ 30 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చారని తెలిపారు. అయితే అమల్లో వస్తున్న సందేహాలకు, సాంకేతిక ఇబ్బందులకు వివరణ ఇవ్వాలని కోరారు. ఎస్ఎంసీ సభ్యులు, వైస్ చైర్మెన్, చైర్మెన్ నియామకం లేదా ఎంపిక సభ్యత్వం, పదవీకాలం పూర్తి కావడం లేదా రద్దు చేయడానికి సంబంధించిన నియమావళిని సవరించాలని విజ్ఞప్తి చేశారు.

22 కాంట్రాక్టులు ఒకరికే ఎలా ఇస్తారు?

మేం చెప్పే వరకు బిల్లులివ్వొద్దు: హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన 22 కాంట్రాక్టు పనుల్ని ఒకే కాంట్రాక్టర్‌కు ఇవ్వడంపై హైకోర్టు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. ఒక కాంట్రాక్టర్‌పై ఎందుకు అంతశ్రద్ధని ప్రశ్నించింది. ఒకే కాంట్రాక్టర్‌కు నామినేషన్ ప్రాతిపదికన 22 పనులు అప్పగించడం ఏమిటని నిలదీసింది. తిరిగి ఉత్తర్వులు ఇచ్చే వరకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించవద్దని ఆదేశించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన అధికారులను, ఎంఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశించింది. ఖమ్మం జిల్లాకు చెందిన రాంబాబు వేసిన పిల్‌లో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు అప్పగించిన పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్నారు. అనుమతులు లేని పనులను ఎంఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్‌కు కట్టబెడుతున్నారనీ, అటవీ ప్రాంతంలో పర్యావరణ అనుమతులుగానీ, కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతుల్లేకుండా రోడ్లు, వంతెనలు నిర్మాణ పనులు చేస్తోందన్నారు. తదుపరి విచారణను జూలై 25వ తేదీకి వాయిదా వేసింది.

కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి

జీతాలు పెంచాలి : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలను పెంచాలని ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రగతిశీల కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయూ అనుబంధం) అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర కనీస వేతనాల జీవో ప్రకారం వారికి రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులను కేటాయించాలని సూచించారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాకు నో

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వచ్చే ఆదివారం(11న) నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను వాయిదా వేయాలనే మరో పిటిషన్‌లో ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. సీబీఐ విచారణపై ఇప్పటికే పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటితో పాటు ఈ పిటిషన్‌ను జత చేసి విచారణ చేస్తామని వెల్లడించింది. ప్రిలిమ్స్ వాయిదా వేయాలని, సిట్ దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలంటూ రంగారెడ్డి జిల్లాకు చెందిన మురళీధర్‌రెడ్డి వేసిన రిట్‌పై విచారణను వచ్చే నెలకు వాయిదా వేస్తూ జస్టిస్ మాధవీ దేవి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

దోస్త్‌కు 81,044 మంది రిజిస్ట్రేషన్

- 44,715 వెబ్‌ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, బీసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 81,044 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 44,715 వెబ్‌ఆప్షన్లు నమోదయ్యాయని వివరించారు. ఈనెల 11వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నదని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పోటీ పరీక్షలు ఆపేందుకు

బీజేపీ బీ టీంలా కుట్రలు

- హైకోర్టు వ్యాఖ్యలు విపక్షాలకు చెంపపెట్టు :

తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌పీఎస్సీ నిర్వహించే పోటీ పరీక్షలను ఆపేందుకు బీజేపీ, దాని బీ టీం పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగులు పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించడం విపక్షాలకు ఇష్టం లేదని విమర్శించారు.

పోటీ పరీక్షలు జరిగితే యువత బీఆర్ఎస్ వైపే మరలుతారని విపక్షాలకు భయం పట్టుకుందన్నారు. అందుకే ఈ నెల 11న జరిగే గ్రూప్ పరీక్షలు నిలిపేయాలని హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. న్యాయస్థానం పరీక్షలు నిర్వహించడానికి ఒప్పుకుందని తెలిపారు. పరీక్షలు నిర్వహించాలన్నా హైకోర్టు వ్యాఖ్యలు విపక్షాలకు చెంపపెట్టని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ కేసును సిట్ బృందం దర్యాప్తు చేస్తుందనీ, విపక్షాలు ఉద్దేశపూర్వకంగానే దీనిపై రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు.

క్రిస్టియన్ బోర్డు ఏర్పాటుకు కృషి

గంగా జమున తెహజీబ్‌కు ప్రతీకగా తెలంగాణ నిలుస్తున్నదని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని వైఎంసీఏలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రైస్తవ ఐక్య సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర సర్కార్ తెలంగాణలోని అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. ప్రతి మతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో క్రిస్టియన్ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రిస్టియన్ యువత సేవారంగంలోనే కాకుండా రాజకీయాల్లో సైతం రాణించాలని సూచించారు. క్రిస్టియన్లు అందరూ కలిసి కట్టుగా ఉండాలని.. అలా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.

ప్రతిదాడికి ఉక్రెయిన్ సర్వసన్నద్ధం

అమెరికా సైనికాధికారి

న్యూయార్క్ : రష్యా మీద ఎప్పటి నుంచో జరగనున్నదని చెబుతున్న ప్రతిదాడికి ఉక్రెయిన్ సర్వసన్నద్ధంగా ఉందని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్, మార్క్ మిల్లే మంగళవారం సీఎన్ఎన్ వార్తా సంస్థకు చెప్పారు. అదే రోజు ఉక్రెయిన్ సైన్యం రష్యన్ దళాల మీద చేసిన దాడిలో ఘోరంగా నష్టపోయింది. ఈ ప్రతిదాడి తన లక్ష్యాలను సాధించగలదా అనే విషయం గురించి ఇప్పుడే చెప్పలేమని ఆయన అన్నాడు. సైనిక శిక్షణ, ఆయుధాలు, సైనిక నిపుణుల సలహాలు, గూఢచర్యం తదితర అంశాలను ఉక్రెయిన్‌కు పశ్చిమదేశాలు అందిస్తున్నాయి. రష్యా దళాలు ఆక్రమించుకున్న ఉక్రెయిన్ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవటానికి ఆ దేశం సన్నద్ధమైందని మిల్లే అన్నారు. తమ సైన్యం ప్రతి దాడికి సిద్ధంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు, వ్లాడీమీర్ జెలెన్‌స్కీ ఎన్నో సార్లు ప్రకటించారు. అయితే ఆయన తిరిగి తనకు మరింత సమయం, మరిన్ని ఆయుధాలు కావాలని చెబుతూ వచ్చాడు. ఈ సన్నద్ధ కాలంలో ఉక్రెయిన్ బాక్ముత్ నగరంలో రష్యాతో చేసిన యుద్ధంలో దాదాపు 50,000 మంది సైనికులను కోల్పోయింది. మరోవైపు యావత్ ఉక్రెయిన్‌లోని ఆయుధగారాలపై, కమాండ్ కేంద్రాలపై రష్యా మిసైళ్లను, డ్రోన్లనుపయోగించి బీభత్సం సృష్టిస్తున్నది. బాక్ముత్ యుద్ధంలో జరిగిన నష్టం ఉక్రెయిన్ ఆత్మ విశ్వాసాన్ని బాగా దెబ్బ తీసింది. ఈ నేపథ్యంలో ఆదివారం మొదలైన ప్రతిదాడిలో ఆరు మెకనైజ్డ్, రెండు ట్యాంకు బెటాలియన్లతోపాటు డోనెస్క్ సరిహద్దులోని ఐదు విభాగాలు పాల్గొన్నాయి. ఈ ప్రతిదాడిని వాయుసేన దాడులతోను, ఫిరంగుల కాల్పులతోను రష్యన్ సైన్యం తిప్పి కొట్టింది. రష్యా సైనిక ప్రతి ఘటనతో ఉక్రెయిన్ దళాలు తీవ్రంగా నష్టపోయాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 900 మంది సైనికులను, 16 ట్యాంకులను, 33 సాయుధ శకటాలను ఉక్రెయిన్ కోల్పోయిందని రష్యా తెలిపింది. సైనికంగా క్రిమియాను తిరిగి స్వాధీనం చేసుకోవటం తోపాటు ఉక్రెయిన్ తన లక్ష్యాలను చేరుకోలేదని మిల్లే గతంలో అనేక సార్లు ప్రకటించాడు. మంగళవారం సీఎన్ఎన్‌తో మాట్లాడుతున్నప్పుడు 'ఏమి జరగనున్నదో చెప్పటం తొందర పాటు అవుతు



మణిపూర్ ఆగని హింసాకాండ

బీఎస్ఎఫ్ జవాన్ మృతి

- ఇద్దరు అస్సాం రైఫిల్స్ సిబ్బందికి గాయాలు

ఇంఫాల్: మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతోనే ఉంది. సాయుధ దుండగులు రెచ్చిపోతూనే ఉన్నారు. మంగళవారం తెల్లవారు జామున జరిగిన కాల్పుల్లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)కు చెందిన ఒక కానిస్టేబుల్ మృతి చెందాడు. అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు. కాక్‌చింగ్ జిల్లాలోని సెరౌ గ్రామం వద్ద భద్రతా సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా మంగళవారం ఉదయం 4:15 సమయంలో సాయుధ దుండగులు కాల్పులు జరిపారు. మృతి చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను రంజిత్ యాదవ్‌గా గుర్తించారు. గాయపడిన సిబ్బందిని వాయు మార్గం ద్వారా మాన్‌త్రిపుఖ్రిలోని ఆస్పత్రికి తరలించారు. కాల్పులు జరిపిన ప్రాంతంలో దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సైన్యం తెలిపింది. దుండగులు భారీ స్థాయిలో కాల్పులు జరుపుతున్న సమయంలో రంజిత్ యాదవ్ ధైర్యాన్ని, అంకితభావాన్ని, కర్తవ్య నిర్వహణ పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించాడని బీఎస్ఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది.

ఇంటర్నెట్‌పై నిషేధం పొడిగింపు

మణిపూర్‌లో హింసాకాండ ఇంకా కొనసాగుతూనే ఉండటంతో రాష్ట్రంలోని ఇంటర్నెట్‌పై నిషేధాన్ని మరికొన్ని రోజులు పొడిగించారు. ఈ నెల 10 తేదీ సాయంత్రం 3 గంటల వరకూ రాష్ట్రంలో ఇంటర్నెట్‌పై నిషేధాన్ని పొడిగించినట్టు కమిషనర్ (హోం) హెచ్ జ్ఞాన ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. బ్రాడ్‌బ్యాండ్‌తో సహా మొబైల్ డేటా సర్వీసులపై ఇంటర్నెట్ నిషేధం కొనసాగుతుందని తెలిపారు. మణిపూర్‌లో మే 3 నుంచి ఇంటర్నెట్‌పై నిషేధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అలాగే, ప్రస్తుతం మణిపూర్‌లో 10 వేలకు పైగా ఆర్మీ, అస్సాం రైఫిల్స్ సిబ్బంది మొహరించి ఉన్నారు.

ప్రాధాన్యత సంతరించుకున్న ఎలోన్ మస్క్ చైనా పర్యటన

బీజింగ్ : ట్విట్టర్ యజమాని, టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ ఈవారం చైనాలో పర్యటించారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్-19 మహమ్మారి మొదలైన తర్వాత ఆయన చైనాను దర్శించటం ఇదే తొలిసారి. చైనా ఉప ప్రధాని డింగ్ చిజి యాంగ్‌ను కలవటానికి ముందు మస్క్ చైనా విదేశాంగ మంత్రి, క్విన్ గంగ్‌ను కలిశాడు. ఈ సమావేశాల్లో షాంగైలో బ్యాటరీ కార్లను ఉత్పత్తి చేస్తున్న తన టెస్లా కార్ల ప్యాక్టరీ గురించి, లిథియం బ్యాటరీ సరఫరా చైన్ గురించి మస్క్ చర్చించాడు. వాస్తవంలో ఇదంతా వ్యాపార సంబంధితమైనప్పటికీ మస్క్ చైనా సందర్శనకున్న రాజకీయ ప్రతీకాత్మకత (సింబాలిజం) ను విస్మరించలేం. మస్క్ చైనా పర్యటనపై అక్కడి మీడియా చాలా ప్రాధాన్యతనిచ్చింది. మస్క్ వంటి అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం గల వ్యాపారవేత్త తమ నాయకులతో ఎలా కలుపుగోలుగా మాట్లాడుతున్నాడో యావత్ ప్రపంచం చూడాలని చైనా కోరుకుంటోంది. ఈ మధ్య కాలంలో చైనా ఏ అమెరికా రాజకీయ నాయకుడికిగానీ, అధికారికిగానీ ఇటువంటి ఆత్మీయ ఆతిధ్యం ఇచ్చిన దాఖలా లేదు. నిజానికి ఈ సంవత్సర మొదట్లో "గూఢచార బెలూన్" ఘటన జరిగిన తరువాత చైనా, అమెరికాల సంబంధాలు పూర్తిగా ఘనీభవించాయి. దీనర్థం అమెరికాపట్ల చైనాకు ఆసక్తిలేదని కాదు. అమెరికా రాజకీయ నాయకులతో సంప్రదింపులు జరపటంకంటే మస్క్ వంటి ఉన్నత స్థాయి వ్యక్తులను ఉపయోగించుకుని ఆచరణీయ అంశాలను ముందుకుతేవచ్చని చైనా భావిస్తున్నది. ఈ సంవత్సర ఆరంభంలో యాపిల్ సీఈఓ, టిమ్ కుక్ కూడా చైనాలో పర్యటించాడు. అమెరికాతో ఎన్ని ఘర్షణలు, ఎంత అనిశ్చితి ఉన్నప్పటికీ అమెరికా వ్యాపారవేత్తలు చైనా వ్యతిరేకులుగా లేరని చైనా భావిస్తోంది. అమెరికా, చైనా సంబంధాలు మెరుగు పడటానికి చేస్తున్న ప్రయత్నంలో మస్క్‌కు ఇచ్చిన ప్రాధాన్యత అమెరికా రాయబారి, నిఖొలస్ బర్న్స్ కి ఇవ్వకపోవటం వైచిత్రి.



పలు జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక

అక్కడక్కడా తేలికపాటి నుం మోస్తరు వానలు పడొచ్చు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు పలు జిల్లాలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలున్నాయి. వడగాల్పులు వీచే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్‌లో అత్యధికంగా 45.7 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. కొమ్రంభీమ్, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాల్లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆయా జిల్లాల్లో వడగాల్పులు కూడా వీచాయి. ఉక్కపోత తీవ్రంగా ఉంది. వచ్చే ఐదురోజులకు గానూ అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని సూచించింది.

ఐటీ కంపెనీల రాకతో విశ్వనగరంగా హైదరాబాద్

- మంత్రి కేటీఆర్‌కు ధన్యావాదాలు :మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఐటీ కంపెనీల రాకతో హైదరాబాద్ విశ్వనగరంగా మారిందనీ, తొమ్మిదేండ్లలో ఐటీ ఉత్పత్తిలో 31.44 శాతం వద్ధి సాధించిందని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకోసం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాయం చేయకపోయినా ఐటీ రంగంలో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని తెలిపారు. 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 2.41 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులను తెలంగాణ చేసిందని వివరించారు. 2014లో దేశవ్యాప్తంగా దాదాపు 32.9 లక్షల మందికి కొత్తగా ఐటీ ఉద్యోగులు వస్తే ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 9.8శాతం అంటే కేవలం 3.2 లక్షల మందే ఉండేవారని తెలిపారు.